RNI NO. TELTEL/2021/81092
Published from Jagtial
Email: prajamantalu@gmail.com



# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 284 వెల - రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు
prajamantalu.com

శుక్రవారం 24, ఫిబ్రవరి 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## అమెరికాలో మరోమారు మంచు తుఫాన్

### 1500 విమానాల రద్దు



న్యూయార్క్,ఫిబ్రవరి23(ప్రజామంటలు): అగ్ర రాజ్యం అమెరికా మరోసారి మంచు గుప్పిట్లో చిక్కుకుంది. అమెరికా పశ్చిమ తీరం నుంచి గ్రేట్ లేక్స్ వరకు భారీగా మంచు తుపాను కురుస్తుండటంతో.. ఏకంగా 1500 విమానాలు రద్దు అయ్యాయి. పలు నివాసాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. గంటకు 55 నుంచి 70 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని, భారీ మంచు

మిగతా... 2లో



### బండి నేతృత్వంలోనే
## అసెంబ్లీ ఎన్నికలు

- పార్టీ హైకమాండ్ సంకేతాలు

హైదరాబాద్,ఫిబ్రవరి23(ప్రజామంటలు): రాష్ట్రంలో బీజేపీ సంస్థాగత ఎన్నికలు 2024లో జరగనున్నట్లు తెలుస్తోంది. అప్పటివరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా బండి సంజయ్ కొనసాగనున్నారని పార్టీ వర్గాల సమాచారం. పార్టీ ఇన్‌ఛార్జ్ తరుణ్ ఛుగ్ కూడా ఇదే విసయాన్ని ధృవీకరించారు. వచ్చే ఎన్నికలకు బండి ఆధ్వర్యంలోనే పార్టీ పోరాడనుంది. బండి సంజయ్ నేతృత్వంలోనే బీజేపీ రాష్ట్ర ఎన్నికలను ఎదుర్కొనుంది. రాష్ట్రంలో బీజేపీని బాలోపేతం చేయడానికి జాతీయ నేతలు కూడా సన్నద్ధమౌతున్నారు. ఇప్పటికే బీజేపీ రాష్ట్ర ఇన్చార్జులుగా ముగ్గురు జాతీయ నేతలు ఉన్నారు. కాగా, బండి సంజయ్ నేతృత్వంలో ఇప్పటికే ప్రజాగోస బీజేపీ భరోసా నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా సభలు నిర్వహిస్తున్నారు. ప్రతీ పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల్లో 100కు తగ్గకుండా సభలు జరుపనున్నారు. ఈ సమావేశాలకు కేంద్ర మంత్రులు, పార్టీ సీనియర్ నాయకులు హాజరవుతున్నారు. వచ్చే ఎన్నికల కోసం రాష్ట్రంలో బీజేపీని బలోపేతం చేసేందుకు నేతలు రంగంలోకి దిగుతున్నారు.

### కుక్కలు దాడి చేస్తుంటే..
# ఏం చేస్తున్నారు...

జిహెచ్ఎంసిపై హైకోర్టు ఆగ్రహం : కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలి: హైకోర్టు



హైదరాబాద్,ఫిబ్రవరి23(ప్రజామంటలు): అంబర్ పేటలో ఇటీవల కుక్కల దాడిలో మృతి చెందిన బాలుడి ఘటనపై హైకోర్టు తీవ్రంగా స్పందించింది. కేసును సుమోటోగా స్వీకరించి విచారణ చేపట్టిన కోర్టు.. నాలుగేళ్ల బాలుడిని కుక్కలు దారుణంగా దాడి చేయడం అమానుషమని హైకోర్టు వ్యాఖ్యానించింది. బాలుడి మృతి అత్యంత బాధాకరమని చెప్పింది. జీహెచ్ఎంసీ అసలు ఏం చేస్తోందని హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. మీ నిర్లక్ష్యంతోనే పసి బాలుడు చనిపోయాడని మండిపడింది. ఇలాంటి ఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా ఏం చర్యలు తీసుకుంటున్నారని జీహెచ్ ఎంసీని హైకోర్టు ప్రశ్నించింది. అనంతరం తెలంగాణ చీఫ్ సెక్రటరీ, జీహెచ్ఎంసీ, హైదరాబాద్ కలెక్టర్, తెలంగాణ లీగల్ సెల్ అథారిటీ,

మిగతా... 2లో



### కుక్కల దాడులపై ప్రభుత్వం
## సీరియస్

- నేటి నుంచి స్పెషల్ డ్రైవ్ ఉంటుందన్న తలసాని
- వీధికుక్కల తరలింపునకు ప్రత్యేక చర్యలు
- తణమే నిర్ణయాలు అమలు జరగాలి
- అధికారులను కోరిన హైదరాబాద్ డెవలప్‌మెంట్ కమిటీ

హైదరాబాద్,ఫిబ్రవరి23(ప్రజామంటలు): నగరంలో కుక్కల దాడులపై ప్రభుత్వం సీరియస్‌గా చర్యలు తీసుకుంటోందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ప్రస్తుతం కుక్కల విషయంలో 8 ప్రత్యేక బృందాలతో స్పెషల్ డ్రైవ్

మిగతా... 2లో




### రానున్న ఎన్నికల్లో కార్యకర్తలు
## సైనికుల్లా పనిచేయాలి

- ఎన్నికల వేళ ప్రజల్లోకి దూసుకెళ్లాలి
- ఉమ్మడి జిల్లాలో మంత్రికెటిఆర్ పర్యటన
- పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన మంత్రి

వరంగల్,ఫిబ్రవరి23(ప్రజామంటలు): ఎన్నికలు సమీపి స్తున్నాయని, ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయా లని రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖామంత్రి కేటీ రామారావు సూచించారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుని వెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలదే అని అన్నారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు తిరుగులేదని కూడా అన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా బిఆర్ఎస్ గెలుపును ఆపలేరని అన్నారు. వరంగల్ ఉమ్మడి జిల్లాలో గురువారం కెటిఆర్ సుడిగాలి పర్యటన

మిగతా... 2లో

### జగిత్యాల భారాసలో ఇది ముగింపా..!? లేక..
# మొదలైన తిరుగుబాటా?

- మూడేళ్లకే రాజకీయ జీవితానికి ముగింపా?
- భారాసలోని అసంతృప్తులను తన వెంట తీసుకెళ్లగలరా?
- ఇక ముందుంది ఒంటరి పోరాటమేనా ? మళ్ళీ ఫీనిక్స్‌లా చెలరేగుతారా?



జగిత్యాల ఫిబ్రవరి 23 (ప్రజా మంటలు): జగిత్యాల మున్సిపల్ ఛైర్మన్ బోగ శ్రావణి గత నెల 23న తన పదవికి రాజీనామా చేస్తూ, స్థానిక ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ పై చేసిన అనేక ఆరోపణలు ఇంకా మరవక ముందే గురువారం మరిన్ని ఆరోపణలు చేస్తూ, తప్పనిసరి పరిస్థితులలో భారత రాష్ట్ర సమితికి, మున్సిపల్ కౌన్సిలర్ పదవికి రాజీనామా చేశారు. పార్టీ అధిష్టాన వర్గం నుండి ఏదో ఒక హామీ లభిస్తుందనే ఆశతో ఇన్నాళ్ళు వేచిచూసిన బోగ శ్రావణి, ఇక లాభం లేదనుకొని రాజీనామా చేసినట్లు తెలుస్తుంది. గతంలో ఎప్పుడు కూడా అధికార పార్టీలో ఉన్న నాయకులు పార్టీపై తిరుగుబాటు చేసిన ధఖలాలు జగిత్యాల రాజకీయ చరిత్రలో లేకపోవడం, అతి చిన్న వయసులో, 26 ఏళ్లకే చైర్పర్సన్ పదవి చేపట్టిన మహిళ, మరో రెండేళ్ల పదవీకాలంలో ఉండగానే రాజీనామా చేయడం పార్టీలో జరుగుతున్నా అంతర్గత కుమ్ములాటకు నిదర్శనంగా కనబడుతున్నాయి. రాజకీయాల్లోకి ప్రవేశించిన నెల లోనే చైర్పర్సన్ పదవి చేపట్టిన బోగ శ్రావణి, 3 ఏళ్లకే తన పదవికి రాజీనామా

మిగతా... 5లో



### బాధాతప్త హృదయంతో
## పార్టీని వీడుతున్న..

5లో

- ఎమ్మెల్యే స్వార్ధ పూరిత కుట్రకు బలయ్యాను
- బిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, కౌన్సిలర్ పదవికి బోగ శ్రావణి రాజీనామా.

## నేటి నుంచి బయోఏషియా సదస్సు

- వచ్చే ఐదేళ్లలో 4 లక్షల కొత్త కొలువులు
- వర్సిటీల్లో పీజీ సీట్లు మాత్రం పదుల సంఖ్యలో
- ఎమ్మెస్సీ లైఫ్‌సైన్సెస్ సీట్ల కొరత
- పీహెచ్‌డీ కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సిందే




హైదరాబాద్, ఫిబ్రవరి 23(ప్రజామంటలు): జీనోమ్ వ్యాలీలో ఆరేళ్లుగా కార్యకలా పాలు సాగిస్తూ, 50కిపైగా దేశాలకు వ్యాక్సిన్లను ఎగుమతి చేస్తున్న ఓ ప్రముఖ ఫార్మా కంపెనీ ఇటీవలే ఉద్యోగ ప్రకటన ఇచ్చింది. ఉత్పత్తి విభాగంలో 15 మంది ఉద్యోగులు కావాలని పేర్కొంది... ఎమ్మెస్సీ/ ఎంటెక్‌లో బయో టెక్నాలజీ, బయో కెమిస్ట్రీ, మైక్రో బయాలజీ, కెమికల్ ఇంజనీరింగ్ పూర్తిచేసి, 3 నుంచి 5 సంవత్సరాల అనుభవమున్న వారిని అర్హులుగా పేర్కొంది. ఎంపికైనవారికి వార్షిక వేతనం రూ.22 లక్షలు. వివిధ రాష్ట్రాల నుంచి వందకుపైగా అభ్యర్థులు ఈ ఉద్యోగానికి దరఖాస్తు చేశారు. వారిలో తెలంగాణకు చెందినవారు నలుగురు ఉండగా.. ఒక్కరూ ఎంపిక కాలేదు. అలాగే.. షామీర్‌పేటలోని ఒక బయోరిసెర్చ్ కంపెనీ లైఫ్ సైన్సెస్‌లో ఎమ్మెస్సీ చేసిన 45 మందిని ఎంపిక చేసుకోగా.. అందు లో తెలంగాణకు చెందినవారు ఒక్కరు మాత్రమే ఉండడం గమనార్హం. ఇవే కాదు కొత్త నియామకాల కోసం ఇక్కడి కంపెనీలు నిరంతరం ప్రకటనలు ఇస్తూ ఉన్నా.. ఎంపికవుతున్నవారు మాత్రం అత్యధికంగా స్థానికేతరులే. నియామకాల్లో స్థానికులకు ప్రాధాన్యం ఇవ్వాలని రాష్ట్రప్రభుత్వం కంపెనీలను కోరుతున్నా.. పరిశ్రమల

మిగతా... 2లో

## మళ్లీ కేసీఆరే ముఖ్యమంత్రి

- మోడీని గద్దెదించే దమ్ము కెసిఆర్‌కే ఉంది
- మళ్లీ తెలంగాణ సిఎంగా కెసిఆరే అవుతారు
- బిజెపిని నిలువరించే సత్తా బిఆర్‌కే ఉంది
- మంత్రి నిరంజన్ రెడ్డి వెల్లడి


కరీంనగర్,ఫిబ్రవరి23(ప్రజామంటలు): తెలంగాణలో సిఎం కెసిఆర్ మళ్లీ అధికారంలోకి రావడమే గాకుండా.. కేంద్రంలో మోడీని గద్దెదించబోతున్నారని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. బిజెపిని నిలవరించే క్రమంలో బిఆర్ఎస్ ముందుంటుందని అన్నారు. మోడీని ఢీకొనే దమ్ము కేవలం సిఎం కెసిఆర్‌కు, బిఆర్ఎస్‌కు మాత్రమే ఉందన్నారు. మూడోసారి కూడా మళ్లీ కేసీఆరే ముఖ్యమంత్రి అవుతారని మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. కరీంనగర్ పద్మానగర్‌లో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోలు బంకును మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, గంగుల కమలాకర్ ప్రారంభించారు. కార్యక్రమంలో



ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, మేయర్ సునీల్ రావు, టెస్కాబ్ ఛైర్మన్ రవీందర్ రావు పాల్గొన్నారు. ప్లెక్సీపై తన 22 ఏళ్ల క్రితం నాటి ఫోటో పెట్టారని, ఇప్పుడు కూడా అలాగే ఉన్నానని మంత్రి నిరంజన్ రెడ్డి వ్యాఖ్యానించారు. కేసీఆర్ పాలసీలకు భిన్నంగా ఏం చేస్తారో చెప్పకుండా పాద యాత్రల్లో వ్యక్తిగత దూషణలు చేస్తున్నారన్న మంత్రి... వీళ్లంతా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అడ్డంకులు సృష్టించిన వ్యక్తులు, పార్టీలేనని

మిగతా... 2లో

### ప్రజానాడి




### రాష్ట్రంలో ఆలయాలకు
## పూర్వవైభవం...

- యాదాద్రి తరహాలో బాసర ఆలయ పునర్నిర్మాణం
- శృంగేరీ పీఠాధిపతులతో చర్చించిన ఆలయ బృందం

నిర్మల్,ఫిబ్రవరి23(ప్రజామంటలు): రాష్ట్రంలో ఆలయాలకు పూర్వవైభవాన్ని తీసుకువచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి పేర్కొన్నారు. ఇందులో భాగంగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయం తరహాలోనే దక్షిణభారతంలో ఎంతో ప్రసిద్ధి చేసిన బాసర జ్ఞానసరస్వతీ అమ్మవారి క్షేత్రాన్ని అభివృద్ధి చేసేందుకు నిర్ణయించినట్లు చెప్పారు. ఈ క్రమంలో శృంగేరి పీఠాధిపతుల మార్గదర్శనం, ఆగమ నిర్దేశర మేరకు బాసర ప్రధాన ఆలయ పునర్నిర్మాణ ప్రక్రియ జరపాలని సీఎం కేసీఆర్ దిశానిర్ధేశం మేరకు దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ఆదేశాను సారం బాసర ఆలయ బృందం శృంగేరి పీఠాధిపతి




విధుశేఖర భారతీ స్వామిని కలిసింది. ప్రధాన ఆలయ అభివృద్ధి, విస్తరణ ప్లాన్‌తోపాటు ఆగమ, ఆలయ సంబంధమైన

మిగతా... 2లో

### పన్నీరు సెల్వంకు
## సుప్రీంలో షాక్

- ప్రధాన కార్యదర్శిగా ఎడపాడికే పళని స్వామి

న్యూఢిల్లీ,ఫిబ్రవరి23(ప్రజామంటలు): పన్నీరు సెల్వంకు సుప్రీంలో షాక్ తగిలింది. ఏఐఏడీఎంకే తాత్కాలిక ప్రధాన కార్యదర్శిగా ఎడపాడికే పళని స్వామి కొనసాగవచ్చునని సుప్రీంకోర్టు గురువారం తీర్పు చెప్పింది. గతంలో మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. దీంతో ఆ పార్టీ సీనియర్ నేత ఓ పన్నీర్‌సెల్వంకు గట్టి ఎదురు దెబ్బ తగిలింది. హైకోర్టులో పెండింగ్‌లో ఉన్న పన్నీర్‌సెల్వం, పళనిస్వామి మధ్య వివాదంపై ఈ తీర్పు ప్రభావం ఉండబోదని సుప్రీంకోర్టు తెలిపింది. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో పళనిస్వామి వర్గీయులు చెన్నైలో వీధుల్లోకి వచ్చి సంబరాలు చేసుకున్నారు. హైకోర్టు 2022 సెప్టెంబరు 2న ఇచ్చిన తీర్పును తమిళనాడు మాజీ



ముఖ్యమంత్రి, ఏఐఏడీఎంకే నేత పన్నీర్‌సెల్వం సుప్రీం కోర్టులో సవాల్ చేశారు.

మిగతా... 2లో

## అమెరికాలో మరోమారు మంచు తుఫాన్

**మొదటి పేజీ తరువాయి..**

కూడా కురిసే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు హెచ్చరించారు. రహదారులపై ప్రయాణించే వారు తప్పనిసరిగా తమ వెంట సేఫ్టీ కిట్‌ను ఉంచుకోవాలని నిపుణులు సూచించారు. విన్నెసోటా, డెన్వర్, సాల్ట్ లేక్ సిటీ, మినియాపోలిస్, సెయింట్‌పాల్‌లో పరిస్థితులు దారుణంగా మారాయి. ఈ పరిస్థితుల మధ్య 1500 విమానాలను రద్దు చేశారు. లక్షలాది నివాసాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ప్రమాదకరపు శీతాకాలపు తుపాన్‌ను ఎదుర్కొనేందుకు సిద్ధం కావాలని లాస్ ఏంజిల్స్‌లోని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఒక వైపు అమెరికా పశ్చిమ, ఉత్తర ప్రాంతాలు చలికి వణికిపోతుంటే.. తూర్పు ప్రాంతాల్లో అసాధారణ ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండటం గమన్హరం.

## ఆవిష్కరణలకు కేంద్రంగా భారత్

**న్యూయార్క్,ఫిబ్రవరి23(ప్రజామంటలు):** భారత్ ప్రస్తుతం ఆవిష్కరణలకు కేంద్రంగా మారిందని ప్రపంచ కుబేరుడు, మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్ ఇండియాపై ప్రశంసల జల్లు కురిపించారు. రోటా వైరస్, కరోనా వైరస్ లాంటి వాటికి మందును భారత్‌లోనే తయారుచేశారు. వీటికోసం గేట్స్ ఫౌండేషన్ సహకారం అందిస్తానని వెల్లడించారు. ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఐఎఆర్ఇ) పరిశోధనల కోసం గేట్స్ ఫౌండేషన్ భారత సంస్థలతో చేతులు కలిపిందని బిల్ గేట్స్ తెలిపారు. భారత్ సాధించిన విజయాల గురించి గేట్స్ నోట్స్ అనే తన బ్లాగ్ లో ప్రత్యేకంగా ప్రస్తావించారు. భారతదేశం భవిష్యత్తుపై ఆశను కల్పిస్తోంది. ప్రపంచ దేశాలు సంక్షోభాలను ఎదుర్కొంటున్నప్పుడు కూడా భారత్ అలాంటి పెద్ద సమస్యలను ఒకేసారి పరిష్కరించగలదని బిల్ గేట్స్ అన్నారు. ప్రపంచంలో అత్యధిక జనాభా భారత్‌లో ఉన్నా.. పోలియోను తరిమికొట్టడంలో, పేదరికాన్ని కంట్రోల్ చేయడంలో, హెచ్ఐవీ వ్యాప్తిని అరికట్టడంలో,శిశు మరణాలు తగ్గించడంలో, ఆర్థిక అవసరాలు, పారిశుధ్ధ్యంలో పనులు చేయించడంలో భారత్ పనితీరు గొప్పగా ఉందని బిల్ గేట్స్ అన్నారు.

## మళ్లీ కేసీఆరే ముఖ్యమంత్రి

**మొదటి పేజీ తరువాయి..**

ఆరోపించారు. కేసీఆర్ కంటే గొప్ప పాలకుడు వీరిలో ఎవరూ ప్రజలకు కన్పించడం లేదని చెప్పారు. తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకించిన వాళ్లకు ఇది అర్థం కాదని విమర్శించారు. చేతకాని నేతలు సభలు, పాదయాత్రలు చేస్తూ నిరాధార ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. నోటికి ఏదొస్తే అది మాట్లాడేవాళ్లకు అది అర్థం కాదన్న ఆయన.. కేసీఆర్ కు, మిగతా నేతలకు మధ్య ఉన్న విభజన రేఖను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఉద్యమంలో పనిచేసినోళ్లకే తెలంగాణ బాధలు తెలుస్తాయని చెప్పారు. మార్క్ ఫెడ్ ఆస్తులను పెంచుకునేందుకు ఇలాంటి పెట్రోలు బంకు ఏర్పాటు చేయడం సంతోషకరమని మంత్రి అన్నారు. ప్రభుత్వశాఖల అధికారులు ఈ ఫిల్లింగ్ స్టేషన్ ను వినియోగించుకోవాలని నిరంజన్ రెడ్డి సూచించారు. యాసంగి సాగులో ఆల్ టైం రికార్డు సాధించామన్న ఆయన.. 2014లో 28 లక్షల ఎకరాల సాగు ఉంటే ఈసారి 68 లక్షల పైగా యాసంగి సాగు జరిగిందని కొనియాడారు. వ్యవసాయ వృద్ధిరేటులో మనందేశంలో తెలంగాణ నెంబర్ వన్‌గా ఉందని, సీఎం విధానాల వల్లే ఇది సాధ్యమైందని చెప్పారు. వ్యవసాయరంగం అభివృద్ధి సాధిస్తే మిగతా రంగాలు కూడా అభివృద్ధి సాధిస్తాయని పిలుపునిచ్చారు. వ్యవసాయం పెరగడం వల్లే సహకారరంగం బలోపేత మైందన్న మంత్రి నిరంజన్ రెడ్డి... తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగినప్పటి నుంచి రూ.3.5 లక్షల కోట్లు ఖర్చు చేశామన్నారు. మనకంటే పెద్ద రాష్టాల్లో ఇందులో పావు శాతం కూడా వ్యవసాయానికి ఖర్చు చేయడం లేదని ఆరోపించారు. తెలంగాణలో ఉపాధి అవకాశాలు కూడా పెరిగాయని తెలియజేశారు. ఇదిలావుంటే కేంద్రం సహకరించకున్నా తెలంగాణలో ధాన్యం సేకరణలో ఎలాంటి లోటుపాట్లు రాకుండా కెసిఆర్ చర్యలు తీసుకున్నారని మరోమంత్రి గంగుల కమలాకర్ అన్నారు. మద్దతు ధరలు ఇచ్చి కొంటున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. రైతులకు ఇబ్బంది రాకండా గ్రామాల్లోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని అన్నారు.

## పన్నీరు సెల్వంకు సుప్రీంలో షాక్

**మొదటి పేజీ తరువాయి..**

ఈ పిటిషన్లను సుప్రీంకోర్టు గురు వారం తోసిపుచ్చింది. అయితే పళనిస్వామి, పన్నీర్‌సెల్వం మధ్య వివాదాన్ని పరిశీలించలేదని తెలిపింది. గతేడాది జూలై 11న జరిగిన ఏఐఏడీఎంకే కార్యనిర్వాహక మండలి సమావేశంలో పార్టీ తాత్కాలిక ప్రధాన కార్యదర్శిగా పళని స్వామిని నియమించారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతు న్నారంటూ పన్నీర్‌సెల్వంను పార్టీ నుంచి బహిష్కరించారు. వీటి గురించి వాదనలను పరిశీలించలేదని సుప్రీంకోర్టు గురువారం తెలిపింది. ఐఏడీఎంకే అధినేత్రి, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జే జయలలిత 2016 డిసెంబరులో దివంగతులయ్యారు. అప్పటి నుంచి ఆ పార్టీలో నేతల మధ్య వివాదాలు తీవ్రమయ్యాయి. ఆమె మొదట తన వారసునిగా ఓ పన్నీర్‌సెల్వంను ఎంపిక చేశారు. ఆమె ఆశీస్సులతోనే పన్నీర్‌సెల్వం ముఖ్యమంత్రి పదవిని చేపట్టారు. ఆ తర్వాత పళనిస్వామి ముఖ్యమంత్రి పదవిని చేపట్టారు. ఏఐఏడీఎంకే సీనియర్ నేత, మాజీ మంత్రి డీ జయకుమార్ మాట్లాడుతూ, సుప్రీంకోర్టు తీర్పు చారిత్రకమైనదని పేర్కొన్నారు. పాండవులు, కౌరవుల మధ్య యుద్ధంలో పాండవులే గెలిచారన్నారు. పన్నీర్‌సెల్వం రాజకీయ భవిష్యత్తు శూన్యమని అర్థం వచ్చే విధంగా చేతులతో సైగలు చేశారు.

## రేవంత్, బండిలు పిచ్చికుక్కలు

### వారిని తరిమికొట్టాలని ఎర్రబెల్లి పిలుపు

**భూపాలపల్లి,ఫిబ్రవరి23(ప్రజామంటలు):** టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పై మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి ఒక బ్లాక్ మెయిలర్ అని ఆరోపించారు. తెలంగాణలో రెండు పిచ్చికుక్కలు తిరుగుతున్నాయంటూ.. రేవంత్ రెడ్డి, బండి సంజయ్‌లను ఉద్దేశించి ఆరోపణలు చేశారు. వీళ్లను తెలంగాణ రాష్ట్రం నుంచి తరిమికొట్టాలని సూచించారు. రేవంత్ రెడ్డి పక్కన ఉన్నోళ్ళంతా.. భూ కబ్జాలు, బ్లాక్ మెయిలింగులు చేసి గతంలో జైలుకు వెళ్ళివచ్చినవారే అని ఎర్రబెల్లి వ్యాఖ్యలు చేశారు. అసలు రేవంత్ రూ.500 కోట్లతో ఇల్లు ఎలా కట్టాడో చెప్పాలని ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రశ్నించారు. మరోవైపు టీడీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సవాల్ విసిరారు. తాను అక్రమంగా సంపాదించినట్లు రేవంత్ నిరుపిస్తావా అని ప్రశ్నించారు. ప్రజా జీవితంలో ఆస్తులు అమ్ముకున్నానని చెప్పారు. తాను అక్రమంగా ఆస్తులు సంపాదించినట్లు రేవంత్ నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని గండ్ర తెలిపారు. తనపై పిచ్చి పిచ్చి ఆరోపణలు చేయొద్దన్నారు. అవినీతి పరులకు దేశ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అని ఆరోపించారు. చంద్రబాబు ఏజెంట్ గా తెలంగాణలో చెలామణి అవుతున్నాడని విమర్శించారు. రేవంత్ తో తిరిగేవాళ్లంతా చంద్రబాబు బీ టీమేనని గండ్ర పేర్కొన్నారు. దమ్ముంటే భూపాలపల్లిలో పోటీ చేయాలని ఛాలెంజ్ చేశారు.

# రానున్న ఎన్నికల్లో కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

**మొదటి పేజీ తరువాయి..**

చేశారు. ప్రభుత్వ భవనాలను ప్రారంభించడంతో పాటు గురుకుల పాఠశాలను, బీఆర్ఎస్ కార్యాలయాన్ని, డబుల్ బెడ్ రూమ్ క్వార్టర్ల సముదాయాన్ని మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్ తదితరులతో కలిసి ప్రారంభించారు. ముందుగా కోటీ 20 లక్షల రూపాయలతో నిర్మించిన గణపురం తహసీల్ కార్యాలయాన్ని మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంగాంధీ నగర్ లో రూ. 4 కోట్ల నిధుల తో నిర్మించిన నూతన మహాత్మా జ్యోతి బా పూలే బీసీ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలనుప్రారంభించారు. అనంతరం జిల్లా కేంద్రంలో సింగరేణి సంస్థ రూ 229 కోట్ల వ్యయంతో నిర్మించిన 994 డబుల్ బెడ్ రూమ్ క్వార్టర్ల సముదాయానికి (రామప్ప కాలనీ) ప్రత్యేక పూజలు నిర్వహించారు. సింగరేణి సంస్థ ఏర్పాటు చేసిన ఫొటో గ్యాలరీని తిలకించి డబుల్ బెడ్ రూమ్ సముదాయాన్ని ప్రారంభించారు. భూపాలపల్లి పట్టణంలోని



మంజునగర్ లో రూ.3 కోట్ల నిధుల తో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ఆధితి గృహాన్ని , రూ. 23 లక్షలతో నిర్మించిన దివ్యాంగుల భవనాన్ని,

జిల్లా కేంద్రంలో నిర్మించిన బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయాన్ని మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. పార్టీ కార్యాలయం రోజు నాయకులు కార్యకర్తలతో కలకలాడాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశవ్యాప్తం చేయాలని ఉద్దేశంతో టీఆర్ఎస్ పార్టీ పేరును బీఆర్ఎస్‌గా మార్చడం జరిగిందన్నారు. పేరు మారింది కానీ జెండా, ఎజెండా మారలేదన్నారు. అనంతరం కార్యాలయంలో మొక్కలు మొక్కలు నాటారు. జిల్లా కేంద్రంలోని వేశాలపల్లి వద్ద నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంత్రి కేటీఆర్ ప్రారంభించారు.శాసనమండలి సభ్యులు పోచంపల్లి శ్రీనివాస రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదన చారి, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర, సింగరేణి సీఎండి ఎం శ్రీధర్, డైరెక్టర్లు బలరాం ఎన్ వి కె శ్రీనివాస్, వెంకటేశ్వర రెడ్డి ఇతర ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు. పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఆలయాలకు పూర్వవైభవం...

**మొదటి పేజీ తరువాయి..**

ప్రతిపాదనలు భారతీస్వామి ముందుంచారు. ఇప్పుడున్న గర్భాలయాన్ని కృష్ణశిలలతో అత్యద్భుతంగా నిర్మించడం, అమ్మవారి దర్శనం అనంతరం పక్కనే ఉన్న మహాలక్ష్మి అమ్మవారి ప్రతిమ కనిపించేలా ప్రత్యేక నిర్మాణం, మహంకాళి అమ్మవారి ప్రతిమ వెనుక ప్రాకారం మండంపం, ప్రాకారం లోపల శివాలయ పునః ప్రతిష్ట, నలుదిక్కులా రాజగోపురాలు నిర్మాణం, అనివేటి మండప విస్తరణ, ధ్వజ స్తంభం ఏర్పాటు, ఆలయ ప్రాంగణంలోనే యాగ శాల ఏర్పాటుపై శృంగేరి పీఠాధిపతి పలు మార్పులు చేర్పులకు సంబంధించి సూచనలు చేశారు. శృంగేరి పీఠం నుంచి తిరిగివచ్చిన ఆలయ బృందంతో గురువారం ఇవాళ శాస్త్రినగర్‌లో దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా శృంగేరి పీఠాధిపతి చేసిన మార్పులు, సూచనలను మంత్రికి వివరించారు. శృంగేరి పీఠాధిపతి సూచనలు పాటించాలని, దానికి అనుగుణంగా ఆలయ పునర్నిర్మాణం ఎ÷-లాన్‌ను సిద్ధం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా క్యూ కాంపెక్స్, కార్యనిర్వహణ అధికారి కార్యాలయం, 100 గదుల చౌల్టీ, దాతల సహాయంతో నిర్మించే 50 వసతి గదులు, ఇతర నిర్మాణాలకు సంబంధించి ప్రత్యేకం మాస్టర్ ప్లాన్‌ను పొందించాలని సూచించారు. ఆలయ పునర్నిర్మాణం ఎలా న్‌తో పాటు మాస్టర్ ఎలాన్‌ను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లిన తర్వాత, ఆయన ఆదేశాల మేరకు పనులు చేపడతామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిని కలిసిన వారిలో ఈవో విజయ రామారావు, స్థపతి వల్లి నాయగం, ఎస్ఈ మల్లికార్జున్ రెడ్డి, ఆలయ చైర్మన్ శరత్ పాఠక్, స్థానాచార్యులు, పూజారులు ఉన్నారు.

## కుక్కల దాడులపై ప్రభుత్వం సీరియస్

**మొదటి పేజీ తరువాయి..**

చేపడుతున్నామని చెప్పారు. జీహెచ్ఎంసీ, వెటర్నరీ అధికారులతో మంత్రి తలసాని ఉన్నతస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ప్రజలెవరూ ఆందోళన చెందవద్దని తలసాని తెలిపారు. పట్టుకున్న కుక్కల్ని స్టెరిలైజ్ చేస్తామని చెప్పారు. మాంసపు షాపుల వద్ద కుక్కలు ఎక్కువగా పెరుగు తున్నాయని మంత్రి తలసాని అన్నారు. ఇండ్లు, షాపుల వద్ద వ్యర్థపు మాంసం వాటికి వేయటం వల్ల కుక్కలు అలవాటు పడుతాయని చెప్పారు. మటన్, చికెన్ షాపుల వద్ద నేటి నుండి స్పెషల్ డ్రైవ్ ఉంటుందని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. టోల్ ఫ్రీ నంబర్, ప్రత్యేక యాప్ ద్వారా నగరవాసులు ఫిర్యాదులు చేయవచ్చన్నారు. అలాగే... చనిపోయిన జంతువుల దహనానికి కొన్ని సూచించిన ప్రాంతాల్లోనే దహనం చేయాలని సూచించారు. కుక్కల దాడుల ఘటనలపై విమర్శలు చేసే వాళ్లకు తాము సమాధానం చెబుతామని మంత్రి తలసాని స్పష్టం చేశారు.

### వీధికుక్కల తరలింపునకు ప్రత్యేక చర్యలు

గ్రేటర్ హైదరాబాద్‌తోపాటు శివారు మున్సిపాలిటీల పరిధిలో వీధి కుక్కల బెడదను నివారించడానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. దీంతో ప్రజలు కొంత ఊపిరి పీల్చుకునే అవకాశం వచ్చింది. అయితే ఈ ప్రక్రియను వీలయినంత త్వరగా ప్రారంభించి ప్రజలకు భరోసా కల్పించాలని హైదరాబాద్ డెవలప్‌మెంట్ కమిటీ ఛైర్మన్ కె. కాశీనాథ్ కోరారు. సమస్యలను తెలుసుకుని అందుకు చర్యలకు ఉపక్రమించాలన్నారు. నగరంలో పెంచుకునే కుక్కల వల్ల కూడా ప్రమాదాలు రాకుండా వారి యజమానుల నుంచి నో ఆబ్జక్షన్ సర్టిఫికెట్ తీసుకోవాలన్నారు. ఇదిలావుంటే గ్రేటర్‌తో పాటు శివారు మున్సిపాలిటీల పరిధిలో వీధి కుక్కల బెడదను నివారించడానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. వివిధ విభాగాల అధికారులతో కలిసి అర్వింద్‌కుమార్ ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న హోటల్స్, రెస్టారెంట్స్, ఫంక్షన్ హాల్స్, చికెన్ , మటన్ సెంటర్లు వ్యర్థాలను వీధుల్లో వేయకుండా కట్టడి చేయాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. నగరంలో కుక్కల సంఖ్యను నిరోధించడానికి తగిన చర్యలు చేపట్టాలని తెలిపారు. నగరంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో పెంపుడు కుక్కలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అర్వింద్‌కుమార్ పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలు, హోర్డింగ్స్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నగర, మున్సిపాలిటీల పరిధిలో ఉన్న స్లమ్ డెవలప్‌మెంట్ ఫెడరేషన్స్, టౌన్ డెవలప్‌మెంట్ ఫెడరేషన్స్, రెసిడెంట్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్స్ సహకారంతో నియంత్రణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలోని ఇతర మున్సిపాలిటీల్లో మెప్మా స్వయం సహాయక బృందాలతో నియంత్రణ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. పెంపుడు జంతువుల నమోదుకు ప్రత్యేక మొబైల్ యాప్‌ను సిద్ధం చేయాలని అధికారులకు అర్వింద్‌కుమార్ సూచించారు. ఇది మంచి నిర్ణయమని కాశీనాద్ అన్నారు. ఈ పని తక్షణమే అమలయ్యేలా చూడాలన్నారు.

## కుక్కలు దాడి చేస్తుంటే.. ఏం చేస్తున్నారు...

**మొదటి పేజీ తరువాయి..**

అంబర్ పేట్ మున్సిపల్ అధికారికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. బాలుడు మృతికి నష్ట పరిహారం చెల్లింపు అంశాలను పరిగణలోకి తీసుకుంటామన్న హైకోర్టు... పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను హైకోర్టు మార్చి16కి వాయిదా వేసింది.

అంబర్‌పేట కుక్కల దాడిలో బాలుడి మృతిపై హైకోర్టు సీరియస్ అయింది. బాలుడి కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశించింది. అంబర్‌పేట లో కుక్కల దాడిలో బాలుడి మృతి ఘటనపై హైకోర్టు స్పందించిన విషయం తెలిసిందే. దీనిపై పత్రికల్లో వచ్చిన కథనాలను సుమోటోగా హైకోర్టు విచారణకు స్వీకరించింది. దీనిపై గురువారం చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భుయాన్, జస్టిస్ ఎన్.తుకారాంజీ ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ పిటిషన్‌లో మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి, హైదరాబాద్ కలెక్టర్, జీహెచ్ఎంసీ, తదితరులను ప్రతివాదులుగా చేర్చింది. విచారణ సందర్భంగా హైకోర్టు పలు కీలక వ్యాఖ్యలు చేసింది. జీహెచ్ఎంసీ నిర్లక్ష్యం వల్లే బాలుడు మృతి చెందాడని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఏం చర్యలు తీసుకున్నారని జీహెచ్ఎంసీని ప్రశ్నించింది. రాష్ట్రంలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. ముఖ్యంగా చిన్నారులపై దాడి చేస్తున్నాయి. హైదరాబాద్ లో నాలుగేళ్ల పసివాడు ప్రదీప్‌ను వీధి కుక్కలు పొట్టనపెట్టుకున్నాయి. బాలుడు ప్రదీప్ మృతి ఘటనలో అంబర్‌పేట పోలీసుల తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పసివాడు మరణించి నాలుగు రోజులు గడిచినా కేసు నమోదు చేయకపోవడం పోలీసుల నిర్లక్ష్యానికి నిదర్శనమని పలువురు అభిప్రాయపడు తున్నారు. ఈ నెల 19న ఘటన జరిగిన విషయం తెలిసిందే. ప్రదీప్ తండ్రి గంగాధర్ 100కు ఫోన్ చేయగా.. ఘటనాస్థలానికి వచ్చిన పోలీసులు, ఎలాంటి కేసు నమోదు చేయకపోవడం బాధ్యతారాహిత్యమేనని స్థానికులు ఆరోపిస్తున్నారు. తమకు ఎవరు ఫిర్యాదు చేయలేదని, తాము ఎవరిపై కేసు నమోదు చేయలేదని పోలీసులు చెప్పడం.. సమస్యను దాటవేయడమేనన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కాగా, ఈ ఘటనకు సంబంధించి నిర్లక్ష్యంగా వ్యవహరించారంటూ గోల్నాక సెక్టార్ ఎస్సై విజయ్‌కు ఇన్‌చార్జి సీఐ ప్రభాకర్ షోకాజ్ నోటీసు జారీ చేశారు.

## కరీంనగర్ కలెక్టరేట్ నిర్మాణ పనులు

### కార్పోరేట్ కార్యాలయంలా నిర్మించాలన్న స్మితా సబర్వాల్

**కరీంనగర్,ఫిబ్రవరి23(ప్రజామంటలు):** కరీంనగర్‌లో నిర్మిస్తున్న ఇంటిగ్రెటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీస్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని ఆధునిక హంగులతో అత్యద్భుతంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి స్మితా సబర్వాల్ అధికారులను ఆదేశించారు. గురువారం కరీంనగర్ పర్యటనకు వచ్చిన ఆమె ప్రస్తుత కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న ఇంటిగ్రెటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీస్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను పరిశీలించారు.

ఈ సందర్భంగా స్మిత మాట్లాడుతూ కార్యా లయ భవనాన్ని ఓ ప్రభుత్వ కార్యాలయంగా కాకుండా కార్పోరేట్ ఆఫీస్ గా తీర్చిదిద్దాలని సూచించారు. 100 ఫీట్ల రోడ్డు నిర్మాణం చేపట్టాలని, దానితో పాటు జిల్లా కలెక్టర్ల క్యాంపు కార్యాలయ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని తెలిపారు. నిర్మాణా పనులన్ని వేగవంతంగా పూర్తిచేసుకొని రానున్న ఆగస్టు నెలలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించడానికి సిద్ధం చేయాలన్నారు.

# కాంగ్రెస్, బిజెపి నేతల తీరుతో రాష్ట్రంలో అశాంతి

### కెసిఆర్‌తోనే తెలంగాణకు శ్రీరామరక్ష

### కూలగొడుతాం..పడగొడతామంటున్న వారిని నమ్మొద్దు

### భూపాలపల్లి పర్యటనలో రేవంత్, బండిలపై కెటిఆర్ విమర్శలు

**భూపాలపల్లి,ఫిబ్రవరి23(ప్రజామంటలు):** కాంగ్రెస్, బిజెపిలపై మంత్రులు కెటిఆర్, ఎర్రబెల్లి దయాకర్ రావులు తీవ్రంగా మండిపడ్డారు. ఈ రెండు పార్టీల నేతలు పిచ్చిపట్టిన కుక్కల్లా ప్రజలపై పడ్డారని మండిపడ్డారు.

గతంలో పదేళ్లు అధికారం ఇస్తే కరెంట్ కష్టాలు..మంచినీటి గోసను ప్రజలకు అప్పగించిన ఘనత కాంగ్రెస్ పార్టీదని మంత్రి కెటిఆర్ అన్నారు. ఇకపోతే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రాష్టానికి ఏం చేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు, సాగునీటికి ఇబ్బందులు పడ్డామని.. ఇప్పుడు మళ్లీ ఆ దిక్కు మాలిన పాలన కావాలా అని కేటీఆర్ ప్రశ్నించారు. తెలంగాణలో మూడోసారి కేసీఆర్ సీఎం అయితే 4 కోట్ల ప్రజలకు లాభం ఉంటుందన్నారు.భూపాలపల్లి జిల్లాలో మంత్రి కేటీఆర్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కెటిఆర్ మాట్లాడారు. భూపాలపల్లిలో జిల్లాలో రూ.276కోట్ల అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేసుకున్నామన్నారు. 'భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు నిండాయి. ఎంతో మంది ప్రధానులు, ముఖ్యమంత్రులు పని చేస్తూ వచ్చారు. తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు దేశంలో ఎక్కడన్నా అమలవుతున్నాయా ఆలోచించాలని కోరుతున్నానని అన్నారు.

ఇవాళ తెలంగాణ అభివృద్ధి చూసి పక్క రాష్ట్రాల ప్రజల తెలంగాణలో కలవాలని తహతహలాడుతున్నది నిజం కాదా అన్నారు. మా దగ్గర రైతుబంధు లేదు, కరెంటు లేదు, నీళ్లు వస్తలేవు, రైతుబీమా లేదు, ఆడపిల్లల పెళ్లి చేసుకుంటు కల్యాణలక్ష్మి రాదు, ముసలివారికి ఆసరా పింఛన్లు రావడం లేదని చెప్పి తెలంగాణలో కలుపుకోవాలని మంత్రులను కోరుతున్నారు. పక్కనే ఉన్న కర్ణాటకలో రాయ్‌చూర్ జిల్లాలో



శివరాజ్‌పాటిల్ అనే బీజేపీ ఎమ్మెల్యే తెలంగాణలో అమలవుతున్న పథకాలు చేయాలని, లేకుంటే రాయ్‌చూర్‌ను తెలంగాణలో కలపాలని మీటింగ్‌లలో కోరుతున్నరు' అని కేటీఆర్ అన్నారు. ఎమ్మెల్యే రమణారెడ్డి ప్రత్యేకమైన గౌరవం ఉందన్నారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తిరుగుతూ మాట్లాడు తున్నడు. ఒక్క చాన్స్ ఇవ్వండి అని అడుక్కుంటున్నడు. ఆయనకు, మీ అందరికీ గుర్తు చేస్తున్నా. 75 స్వాతంత్యం÷-ర అనంతరం ఒక్కఛాన్స్ కాదు.. మన రాష్ట్రంలో పది చాన్స్‌లు ఇచ్చాం. 50 సంవత్సరాల పాటు ఈ రాష్ట్రాన్ని, దేశాన్ని పరిపాలించింది కాంగ్రెస్ పార్టీ. ఇదే భూపాలపల్లిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న సమయంలో పేలిపోయే ట్రాన్స్‌ఫార్మర్‌లు, కాలిపోయే మీటర్లు, అర్ధరాత్రి దొంగోలే వచ్చే కరెంటు.. దానికి కాపాలా కాసేందుకు వెళ్లి ఎవరు పాముకుట్టి చనిపోతారో తెలియదు. తేలుకట్టి, కరెంటు షాక్ తగిలి చనిపోతారో తెలియని పరిస్థితులుండేవని గుర్తు చేశారు. ప్రపంచంలో అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఎక్కడ ఉందని గూగుల్‌లో కొడితే భూపాలపల్లి జిల్లాలో ఉందని అని గల్లా ఎగరేసి ఈ ప్రాంత బిడ్డలు ఎంత గర్వంగా చెప్పుకోవచ్చు. మా తెలంగాణ గడ్డపై, మా భూపాలపల్లి జిల్లాలో మా ముఖ్యమంత్రి కేసీఆర్ కట్టిండు.. 75 సంవత్సరాల్లో ఏ ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి చేయని పని చేసిందని భూపాలపల్లి బిడ్డలు గర్వంగా చెప్పుకునే పరిస్థితి కేసీఆర్ తీసుకువచ్చారని కెటిఆర్ అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరాన్ని భూపాలపల్లి జిల్లాలోనే నిర్మించామని, ఇక్కడి ప్రజలు గొప్పగా చెప్పుకునే పరిస్థితి సీఎం కేసీఆర్ కల్పించారని మంత్రి కేటీఆర్ అన్నారు. 'మాది మూమ్మాటికి కుటుంబ పాలనే.

అవును. తెలంగాణలోని 4 కోట్ల మంది ప్రజలు కేసీఆర్ కుటుంబ సభ్యులేనని అన్నారు. మాకు కులం పిచ్చి లేదు. మతం పిచ్చి లేదు. ఒక పిచ్చోడు ప్రగతిభవన్ పేల్చేస్తాం అంటాడు. మరోకడు సచివాలయం పేల్చేస్తాం అంటున్నాడు. ఒకడితో మరోకడు పోటీ పడుతున్నారు. పిచ్చోడి చేతిలో రాయి ఉంటే ప్రజలు ఇబ్బంది పడాల్సి వస్తుంది. ఇలాంటి మనుషుల చేతుల్లో రాష్ట్రం పెడితే ఆగమైతది. వాళ్లు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని కెటిఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ కు 10 సార్లు అవకాశం ఇస్తే ఏం చేశారో ప్రజలకు చెప్పండని అన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కుతోనే ఎమ్మెల్యే గండ్ర బాజాప్తుగా కాంగ్రెస్ నుండి గులాబీ పార్టీలో లో చేరారని చెప్పారు. మధుసూదనాచారిని ఎమ్మెల్సీ గా చేసి సీఎం కేసీఆర్ గౌరవించారని అన్నారు. ఎవరి సమర్థతా ఏంటో సీఎం కేసీఆర్ కు తెలుసన్నారు. ప్రజల మనసులు గెలవాలంటే ఏం చేయాలో చెప్పాలి.. ఏం చేశామో కూడా చెప్పాలి అని మంత్రి కేటీఆర్ వ్యాఖ్యనించారు.

# నేటి నుంచి బయోఏషియా సదస్సు

(మొదటి పేజీ తరువాయి)

అవసరాలకు సరిపడే అర్హతలు, నైపుణ్యాలున్న స్థానికులు లభించని పరిస్థితి నెలకొంది.

జీనోమ్‌వ్యాలీలో 18 దేశాల కంపెనీలు..

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో 4.20 లక్షల సీట్లు ఉండగా, ఇందులో దాదాపు 1.45 లక్షల సీట్లు సైన్స్ గ్రూప్ బీఎస్సీకి సంబంధించినవి. ఈ సీట్లు ప్రతి ఏటా 100్న నిండిపోతాయి. ఈ కోర్సు పూర్తిచేసినవారికి రాష్ట్రంలోని 15 ప్రభుత్వ వర్సిటీల్లో పీజీ స్థాయిలో 30వేల దాకా సీట్లుండగా.. వాటి లో ఎమ్మెస్సీ లైఫ్‌సైన్సెస్ సీట్లు 1500 లోపే. అయితే.. రాష్ట్రంలో లైఫ్ సైన్సెస్ రంగం గత రెండు దశాబ్దాలుగా ఏటా అభివృద్ధి నమోదుచేస్తోంది. ప్రపంచ వ్యాక్సిన్ల కేంద్రంగా పేరుగాంచిన జీనోమ్ వ్యాలీలో భారత్ సహా 18 దేశాలకు చెందిన 200కు పైగా ప్రముఖ ఫార్మా కంపెనీలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. ఆగమేఘాలపై కొవిడ్ టీకా తయారుచేసిన భారత్ బయోటెక్‌తోపాటు బయోలాజికల్-ఈ, ఇండియన్ ఇమ్యునోలాజికల్స్ లాంటి దిగ్గజ ఫార్మా కంపెనీలు ఇక్కడ ఉన్నా.. వాటిలో కొలువులు సాధించేందుకు కావాల్సిన అర్హతల ను రాష్ట్రవాసులు దక్కించుకోలేకపోతున్నారు.


ప్రపం చం వినియోగించే మొత్తం టీకాల్లో మూడోవంతు ఇక్కడే ఉత్పత్తి అవుతున్నాయని, లైఫ్‌సైన్సెస్ రంగంలో స్థానికులకు భారీగా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటున్నా.. క్షేత్రస్థాయి లో పరిస్థితి భిన్నంగా ఉంది. మొత్తం జీనోమ్ వ్యాలీతోపాటు, నగరంలోని వివిధ ప్రాంతాల్లో నెలకొల్పిన ఫార్మా కంపెనీలు ప్రత్యక్షంగా దాదాపు లక్ష మందికి ఉద్యోగాలు కల్పిస్తుండగా.. ఇందులో కొలువులు పొందుతున్న స్థానికులు 5శాతం కూడా ఉండట్లేదు.

వర్సిటీలు మేల్కొనేదెన్నడు?

పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా కొత్త కోర్సులు, కొత్త పాఠ్యాంశాలు అమలుచేస్తామన్న విద్యాశాఖ గొప్పలు ప్రకటనలకే పరిమితమవుతున్నాయి. ఇంజనీరింగ్ విద్యలో ఇప్పటి ట్రెండ్‌కు అనుగుణంగా.. బీటెక్‌లో సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ సీట్లకు కోత విధించి డేటా సైన్స్, ఏఐ, ఐవోటీ, రోబోటిక్స్ లాంటి కోర్సులను ప్రవేశపెట్టిన ప్రభు త్వం లైఫ్‌సైన్సెస్ విషయంలో మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. జీనోమ్ వ్యాలీ ఇప్పటికే ప్రముఖ కంపెనీలతో నిండిపోగా.. దేశంలోని అతిపెద్ద హైదరాబాద్ ఫార్మాసిటీ త్వరలో అందుబాటులోకి రానుంది. దీనిని ప్రభుత్వం 19వేల ఎకరాల్లో నిర్మిస్తోంది. ఇది కూడా అందుబాటులోకి వస్తే.. వచ్చే ఐదేళ్లలో కొత్తగా 4 లక్షల ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయని మంత్రి కేటీఆర్ స్వయంగా పేర్కొన్నారు. ఆ ఉద్యోగాలను స్థానికులు దక్కించుకోవాలంటే పీజీ స్థాయిలో లైఫ్ సైన్సెస్ సీట్లు మరిన్ని అందుబాటులోకి రావాల్సి ఉంది. ప్రస్తుతం రాష్టంలోని 15 ప్రభుత్వ వర్సిటీల్లో ఎమ్మెస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ, ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ, అనలిటికల్ కెమిస్ట్రీ, ఫిజియో ఆర్గానిక్ కెమిస్ట్రీ, ఫార్మకో ఇన్ఫర్మాటిక్స్ లాంటి పూర్తిస్థాయి లైఫ్ సైన్సెస్ కోర్సులు అందించేవి 8 మాత్రమే ఉన్నాయి. మిగతా వ ర్సిటీలు సాధారణ పీజీ కోర్సులకే పరిమితమయ్యాయి. ఉన్న వర్సిటీల్లోనూ ఎమ్మెస్సీ లైఫ్ సైన్సెస్ సీట్లు తగినన్ని లేవు. ఏటా ఈ కోర్సుల్లో ప్రవేశాలకు ప్రవేశపరీక్ష ద్వారా ఎంపిక చేస్తుండగా.. ఎమ్మెస్సీలో ఒక్కో సీటుకు పదుల సంఖ్యలో పోటీ పడుతున్నారు. విద్యార్థుల నుంచి డిమాండ్ ఉన్నా.. సీట్లు మాత్రం పెంచకపోవడంతో ఫార్మా కంపెనీల్లో ఉన్న అద్భుతమైన అవకాశాలను రాష్ట్రవాసులు దక్కించుకోలేకపోతున్నారు.

## రోడ్డు ప్రమాదం
# గాయపడిన పూదరి శ్యామల మృతి
### అనాధలుగా మారిన ఇద్దరు పిల్లలు

**జగిత్యాల ఫిబ్రవరి 23 (ప్రజామంటలు) :** గత శనివారం ఔట్ సోర్సింగ్ విధి నిర్వహణలో భాగంగా జగిత్యాల నుండి మోరపల్లి గ్రామానికి తిరిగి వెళుతుండగా రోడ్డు ప్రమాదానికి గురైన పూదరి శ్యామల మృతి చెందారు. కరీంనగర్ లో బ్రెయిన్



సర్జరీ చేసిన తరువాత పరిస్థితి విషమించడంతో హైదరాబాదు లోని గాంధీ హాస్పిటల్ కు తరలించారు. అక్కడ వైద్యం జరుగుతుండగానే ఆమె మృతి చెందింది. ఆమె భర్త గత 10 సంవత్సరాల క్రితమే మరణించారు. ఆమెకు ఇద్దరు చిన్న కుమారులు వున్నారు. యశ్వంత్ 14 సం. మారుతి 16 సంవత్సరాలు. ఇప్పుడు ఇద్దరు పిల్లలు తల్లి, తండ్రి లేని అనాధలుగా మారారు. వీరిని ప్రభుత్వం ద్వారా ఆదుకోని చేయూత నిచ్చి అండగా వుండాలని గ్రామ ప్రజలు ఆవేదనతో కోరుతున్నారు.

# 17వ వార్డులో కంటి వెలుగు
### పరిశీలించిన కౌన్సిలర్ వల్లపు రాజు

**హుస్నాబాద్ 23 ఫిబ్రవరి (ప్రజామంటలు):** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని 17వ వార్డులో శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం మున్సిపల్ కౌన్సిలర్ వల్లపు రాజు పరిశీలించారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విధాల సౌకర్యాలు కల్పించాలని అధికారులను కోరారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమంలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పట్టణంలోని ప్రతి వార్డులో ఏర్పాటు చేసిన సెంటర్ లో ప్రతి ఒక్కరూ తప్పుకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుంకె రాజమల్లయ్య, మున్సిపల్ చైర్పర్సన్ ఆకుల రజిత వెంకన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆయిలేని అనిత శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్ వల్లపు రాజు, వైద్యాధికారులు, ఆశ వర్కర్లు, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 1న జిల్లా సదస్సు,
# ఏప్రిల్ 5న చలో ఢిల్లీ జయప్రదం చేయండి

**జనగామ ఫిబ్రవరి 23 (ప్రజామంటలు):** కేంద్ర ప్రభుత్వ రైతు కార్మిక వ్యతిరేక విధానాలపై ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమం, మార్చి 1న జనగామ జిల్లా సదస్సు




జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య కోరారు. జనగామ జిల్లా కేంద్రంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో సన్నాహక సమావేశం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఉపేందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అన్నారు. మార్చి 1న జనగామ జిల్లా కేంద్రంలోని విజయ ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదునూరి వెంకట్రాజం, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గౌతమి జూనియర్ కళాశాలలో
# బిఆర్ఎస్వీ నూతన కమిటీ

**జనగామ ఫిబ్రవరి 23 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలోని గౌతమి జూనియర్ కళాశాలలో బిఆర్ఎస్వీ సోషల్ మిడియా జనగామ జిల్లా ఇంచార్జ్ మబ్బు




ఉదయ్ అధ్వర్యంలో బిఆర్ఎస్వి నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బిఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు వంగ ప్రణీత్ రెడ్డి హాజరయ్యారు. కళాశాల అధ్యక్షులుగా పూజిత,ఉపాధ్యక్షులుగా ఎన్. షాహిషా, ప్రధాన కార్యదర్శిగా నందకిశోర్, సంయుక్త కార్యదర్శిగా శ్రీనివాస్, కార్యదర్శులుగా ఎమ్. రాజు, సిహెచ్. మహేష్, శ్వేత, యామిని, ప్రవళిక, శిరీష, కల్యాణి ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ నాయకులు నల్ల కిరణ్, విజయ్, అజయ్, పాల్గొన్నారు.

## ఆర్కే, ఎన్ఎస్వి గ్రూప్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో
# మెగా జాబ్ మేళా 2023 పోస్టర్ ఆవిష్కరణ

**జగిత్యాల ఫిబ్రవరి 23 (ప్రజా మంటలు):** మార్చి 1వ తేదీన రామకృష్ణ మరియు ఎన్ఎస్వి విద్యాసంస్థల ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను పురస్కరించుకొని విద్యాసంస్థల అధినేత యాద రామకృష్ణ మెగా జాబ్ మేళా 2023 పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జాబ్ మేళాలో 35 కు పైగా వివిధ రంగాలలో ప్రాముఖ్యత కలిగిన కంపెనీలను ఒకే వేదికగా చేసి రామకృష్ణ డిజి స్కూల్ వాణి నగర్ లో మార్చి 1వ తేదీన ఈ జాబ్ మేళా ను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ జాబ్ మేళాలో విప్రో, జెన్ ప్యాక్, హెచ్ సి ఎల్, ఓజాస్, టాటా, జస్ట్ డయల్, టాలీ అకాడమీ, అరబిందో ఫార్మా, అపోలో ఫార్మ, జీవీకే కన్స్ట్రక్షన్స్, హెచ్డిఎఫ్సి, ఎస్బిఐ కార్డ్స్ లాంటి మరెన్నో ప్రఖ్యాత కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొని సాఫ్ట్వేర్ డెవలపర్, హెచ్ఆర్ ఎగ్జిక్యూటివ్స్ %ఠ% యుఎస్ ఐటి రిక్రూటర్, గూగుల్ మ్యాపింగ్ నాన్ వాయిస్, ఫార్మసిస్ట్, అసిస్టెంట్ ఫార్మసిస్ట్, బిజినెస్ డెవలప్మెంట్ అసోసియేట్, మార్కెటింగ్, మేనేజర్లు, జనరల్ మేనేజర్, అసిస్ట్ మేనేజర్, రిలేషన్షిప్ మేనేజర్ లాంటి కార్పొరేట్ స్థాయి ఉద్యోగాలు అందించాలని లక్ష్యంతో మొట్టమొదటిసారిగా ఎక్కువ కంపెనీలతో ఈ ఉద్యోగ మేళా ను ఇక్కడికి తీసుకురావడం జరుగుతుంది. కాబట్టి ప్రస్తుతం డిగ్రీ ఫైనల్ ఇయర్ మరియు బి. టెక్ చదువుతున్న లేదా డిగ్రీ, బీటెక్, ఎంబీఏ, ఎంసీఏ, పీజీ పూర్తి చేసిన విద్యార్థులు ఈ ఉద్యోగమేళాలో పాల్గొని ఉద్యోగాలు పొందాలని ఇట్టి ఉద్యోగ మేళాలో పాల్గొనే విద్యార్థులు నేరుగా కళాశాలలో గాని, లేదా ఆన్లైన్లో గాని, మీ యొక్క పేరును ముందుగా నమోదు చేసుకొని ఉద్యోగ మేళాలో పాల్గొని మీ బంగారు భవిష్యత్తుకు బాటలు




వేసుకోవాలని కోరారు. కళాశాలలో జరిగిన కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ, ప్రిన్సిపల్స్ కొక్కుల రాజేందర్, వెంకట రమేష్, చిటికెల శ్రీనివాసరెడ్డి, మునీందర్ రెడ్డి మరియు ప్లేస్మెంట్ ఆఫీసర్ మల్లేశం లు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీ ప్రాథమిక
# సభ్యత్వానికి ఎంపీటీసీ రాజీనామా

- జిల్లా అధ్యక్షురాలు ఏకపక్ష వైఖరితో రాజీనామా చేస్తున్నట్లు వెల్లడి

**వేలేరు ఫిబ్రవరి 23 (ప్రజామంటలు):** హనుమకొండ జిల్లా వేలేరు మండల కేంద్రానికి చెందిన బీజేపీ ఏకైక ఎంపీటీసీ ఇట్టబోయిన సంధ్య భూపతి రాజ్ ఆపార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. వేలేరు మండలంలో బీజేపీ కార్నర్ మీటింగ్ ప్రజా గోస బీజేపీ భరోసా కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ గుండె విజయరామరావు ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేశారు. విషయం తెలుసుకున్న ఎంపీటీసీ భర్త సమావేశం దగ్గరకు వచ్చి కింద కూర్చుని నిరసన తెలిపారు. పార్టీ నిర్వహించే కార్యక్రమాలకు తనకు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని అన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా పార్టీ కార్యక్రమాలకు తమను పిలవడం లేదని పేర్కొన్నారు. వేలేరు మండలంలో బీజేపీ బలోపేతానికి ఎంతగానో కృషి చేశానని అన్నారు. జిల్లా పార్టీ అధ్యక్షురాలు రావు పద్మ తనను టార్గెట్ చేసుకుని పార్టీ లో ఎదగనియకుండా చేస్తుందని ఆరోపించారు. పార్టీ లో కొంతమంది స్వార్ధ రాజకీయ నాయకులు వారి స్వప్రయోజనాల కోసం పార్టీని భ్రష్టు పట్టిస్తున్నారని ఆరోపించారు. కానీ ఇన్ని రోజులు ఎన్ని ఇబ్బందులు ఎదురైనా పార్టీని వీడలేదన్నారు. కార్యకర్త స్థాయి నుంచి ఎంపీటీసీగా గెలిచానని అన్నారు. లక్షలాది రూపాయలు పార్టీ కోసం ఖర్చు పెట్టినట్లు తెలిపారు. కానీ పార్టీలో విలువల్లేవని ఆలస్యంగా తెలుసుకున్నానని చెప్పారు. పార్టీ లో బీసీలను



ఎదగనియకుండా అణగదొక్కుతున్నారని అన్నారు. పార్టీలో తనకు ప్రాధాన్యత లేకపోవడంతో ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే కార్యకర్తల సలహా మేరకు భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానని తెలిపారు.

# వ్యర్థాల నిర్వహణ పక్కాగా ఉంటేనే సమాజానికి పరమార్ధం

- ఎంపీపీ జక్కుల అనిత రమేష్

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 23 (ప్రజామంటలు):** గ్రామాల్లో చెత్త సేకరణతో పాటు వ్యర్థాల నిర్వహణ పక్కాగా జరగాలని అప్పుడే స్వచ్ఛ గ్రామాలుగా మారి సమాజానికి పరమార్ధంగా ఉంటాయని భీమదేవరపల్లి ఎంపిపి జక్కుల అనిత రమేష్ అన్నారు. స్వచ్ఛ భారత్ రెండవ దశ లోని లక్ష్యాల సాధనకు భీమదేవరపల్లి మండలాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వి.ఓ. అధ్యక్షురాళ్లు, ఫీల్డ్ అసిస్టెంట్ లకు మండల పరిషత్ కార్యాలయంలో మూడు రోజుల పాటు నిర్వహించే శిక్షణ సోమవారం నుంచి ప్రారంభం అయింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ జక్కుల అనిత రమేష్ మాట్లాడుతూ దోమలు లేకుండా ఉండాలంటే ఇంకుడు గుంతలు నిర్మించు కోవాలన్నారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉండేందుకు ప్రజలకు అధికారులు సహకరించాలని కోరారు. శిక్షకుడు, ఐఈసీ సంపత్ కుమార్, కుమారస్వామి మాట్లాడుతూ, రాబోయే తరాలు గాలి కూడా కొనుగోలు చేయాల్సిన పరిస్థితులు వస్తాయని అన్నారు. వ్యర్థాల నిర్వహణ సక్రమంగా జరిగినపుడే సహజ వనరులను భావితరాలకు అందించ గల్గుతామని పేర్కొన్నారు. ఎంపీడీవో భాస్కర్ మాట్లాడుతూ, ప్రజలు ప్లాస్టిక్ రహిత జీవనం అలవాటు చేసుకోవాలని అన్నారు. ఓడిఎఫ్ ప్లస్







లక్ష్యాలను సాదించేందుకు గ్రామంలోని అన్ని శాఖల ఉద్యోగులు కృషి చేయాలని ఆత్మకూరు ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి కోరారు. ఎం.పీ.ఓ కె. నాగరాజు, శిక్షకులు శ్రీనివాస్, స్వచ్ఛ భారత్ మిషన్ ఉద్యోగులు ప్రవీణ్, సంపత్ పాల్గొన్నారు.

## దళిత బంధు ధ్యేయం
# దళితుల జీవితాల్లో ధైర్యం నింపడమే

- జడ్పీ చైర్పర్సన్ ధావ వసంత

**జగిత్యాల ఫిబ్రవరి 23 (ప్రజామంటలు):** జగిత్యాల రూరల్ మండల పోరండ్ల గ్రామానికి చెందిన నక్క హరీష్ కు తెలంగాణ దళిత బంధు పథకం ద్వారా మంజూరైన శ్రీ మల్లికార్జున డెకరేషన్స్ మరియు డీజే షాపును ప్రారంభించిన జడ్పీ చైర్పర్సన్ ధావ వసంత సురేష్ అలాగే జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ.... దళితుల అభ్యున్నతి కోసమే దళిత బంధు పథకం. నిజమైన పేదలకు ఒక వరం దళిత బందు. దళితుల ఆర్థిక, సామాజిక న్యాయం కోసం దళిత బందు ఒక సాధనం. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని దేశంలో ఎక్కడా తెలంగాణ రాష్ట్ర సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు కావట్లేదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బాలముకుందం, ఎంపీటీసీ లు సౌజన్య తిరుపతి, రెడ్డి రత్న రవి, ఉప సర్పంచ్ గంగా రెడ్డి, నాయకులు ఆరే రవి, నాగిరెడ్డి గంగారెడ్డి, పడిగేల గంగారెడ్డి, దుంపల కరుణాకర్ రెడ్డి, తోట జగన్, బోదనపు తిరుపతి, తోట మహేష్, పటేల్ మేడపట్ల శేఖర్, రాజేష్, మధు తదితరులు పాల్గొన్నారు.



## వేదింపులకు పాల్పడిన ఉపాధ్యాయుడిపై
# పాక్సో కేసు నమోదు చేయాలి

**జనగామ ఫిబ్రవరి 23 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలోని స్టేషన్ ఘనపూర్ మండల పరిధిలోని మీదికొండ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుడు రామమూర్తి విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ వేదింపులకు పాల్పడిన విషయంపై




ఎస్.ఎఫ్.ఐ. జిల్లా కమిటీ పాఠశాలను సందర్శించింది. అనంతరం విద్యార్థినులతో మాట్లాడి వాస్తవ విషయాలు తెలుసుకుని జిల్లా విద్యా శాఖ కార్యాలయంలో ఎ.డి. రమేష్ కు ఎస్.ఎఫ్.ఐ. జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం మెమొరాండం అందజేశారు. రామమూర్తి పంతులు గతంలో కూడా విద్యార్థులతో అసభ్యకరంగా ప్రవర్తించారని విద్యార్థుల పట్ల చెడుగా ప్రవర్తించి వేదింపులకు గురి చేసిన ఉపాధ్యాయుడి పై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి విచారణ చేపట్టాలని దీన్ని చైల్డ్ వెల్ఫర్, పోలీస్, విద్యాశాఖ అధికారులు సుమొటుగా తీసుకొని విచారణ చేపట్టి మళ్లీ పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవి పాల్గొన్నారు.




ఉడుగుల రాం నర్సమ్మ జ్ఞాపకార్థం కుమారుడు బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఉడుగుల నరసింహులు జనగామ పట్టణంలోని స్థానిక రైల్వే స్టేషన్ వద్ద నిలువ నీడలేని నిరాశ్రయులకు అనాధలకు అభాగ్యులకు అన్నదానం చేశారు. పాల్గొన్న జనగామ అమ్మ ఫౌండేషన్ అధ్యక్షుడు మంతెన మణికుమార్, ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజ్, కుటుంబ సభ్యులు ఉడుగుల యాదగిరి, బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకుడు వంగ ప్రణీత్ రెడ్డి, నల్ల వినోద్ అమ్మ ఫౌండేషన్ టీం మద్దెల కార్తీక్, బింగి నరసింహులు, కొత్తపల్లి సుధాకర్, లకన్ సింగ్, మదన్

## అమరవీరుల స్తూపం శంకుస్థాపన దినోత్సవం

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 23 (ప్రజామంటలు):** 1969 తొలి తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన 369 మంది అమరవీరుల త్యాగాలకు గుర్తుగా నిర్మించిన గన్ పార్కులోని అమరవీరుల స్మారక స్తూపం శంకుస్థాపన దినోత్సవ కార్యక్రమాన్ని గురువారం ఘనంగా



నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.... తొలి తరం తెలంగాణ ఉద్యమంలో పోలీస్ కాల్పుల్లో ఆత్మబలిదానం చేసిన అమరుల త్యాగాలను స్మరించుకునేందుకు గాను అసెంబ్లీ ఎదుట ఒక స్తూపాన్ని ఏర్పాటు చేయాలని 1969 మే 31న అప్పటి ఉద్యమ నేతలు నిర్ణయించారని పేర్కొన్నారు.1970 ఫిబ్రవరి 23న అమరవీరుల స్మారక స్తూపం నిర్మాణానికి శంకుస్థాపన చేశారని ఆలిండియా ముదిరాజ్ సమాజ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొట్లకాయల వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం జరిగిన కార్యక్రమంలో అప్పటి హైదరాబాద్ మేయర్, ఎమ్మెల్యే నెల్లి లక్ష్మీనారాయణ కుమారుడు వినయ్ ముదిరాజ్, రాష్ట్ర ముదిరాజ్ మహాసభ నాయకులు రావుల జగదీశ్వర్, అల్లం దుర్గం సురేశ్, పి. వెంకటేశ్వర్లు, రమాదేవి, శివ, నీలం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయుడు వరదరాజన్
# గుండెపోటుతో మృతి
### నివాళులర్పించిన టిపిసిసి నేత జువ్వాడి కృష్ణారావు

**మెట్ పల్లి ఫిబ్రవరి 23 (ప్రజామంటలు):** మెట్ పల్లి పాత్రికేయుడు వరదరాజన్ గుండెపోటుతో మరణించగా వారి పార్థివదేహానికి టిపిసిసి నేత జువ్వాడి కృష్ణారావు నివాళులర్పించారు. అనంతరం



వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారు మాట్లాడుతూ... పాత్రికేయ మిత్రుడు వరదరాజన్ మరణ వార్త నా మనసు కలత చెందిందని అన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇవ్వాలని టిపిసిసి నేత జువ్వాడి కృష్ణారావు అన్నారు. వీరి వెంట కోమురెడ్డి లింగారెడ్డి. జగిత్యాల జిల్లా సేవాదళ్ అధ్యక్షులు అందే మారుతి బాపూజీ. బెజ్జారపు శ్రీనివాస్, నవీన్, మధు తదితరులు ఉన్నారు.

# ఐటి కంపెనీలకు ముకుతాడు వేసేదెలా?

ఐటి ఉద్యోగాలు ఎండమావిలా తయారయ్యాయి. ఎప్పుడు ఊడుతుందో తెలియని ఉద్యోగంతో కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఏర్పడింది. ఉద్యోగాల తొలగింపులపై కంపెనీలు వ్యవహరిస్తున్న నిర్లక్ష్య వైఖరి కారణంగా వేలాది కుటుంబాల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. వరుసగా ఉద్యోగాలు తొలగిస్తూ పోతున్నారు. ఉద్యోగాలను ఆఫర్ చేసి..తీరా ట్రైనింగ్ పూర్తయ్యాక సగం జీతాలే ఇస్తామంటున్న కంపెనీల నిజాయితీ ఏమిటో తెలుస్తుంది. పెరుగుతున్న ధరలతో మార్కెట్‌లో ఇప్పటికే తీవ్ర సంక్షోభం నెలకొంది. ఈ క్రమంలో ఉద్యోగుల పట్ల సానుభూతితో వ్యవహరించి ..జీతాలు కొంచెం తగ్గించి లేదా బోనస్‌లు లాంటివి ఇవ్వకుండా వారికి ఉద్యోగ భద్రత కల్పించి ఉంటే ఆయా కంపెనీల నిజాయితీ నిలిచేది. కానీ ఉద్యోగాలు తొలగిస్తే ఆ కుటుంబాలు ఏమయిపోతాయన్న కనీస ఆలోచన లేకుండా...సామాజిక బాధ్యతను కంపెనీలు విస్మరిస్తున్నాయి. ఉద్యోగులను తొలగిస్తూ ఐటి సంస్థలు వరుసగా తీసుకుంటున్న నిర్ణయాలు ఆందోళన కలిగిస్తున్నాయి. సమాజంలో తీవ్ర అశాంతికి కారణమవుతుందన్న బాధను పట్టించుకోవడం లేదు. ఆయా దేశాల ప్రభుత్వాలు కూడా వీటిని పట్టించుకోవడం లేదు. ఇకపోతే ఉద్యోగాలు కోల్పోతున్న వారిలో అధిక సంఖ్యాకులు భారతీయులేనన్న విషయం మరింత కలవరాన్ని కలిగిస్తోంది. అయినా మనదేశంలో పాలకుల కు కూడా ఏమీ పట్టడం లేదు. వారిని ఎలా ఆదుకోవాలో అన్న ఆలోచన చేయడం లేదు. ఉక్రెయిన్ నుంచి వచ్చిన వైద్య విద్యార్థులకే దిక్కు లేదు..ఇక ఉద్యోగాలు పోయిన వారికి వారు అండగా నిలుస్తారన్న ఆశా లేదు. ఓ సంస్థ విడుదల చేసిన గణాంకాల ప్రకారం గతేడాది ప్రపంచవ్యాప్తంగా 965 కంపెనీలు 1.50లక్షల మందిని ఉద్యోగాల నుంచి తొలగించాయి. గత నవంబర్ నుండి ఇప్పటి వరకు రెండు లక్షల మందికి పైగా ఉద్యోగాలను పోయాయి. 2023లో కూడా ఈ తొలగింపు ప్రక్రియ కొనసాగుతోంది. జనవరి నెలలో రోజుకు సగటున 3 వేల మంది ఉద్యోగాలు కోల్పోయారని అంచనా! ఇలా 166 ఐటి కంపెనీలు 65 వేల మందిని ఉద్యోగాల నుండి తొలగించాయి. అనేక చిన్నాచితక కంపెనీలతో పాటు అమెజాన్, గూగుల్, ఫేస్‌బుక్, ట్విట్టర్, మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజ ఐటి సంస్థలు కూడా ఉద్యోగులను సాగనంపే పక్రియలో పోటీ పడుతున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. గత ఏడాది కాలంలో భారతదేశంలో ఉద్యోగాలు పోగొట్టుకున్న టెకీల సంఖ్య 22 వేల దాకా ఉంటుందని అంచనా. ప్రపంచ వ్యాప్తంగా వివిధ కంపెనీలు తొలగించిన వారిలో 40 శాతం మంది భారతీయులే అని వివిధ సంస్థలు తేల్చి చెబుతున్నాయి. రానున్న రోజుల్లో కోల్పోయే ఉద్యోగాల్లో నూ భారతీయులే అధికంగా ఉంటారని కూడా ఆ సంస్థలు పేర్కొంటు న్నాయి. అదే జరిగితే పరిస్థితి మరింత తీవ్రమవుతుంది. ఇప్పటికే అమెరికాలో ఉద్యోగాలు పోగొట్టుకున్న భారతీయ యువత పరిస్థితి గందర గోళంగా మారింది. దీనికితోడు హెచ్1బి వీసాల నిబంధనలు వారి పరిస్థితిని మరింత అయోమ యానికి గురిచేస్తున్నాయి. 60 రోజుల్లో వేరే ఉద్యోగం చూసుకోవాలని లేనిపక్షంలో స్వదేశానికి వెళ్లిపో వాలని ఈ




నిబంధన పేర్కొంటోంది. దీంతో వేలాదిమంది భారతీయ యువతీయువకులు దేశం కానీ దేశంలో ఉద్యోగాల వేటలో మునిగిపోయారు. ఇప్పుడిది సమాజంలో అశాంతికి కారణం కానుంది. గుడ్డిలో మెల్లలాగా వీటిలో కొన్ని సంస్థలు ముందస్తు నోటీస్‌తో పాటు, కొంత మేరకు పరిహారం ఇస్తున్నాయి. మరికొన్ని సంస్థలు అటువంటివేమి లేకుండానే లే ఆఫ్ కాగితాన్ని చేతుల్లో పెడుతున్నాయి. వర్క్ ఫ్రం హోమ్‌లో భాగంగా ఇళ్ల దగ్గర పనిచేస్తున్న సిబ్బందిని అత్యవసర సమావేశం పేరుతో ఆఫీసుకు పిలిచిన అమెజాన్ కంపెనీ తొలగింపు లేఖలను చేతుల్లో పెడుతోంది. ఇంతకన్నా దారుణం మరోటి ఉండదు. ఇలాంటి వారికోసం ఏం చేయాలో ప్రభుత్వాలు ఆలోచన చేయాలి. కొత్త ఉద్యోగాల కల్పనతో పాటు, వీరికి భృతి కల్పించడంపై చర్యలు తీసుకోవాలి. ఇది కేంద్రం బాధ్యత మాత్రమే కాదు. కేంద్రంతో పాటు రాష్ట్రాలు కూడా ఉమ్మడిగా ఆలోచన చేయాలి. ఉక్రెయిన్ యుద్ధం కారణంగా కూడా ఆర్థిక సంక్షోభం పెరిగింది. ఆయాదేశాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. మరోవైపు ప్రపంచాన్ని కుదిపేస్తున్న ఆర్థికమాంద్యం ఇప్పుడప్పుడే అదుపులోకి వచ్చే అవకాశం లేదని నిపుణుల అంచనా! ఈ నేపథ్యంలో కొత్త ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవడం ఎంత కష్టమో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఈ పరిస్థితులు మన దేశంలో ఉన్న వారి తల్లిదండ్రులను, కుటుంబసభ్యులను కూడా తీవ్ర ఆందోళన కు గురిచేస్తున్నాయి. ఉద్యోగాలు వెతుక్కుంటూ వెళ్లి స్థిరపడుతు న్నారని భావిస్తున్న తరుణంలో ఇక్కడి వారికి తీరని మానసికి క్షోభను తెచ్చి పెడుతోంది. సంక్షోభ నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలకు ఉపక్రమించడం లేదు. కనీసం భరోసా ఇవ్వడం లేదు. ఆదుకుంటా మన్న ఉపశమన వాక్కులు కూడా రావడం లేదు. ఇంత పెద్ద సంఖ్యలో భారతీయ యువత విదేశాలలో రోడ్డున పడుతున్నా ఇంతవరకు ఒక్క సమీక్షా సమావేశం కూడా నిర్వహించకపోవడం ప్రభుత్వ బాధ్యతా రాహిత్యానికి నిదర్శనం. విదేశాల్లో ఉన్న భారతీయ యువతకు భరోసా కలిగించే చర్యలు చేపట్టాలి. అక్కడి ప్రభుత్వాల తో సంప్రదించి, నిబంధనల్లో మార్పులు చేసేలా ఒత్తిడి తీసుకురావాలి. దేశీయంగానూ కార్మిక చట్టాలను టెక్ కంపెనీలు అమలు చేసేలా కఠిన చర్యలు చేపట్టాలి. ఇలా చేయకుండా మిన్నకుంటే సమాజం లో అశాంతి ప్రబలుతుంది. కంపెనీలకు భారీగా రాయితీలు ఇస్తున్న ప్రభుత్వాలు ఉద్యోగాల తొలగింపుపై కంపెనీలను నిలదీయాలి. కఠిననిబంధనలు విధించాలి. లాభాలు తింటూ పోవడం కాదు..ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత కంపెనీలదే అని స్పష్టంగా తెలియచేయాలి. ఇష్టం వచ్చినట్లుగా తొలగిస్తే వారికి అండగా ఉన్నామన్న విషయం గుర్తు చేయాలి. ప్రభుత్వాలే ఈ బాధ్యత తీసుకుంటే తప్ప సమస్యకు పరిష్కారం దక్కదు.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్"లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

–ఎడిటర్

## తండ్రిని కొడుకులను కలిపిన కథ

ఒకానొక గ్రామంలో కొరవి రామ అనే అబ్బాయి ఉండేవాడు. అతనికి సీత అనే అమ్మాయితో వివాహం జరిగింది. వారికి ఒక అబ్బాయి పుట్టాడు.

అతనికి "నాని" నామకరణం చేశారు. ఒకరోజు వేరే పట్టణానికి జాతరకు వెళ్ళారు. అక్కడ నాని వల్ల నాన్నని అక్కడ ఎవరో కిడ్నాప్ చేశారు.

నాని వల్ల నాన్న కోసం, వల్ల అమ్మ చాల వెతికింది. కానీ వల్ల నాన్న



కనబడలేదు. లాభ్మ్ లేదనుకొని బాధతో తిరిగి వాళ్ళ ఊరికి వచ్చారు.

కాలం గడుస్తుంది. నాని వాళ్ళ ఊరిలో ఉన్న బడిలో చదువుతున్నాడు. ఒక రోజు బడిలో, వాళ్ళ తెలుగు ఉపాధ్యాయురాలు ఒక పాఠం చెప్పింది. ఆ పాఠం నానికి చాల నచ్చుతుంది. అప్పుడు నాని ఆ పాఠం రచించిన రచయిత రాసిన, వేరే రచనలను కూడా నాని చదవడం మొదలు పెడతాడు.

ఆలా చదవగా నానికి ఒక ఆశ కలిగింది. అది ఏంటంటే తను కూడా ఒక రచయితను అయ్యి, అలా రచనలు చేసి, మా నాన్న గారిని వెతికి, మా అమ్మ నీ సంతోషం కలిగిస్తానని అనుకుంటాడు.

తను చదువుకునే అప్పుడు తనకి ఒక పిల్లవాడితో స్నేహం కలుగుతుంది. తనకి కూడా రచయితను అవ్వాలని తన కోరిక.

నాని వల్ల అమ్మ తో ఎక్కడికి వెళ్ళినా, తను ఆ ప్రదేశం గురించి కవితైనా రాసేవాడు లేదా ఏదో ఒక కథ అయినా రాసేవాడు నాని. ఎలా రాసిన కతలు వాళ్ళ ఉపాధ్యాయరాలుకు చూపిస్తే, అందరూ వాసు కథల కన్న ఎక్కువ నాని కథలే ఇష్టపడేవారు. దానివల్ల వాసుకి నాని మీద కోపంగా ఉండేది. కొన్ని సంవత్సరాల తరువాత నాని, వాసు చాల ఎదిగిపోతారు. వాళ్ళు ఇప్పటికీ చాల కథలు రాసారు.

ఒక రోజు పత్రిక ఎడిటర్ కి నేను కథలు మూడు రోజులలో రాసుకు వస్తానని చెప్పి వెళ్ళిపోతాడు నాని. తరువాత వాసు కూడా వచ్చి, నేను కూడ ఒక మూడు రోజులలో రాసుకొని తీసుకు వస్తాను అని చెప్పి వెళ్ళిపోతాడు.

తరువాత నాని నాలుగు కథలు రాస్తాడు. కానీ దానిలో ఒక కథ మాత్రం తను రోజూ పడుకునే పక్క కిందకి ఎగిరిపోతుంది. ఒక రోజు వాసు నాని దగ్గరకివచ్చి , నానితో చాలసేపు గడుపుతాడు. తరువాత నానికి తెలియకుండ తను రాసిన కథలను చదువుతాడు. ఇది వాసుకి తెలియకుండా నాని చూస్తాడు. తరువాత వాసు వా టికంటే బాగ కథలు రాస్తాడు. చివరికి కథలు తీసుకెళ్లి ఇవ్వాల్సిన రోజు వస్తుంది. ఆ రోజు ముందు వాసు తీసుకువెళ్లి తను రాసిన కథలు చూపిస్తాడు. కానీ పత్రిక ఎడిటర్ ఏమటాదంటే, నేను ఇంకొకరి కథలు కూడా చూస్తాను. వాటి కంటే నీ కథలు బాగుంటే, నేను నీ కథలను పేపర్ లో ఇస్తాను. సరేనా అని అంటడు. ఆ సర్ అని అంటాడు వాసు. సమయం అవుతుంది. కానీ నాని రవట్లే. ఇంకా నానికి తను రాసిన నాలుగు కథలలో ఒక కథ కనిపించట్లేదు అని వెతుకుతుంటాడు. చివరికి చేసేధెమి లేక, తను మూడు కథలు మాత్రమే తీసుకొని వెళ్తాడు. అక్కడికి వెళ్లి తరువాత నాని పత్రిక ఎడిటర్ కి తను రాసిన కథలు చూపిస్తాడు. కానీ నాని కథలు కన్న పత్రిక ఎడిటర్ కి వాసు కథలు నచ్చుతాయి. దానితో పత్రిక ఎడిటర్ అంటడు, నాకు వాసు కథలు నచ్చాయి. అందుకే నేను వాసు కథ ను పేపర్ కి ఇస్తాను అని.

కానీ నాని వాళ్ళ ఇంట్లో నాని వాళ్ల అమ్మ కి నాని యొక్క నాలుగవ కథ కనిపిస్తుంది. దానితో వాళ్ళ అమ్మ పరిగెత్తుకుంటూ వచ్చి నాని కీ ఆ కథ ఇస్తుంది. నాని వెంటనే ఆ కథ ని పత్రిక ఎడిటర్ కి చూయించడానికి వెళ్తాడు. అప్పటికీ పత్రిక ఎడిటర్ వాసు కథ నీ ప్రింట్ కు ఇచ్చి, భోజనానికి వెళ్ళిపోతాడు.

పత్రిక ఎడిటర్ భోజనం చేసి వచ్చిన తరువాత, నాని మళ్ళీ కథ తో వచ్చి నా కథ ఒక సారి వినండి ప్లీజ్ అని అంటడు. కానీ ఆ పత్రిక ఎడిటర్ ఏమన్నాడంటే ఈ సారి కూడా, నాకు నీ కథ నచ్చక పోతే మాత్రం నేను వాసు కథ ను పేపర్ లో ఇస్తాను అని అంటాడు. దానికి నాని ఒప్పుకుంటాడు. నాని కథ చెప్తాడు అది పత్రిక ఎడిటర్ కి చాల నచ్చుతుంది. అదే ప్రింట్ చేసి పేపర్ ఇస్తాడు పత్రిక ఎడిటర్. ఆ కథ నీ చదివిన నాని వాళ్ళ నాన్న వెంటనే పత్రిక ఎడిటర్ కి ఫోన్ చేసి నీకు నాని తెలిసిన రచయిత ఎక్కడ ఉంటున్నారు అని అడిగితే తను చెప్తాడు.

వెంటనే నాని వాళ్ళ నాన్న నాని దగ్గరకి వెళ్తాడు. అప్పుడు నాని వాళ్ళ నాన్న రావడం చూసి చాల సంతషపడతాడు. నానిని గుండెలకత్తుకొని నాన్న, కథ రాసి నన్నెక్కడున్నా నీ దగ్గరికి రప్పించావు కొడుకా, అంటూ ఆత్మీయంగా దగ్గరికి తీసుకొని సంతోషపడ్డాడు. అప్పుడు నాని నిజమైన కథలకు జీవం పోయడమంటే ఇదేనేమో అనుకుంటూ నిజాయితీగా కథలు రాస్తుంటాడు. అక్షరాలెప్పుడు గుర్తింపుపొందుతాయి అని సంతోష పడతాడు.


– ముత్యాల రిషిత. 8వ తరగతి
ఇటిక్యాల ఆదర్శ పాఠశాల
జగిత్యాల

## ఫిబ్రవరి 24...గ్రెగేరియన్ కేలండర్ మొదలైన రోజు

ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అనుసరిస్తున్న గ్రెగేరియన్ కేలండర్ ఎప్పుడు రూప కల్పన చేయబడి అమలుకు నోచుకున్నదో తెలుసా? క్రీస్తు శకం 1582 ఫిబ్రవరి 24వ తేదీన. నేపుల్సుకు చెందిన అలోయిసియస్ లిలియస్ అనే వైద్యుడు జూలియన్ కాలెండరుకు చేసిన సవరణల ఫలితమే నూతన గ్రెగేరియన్ కేలండర్. దీన్ని పోప్ గ్రెగొరీ 13 తయారు చేయించి 1582 ఫిబ్రవరి 24 న అమలు పరచాడు. ఆయన పేరు మీదుగా దీనికి గ్రెగోరియన్ కాలెండరు అనే పేరు వచ్చింది. దీనికి సంబంధించిన పూర్వాపరాలు తెలుసుకుందాం.

ప్రపంచంలో వివిధ ప్రాంతాలలో సంవత్సరాది పండగను వివిధ దినాలలో జరుపుకుంటారు. ఇలా జరుపుకోవడానికి కారణం సంవత్సర పరిగణన వేరువేరు మాసాలలో జరగడమే. ప్రపంచంలో అత్యధికులు ఆచరించేది ప్రస్తుత గ్రెగేరియన్ క్యాలెండర్ క్రీ.శ.1582లో రూపొందించినది. జనవరి 1వ తేదీన నూతన సంవత్సర తొలి రోజును పండగలా జరుపుకోవడం నాటికి కొత్త విషయం.

క్రీ.పూ.2000లో వసంత సమరాత్రి సమయాన మార్చి మధ్య కాలంలో మెసపొటేమియాలో నూతన సంవత్సర ఉత్సవాలు తొలి




నాళ్ళలో జరుపుకునే వారు. అలాగే వివిధ ప్రాంతాలలో రుతు సంబంధంగా ప్రాచీనులు విభిన్న రోజులలో సంవత్సరాదిని పాటించేవారు. ఈజిప్టియన్లు, ఫొయెనిషియన్లు, పర్షియన్లు సమరాత్రి ప్రారంభం, గ్రీకులు శీతకాల ఆయనాంత సమయాన జరుపుకునే వారు. పూర్వపు రోమన్లు మార్చి నెల 1వ తేదీని కొత్త సంవత్సర ఆరంభ దినంగా నియమం పెట్టుకున్నారు.

ఆనాటి క్యాలెండర్ మార్చితో ప్రారంభమై 10నెలలతో కూడి ఉండేది. లాటిన్ లో "సెప్టెం" అనగా ఏడు అని, "అక్టో" అనగా ఎనిమిది అని "నొవం" అనగా తొమ్మిది అని, "దశం" అనగా పది అని అర్థం. క్రీ.పూ.153లో ప్రప్రథమంగా జనవరి 1న నూతన సంవత్సర తొలి రోజుగా పరిగణించారు. వాస్తవానికి క్రీ.పూ.700 వరకు జనవరి మాసం ఉనికే లేదు. రోమ్ రెండవ రాజైన నుర్మా పొంటిలియస్ జనవరి, ఫిబ్రవరి మాసాలను జత చేయడం జరిగింది. రోమ్ సామ్రాజ్యంలో పౌర యుద్ధం చోటు చేసుకుని, గణతంత్ర రాజ్యంలో ఇరువురు ఉన్నతాధికారులైన అమాత్యులు కొత్తగా ఎన్నికైన సందర్భాన వారి పదవీ కాలాన్ని ఏడాదిగా నిర్ణయించారు. ఆ సందర్భంగా మార్చి నుండి జన వరికి తొలి రోజును మార్చినా, అది ఖచ్చితంగా పాటించ బడలేదు. అప్పటికీ మార్చి 1ననే కొత్త సంవత్సర వేడుకలు జరిగేవి.

క్రీ.పూ.46లో జూలియస్ సీజర్ ప్రాచీన చాంద్రమా నాధారిత రోమన్ క్యాలెండర్ ను మెరుగు పరిచి, సౌర మాన ఆధారిత నూతన క్యాలెండర్ ను పరిచయం చేయగా, సదరు క్యాలెండర్ జనవరి 1ననే కొత్త సంవత్సర ప్రారంభ దినంగా పరిగణింప చేయగా, అది క్రమేణ నిలకడగా పాటించ బడింది. మధ్య యుగాన ఐరోపాలో నూతర వత్సర సంబరాలు అన్యమత సంబంధమైనవిగా భావించ బడగా, క్రీ.శ.567లో జనవరి 1వ తేదీన నూతన సంవత్సర ప్రారంభ దినాన్ని పాలకులచే రద్దు చేయబడింది. మధ్యయుగ క్రైస్తవులు ఐరోపాలో చాలా వరకు కొత్త సంవత్సర దిన వేడుకలను జీసస్ జన్మదిన సందర్భంగా డిసెంబర్ 25న, మార్చి 1న, మార్చి 25న, ఈస్టర్ సందర్భంగా పాటించేవారు.

నేపుల్సుకు చెందిన అలోయిసియస్ లిలియస్ అనే వైద్యునిచే 1582వ సంవత్సరం ఫిబ్రవరి 24వ తేదీన సంస్కరింపబడి, జూలియన్ కాలెండరుకు పునరుద్ధరింప బడిన గ్రెగేరియన్ క్యాలెండర్ జనవరి 1వ తేదీని నూతన సంవత్సర తొలి రోజుగా ప్రకటింపగా, వెనువెంటనే చాలా వరకు క్యాథలిక్ దేశాలు స్వీకరించాయి. తర్వాత క్రమంగా ప్రొటెస్టెంట్ దేశాలు కూడా స్వీకరించాయి. అయితే 1752 వరకు బ్రిటిషర్లు స్వీకరించలేదు. అప్పటికీ బ్రిటిష్ సామ్రాజ్యం, వారి అమెరికన్ కాలనీలు మార్చి మాసంలోనే నూతన సంవత్స వేడుకలు జరుపుకునే వారు. 1752 తర్వాత బ్రిటిష్ రాచరిక పాలకులు తమ ఆధీనంలోని దేశాలన్నింటిలో జనవరి 1వ తేదీని నూతన సంవత్సర తొలి రోజుగా ఆచరించే చర్యలు గైకొన్నారు.

మొట్టమొదటి సారిగా గ్రెగేరియన్ క్యాలెండర్ కు, జూలియస్ సీజర్ క్యాలెండర్ కు గల రోజుల వ్యత్యాసాన్ని సవరించి, 1582 అక్టోబర్ మాసంలో 5 నుండి 14వ తేదీలను ఇటలీ, పోర్చుగల్, స్పెయిన్, పోలండ్ దేశాలలో లేకుండా చేసి, 4తర్వాత 15ను మార్చడం జరిగింది. 1752 సెప్టెంబరులో 3నుండి 13 తేదీలు తొలగించి, 11రోజులను లేకుండా సరి చేశారు..

జనవరి 7 ఈజిప్టియన్లు, 11న ఓల్డ్ స్కాటిష్, 14న ఈస్టర్న్ ఆర్థడాక్స్, 21న కొరియన్లు, మార్చి 1న రోమన్లు, ఏప్రిల్ 13,14ను (బైసాకి) నానక్ సాహి క్యాలెండర్ ఆధారంగా సిక్కులు, ఉగాదిని తెలుగువారు, ఏప్రిల్ 14ను అగ్నేయాసియా దేశాలు, ఏప్రిల్ మొదటి వారంలో పౌర్ణమిని బౌద్ధులు, మొహర్రం నెల మొదటి రోజు ఇస్లాం, జూన్ 21ని ఏనిషియెంట్ గ్రీక్, జూలై 8ని ఆర్మేనియన్, ఆగస్టు 8ని మళయాళీలు, 23ను జొరాస్ట్రియన్, సెప్టెంబర్ 1ని రష్యన్ ఆర్తడాక్స్ క్రిస్టియన్, 11ను ఇథియోపియన్, అక్టోబర్ 3ను మొరాకో, నవంబర్ లో దీపావళిని జైనులు, డిసెంబర్ లో సిక్కిం న్యూ ఇయర్ డేగా పాటించడం అనవాయితీ.



–ఆర్కె సంగనభట్ల
9440595494

## బాల కతారచయిత ఓట్ర ప్రకాష్‌రావుకు "తెలుగు వెలుగు" పురస్కారం

వయసుతో సంబంధం లేకుండా, పిల్లల ఆరోగ్యం, మానసిక వికాసానికి నిరంతరం కృషి చేస్తున్న గొప్ప మనీషి ఓట్ర ప్రకాష్ రావు కు చెన్నై లోని "తెలుగు వెలుగు" సంస్థ ఈ ఉగాది సందర్భంగా బాల సాహిత్యంలో పురస్కారం ఇచ్చి, సత్కరిస్తుంది. బిహెచ్ ఈ ఎల్ సంస్థలో అధికారిగా పదవి విరమణ చేసిన ప్రకాష్ రావు గత 40 ఏళ్లుగా రచనలు చేస్తున్నారు. మానసిక వికాసానికి, శారీరకా దృఢత్వానికి యోగా ఎంతో ఉపయోగపడుతుందని నమ్మిన ప్రకాష్ రావు, గత 5, 6 సంవత్సరాలుగా తాను స్థిరపడిన, రచనా వ్యాసంగంలో పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా, సమాజం కొరకు రచనలు చేస్తున్న ప్రకాష్ రావు తల్లి తండ్రులు, స్వర్గీయ శ్రీ ఓ.జయరాం, స్వర్గీయశ్రీమతి నాగభూషణి. జీవిత సహచరి విజయ లక్ష్మి తోడ్పాటుతో ఇంత వరకు, వివిధ పత్రికలలో కథలు 348 ప్రచురించారు. అందులో 122 సాధారణ కథలుకాగా, పిల్లల కొరకు ప్రత్యేకంగా 226 కథలు రాశారు. కవితలు–





12, పేరడీగీతాలు–4, బాలల గేయాలు– 6, కార్టూన్లు–2కూడా ప్రచురణ అయ్యాయి. ఇంకా రాస్తున్నారు. అనేక సంస్థలు, పత్రికలు నిర్వహించిన పోటీలలో బహుమతులు, సన్మానాలు, సత్కారాలు అందుకొన్నారు.

కథల పోటీలో బహుమతులు : 1988 న ఆంధ్రప్రభ తెలుగు మినీ కథల పోటీలో మొదటి బహుమతి, తల్లి మనసు, 2015 నందు రాయగడ రచయితల సంఘం కథల పోటీలో కన్సోలేషన్ బహుమతి, కోరిక, 2017, నందు కెనడా తెలుగు తల్లి కథల పోటీలో బహుమతి మా ఊరి జాతర, 2018, నందు కెనడా తెలుగు తల్లి కథల పోటీలో బహుమతి బావిలో కప్ప, 2019, నందు కెనడా తెలుగు తల్లి కథల పోటీలో బహుమతి ఈ జన్మకిది చాలు, 2020 నందు కెనడా తెలుగు తల్లి కథల పోటీలో బహుమతి వెన్నెల వెలుగులు, 2020 విశాఖ సంస్కృతి క.పో. కన్సోలేషన్ బహుమతి పేగుబంధం, 2020 ప్రతిలిపి వారి మాండలిక కథలపోటీలో మొదటి బహుమతి చలపలమ్మ, 2021 సాలూరి సాహితీ వారి మిత్రబృందం క. పో. కన్సోలేషన్ బహుమతి పెద్ద మనసు, 2021, సహరి పత్రిక కథలపోటీలో వెయ్యిరూపాయలు బహుమతి ఉత్తరం, 2021 మన తెలుగు కథలు .కాం special prize Rs% 500/– గంగమ్మ జాతర, 2022 సహరి పత్రిక కథలపోటీలో వెయ్యిరూపాయలు బహుమతి చెట్టు నీడ, 2021 శ్రీ శ్రీ కళావేదిక సంక్రాంతి కథల పోటీలో మొదటి బహుమతి వాట్సప్ వైరల్, 2021 సర్వేపల్లి చారిటబుల్ ట్రస్ట్ (నెల్లూరు) కె పి. ప్రత్యేక బహుమతి మంచి తేలు, 2022 విశాఖ సంస్కృతి పదహారణాల క.పో. 1116 /– రూ బహుమతి ఏకాగ్రత, 2022 హాస్యానందం మినీ క.పో. రూ 1000/– బహుమతి లావొక్కింతయు లేదు,మాధురి అంతర్జాల మాసపత్రిక కథల పోటీలో ప్రత్యేక బహుమతి పెన్సిల్ రాత,

కథలతో పాటు రాసిన హాస్య రచనలు, కావితౌ, పేరడీలు, నానీలు కూడా అప్రజాదరణ పొందాయి. జోకుల పోటీలో 2021 మన తెలుగు కథలు,కాం జోకుల విజేతగా రూ 1116. బహుమతి, 2022 మన తెలుగు కథలు,కాం జోకుల విజేతగా1116 /– రూ బహుమతి. నానీల పోటీలో : సక్కని తవ్వ కవితల పోటీలో కన్సోలేషన్ బహుమతి పొందాయి.

బాలల కథల పోటీలో 2018న వీమ్మశ్రీవం.అఅ చిట్టినీతి క.పో. ఉత్తమ కథ, 2018 న బాలోత్సవంపోటీలో ఏకపాత్ర రచనకి 1,000/– రూ.బహుమతి, 2018న బాలోత్సవంపోటీలో జానపద గేయానికి 1,000/– రూ.బహుమతి, 2020 విశాఖ సంస్కృతి బాలల క.పో. గొప్ప గుణం, 2022 సాహెూ బాలల క. పో. నాలుగవ బహుమతి దొంగ కాకి, 2022 సాహితీ కిరణం బాలల క. పో. ప్రత్యేక బహుమతి రూ.1000. బంగారు తాత, కవితల పోటీలో : 2018, కెనడా తెలుగు తల్లి కవితల పోటీలో బహుమతి మహా వృక్షం, 2021 కెనడా తెలుగు తల్లి కవితల పోటీలో బహుమతి వర్షంకురిసిన వేళ, ఈయన వ్రాసిన నవల" సర్వే జనా సుఖినోభవంతు" – "సహరి"లో సాధారణ ప్రచురణకు స్వీకరించారు. తెలిపారు.

## పాలకుల నిర్లక్ష్యంతో పాతాళానికి పసుపు ధర

మారుతున్న పరిస్థితులలో పసుపు సాగు పెట్టుబడి ప్రతి సంవత్సరం పెరుగుతూ ఇప్పుడు ఎకరానికి లక్షా యాభై వేల రూపాయలు దాటిపోయింది. కానీ ధర మాత్రం పెట్టుబడులు పెరుగుతున్న స్థాయిలో పెరగడం లేదు. ప్రకృతి కూడా పగపట్టడంతో దిగుబడి అమాంతం పడిపోయింది.



పసుపు రైతులకు పంట గిట్టుబాటు కావాలంటే పసుపు బోర్డు ఒక్కటే మార్గం అని తెలంగాణాలో, ముఖ్యంగా నిజామాబాద్‌లో ఎప్పటి నుంచో ఉద్యమాలు నడుస్తున్నాయి. కానీ పసుపు బోర్డు మాత్రం రాలేదు. కాంగ్రెస్ పార్టీ పసుపు రైతుల కోసం పసుపు పరిశోధనా కేంద్రాన్ని కమ్మర్‌పల్లిలో 30 ఎకరాల్లో ఏర్పాటు చేసింది. దీని వల్ల రైతులకు నాణ్యమైన విత్తన రకాలు లభించి పెట్టుబడి తగ్గుతుంది అనుకున్నారు. కానీ వందల రకాలు విత్తనోత్పత్తులు చేస్తున్నాం అని ఆ పరిశోధన కేంద్రం చెప్తున్నదే తప్ప, రైతులకు ఏమి మేలు జరుగుతుందో తెలియడం లేదు. ప్రభుత్వాలు దీన్ని పూర్తి స్థాయిలో రైతులకు ఉపయోగపడే విధంగా నిర్వహించటం లేదు.

దీనితో పాటు పసుపు శుద్ధి కోసమని నిజామాబాద్ జిల్లా వేల్పూరులోను, మోర్తాడ్ మండలం తిమ్మాపూర్‌లోను, అలాగే దార్‌పల్లిలోను అప్పటి కాంగ్రెస్ పార్టీ భూములు కేటాయించింది. కానీ ఈ భూములను వేరే అవసరాలకు వాడుకునే ప్రయత్నం నేడు జరుగుతోంది. అందులో భాగంగానే తిమ్మాపూర్లో పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తున్నది ప్రభుత్వం.

2009లో మార్క్ ఫెడ్ ద్వారా పసుపును కొనుగోలు చేస్తామని నాటి ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి చెప్పడంతో పాటు కొనుగోలు కూడా ప్రారంభించటం వలన మాడల్ ధర రూ.11వేలు వచ్చింది. రోజులు మారాయి, అనేక పంటల సాగు విధానంలో మార్పులు వచ్చాయి. పసుపు సాగులో మాత్రం ఇంకా పూర్తిగా మనుషుల మీదే ఆధారపడి ఉన్నాం. మరోపక్క పెట్టుబడి ఖర్చులు ఊహకందని విధంగా పెరిగాయి. దున్నే ట్రాక్టరు నుంచి వేసే ఎరువుల దాకా ధరలు పెరిగినాయి. పసుపు దబ్బడానికి పైసలు పోయినా సరే అనుకున్నా మనషులు దొరకడం కష్టంగా మారింది. రైతులు కలలో కూడా ఊహించి ఉండరు పసుపు దబ్బడానికి గంటల చొప్పున కూలి ఇవ్వాల్సి వస్తుంది అని.

ఇన్ని రకాలుగా పెట్టుబడులు పెరిగినా, కష్టమైనా నష్టమైనా, రైతులు పసుపు పంటను పండిస్తూనే ఉన్నారు. క్వింటాలుకు పెట్టుబడి రూ.8వేల నుంచి 10 వేలు అవుతున్నది (ఎకరానికి లక్షా యాభై వేల పెట్టుబడి, 20 క్వింటాళ్ల దిగుబడి). ధర చూస్తేనేమో ఇప్పుడు రూ.5500 దాటడం లేదు. ఎందుకు ఇలా జరుగుతుంది? మద్దతు ధర గురించి, పసుపు బోర్డు గురించి ఏదో ఒక పద్ధతిలో రైతులు పోరాటాలు, నిరసనలు చేస్తూనే ఉన్నారు. రాజకీయ పక్షాలు పోరాటాన్ని అవసరానికి వాడుకుంటున్నాయే తప్ప పసుపుకు ధర మాత్రం కల్పించడం లేదు. మద్దతు ధరపై కల్లబొల్లి మాటలతో సరిపుచ్చుతూ రెండు అధికార పార్టీలు పరస్పర నిందలతో రైతులను మోసం చేస్తున్నాయి. బీజేపీ వాళ్ళు బీఆర్ఎస్ మీద, బీఆర్ఎస్ వాళ్లు బీజేపీ మీద ఆరోపణలు చేసుకునేలా ఆ పార్టీల రైతులను ఉసిగొల్పుతున్నారు. రెండు పార్టీల్లో ఉన్న రైతులు పసుపుకు ధర లేక స్వయంగా నష్టపోతున్నప్పటికీ తమ నాయకులను నిలదీయటం లేదు.

ఒక విస్తృతమైన ఆలోచనతో పసుపు బోర్డును ఆర్థిక విశ్లేషకులు ప్రతిపాదించారు. దానిని ఆమోదించకుండా తూతూమంత్రం చర్యలు చేపట్టి, కేంద్రం పసుపు రైతులకు అన్యాయం చేస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఏమీ చేయటం లేదు. ఇప్పటికే తెలంగాణలో పసుపు విస్తీర్ణం తగ్గుతున్నది.

రైతులు పంటలను పండించే విధంగా ప్రోత్సహకాలు కరువయ్యాయి. మంచి ధర ఉంటే రైతులు పండిస్తారు, లేకుంటే మానేస్తారు. అప్పుడు అందరికీ గడ్డు రోజులే. ఈ విషయం తెలంగాణాలో నాయకులకు ఎందుకు అర్థం అయితలేదు?

ఇటీవల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్లలో పసుపు రైతులను ఆదుకోవడానికి ఒక్క పైసా కూడా కేటాయించలేదు. ధరల స్థిరీకరణ నిధి అని చెప్పుకునే ప్రభుత్వాలు ధర లేనప్పుడు ఎందుకు పసుపు రైతుల కోసం ఆ నిధిని ఉపయోగిస్తలేరో సమాధానం చెప్పాలి.

## భూ ఆక్రమణ రుజువు చేయకుంటే చర్యలు

### రేవంత్‌కు సవాల్ విసిరిన ఎమ్మెల్యే రేగా

**భద్రాద్రికొత్తగూడెం,ఫిబ్రవరి23(ప్రజామంటలు):** గిరిజనుడిని అనే అక్కసుతో నన్ను తొలగించిన వీళ్లా... నా గురించి మాట్లాడేది అంటూ.. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిపై ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. 'హాత్ సే హాత్ జోడో' పాదయాత్ర లో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై రేగా కౌంటర్ అటాక్‌కు దిగారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ... 'రేవంత్ రెడ్డి ఖబడ్దార్.. రేగా కాంతారావుతో పెట్టుకోకు' అంటూ హెచ్చరించారు. పినపాకలో కాంగ్రెస్ పార్టీని బతికించినట్లు తెలిపారు. ఇక్కడ బలంగా ఉందంటే



తానే కారణమని చెప్పుకొచ్చారు. డీసీసీ అధ్యక్షునిగా ఎక్కువ కాలం ఉన్నది తానొక్కడినే అని ఆయన తెలిపారు. తెలంగాణా అభివృద్ధి ఫలాలను ప్రజలకు అందించేందుకు... నేను రాజ్యాంగ బద్దంగా బిఆర్ఎస్‌లో విలీనమయ్యాను. ఓటుకు నోటు కేసులో ఉన్న వీళ్లా నాగురించి మాట్లాడేది. నామీద చార్జ్‌షీట్.. నీకు దమ్ముంటే ఎవరైనా రండి.. 300 ఎకరాలు నేను ఆక్రమించినట్టు రుజువు చేయండి.. ముక్కు నేలకు రాస్తా' అంటూ సవాల్ విసిరారు. రేవంత్ వ్యాఖ్యలపై పరువు నష్టం దావా వేస్తానని... అన్ని స్టేషన్లలో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. తనపై చేసిన ఆరోపణలు నిజమని నిరూపిస్తే అసలు పోటీ నుంచే తప్పుకుంటానని రేగా కాంతారావు స్పష్టం చేశారు.

## వీధికుక్క స్వైర విహారం: పదిమందిని కరచి పరార్

**రంగారెడ్డి,ఫిబ్రవరి23(ప్రజామంటలు):** రంగారెడ్డి జిల్లా యాచారం మండల కేంద్రంలో గురువారం ఉదయం ఓ వీధి కుక్క స్వైర విహారం చేసింది. ఏకంగా పది మందిని తీవ్రంగా గాయపరిచింది. మండల కేంద్రంలో సాగర్ రహదారిపై వివిధ పనుల నిమిత్తం మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన ప్రజలు ఎల్లమ్మ గుడి సమీపంలో రోడ్డుపై ఉన్నారు. అకస్మాత్తుగా అనుకోకుండా ఓ పిచ్చి కుక్క దొరికిన వారిని దొరికినట్టు కరుస్తూ పోయింది. పిచ్చికుక్క కాటుకు పదిమంది తీవ్ర గాయాల పాలయ్యారు. వీరందరినీ స్థానికుల సహాయంతో యాచారం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు వారికి ప్రథమ చికిత్సను అందించారు. అనంతరం పిచ్చికుక్క దాడిలో తీవ్రంగా గాయపడిన పలువురిని రెండు 108 అంబులెన్స్ వాహనాలలో నారాయణగూడ దవాఖానాకు తరలించారు. ఎంపీపీ సుకన్య, ఎంపీడీవో విజయలక్ష్మి, ఎంపీఓ ఉమారాణి బాధితులను పరామర్శించి వారిని దవాఖానకు తరలించడంలో సహాయపడ్డారు. గ్రామాలలో వీధి కుక్కలను అరికట్టేందుకు చర్యలు చేపడతామని ఎంపీపీ సుకన్య తెలిపారు.

## దేశానికి ఆదర్శంగా తెలంగాణ వ్యవసాయం

### 40 లక్షల ఎకరాలు పెరిగిన సాగు విస్తీర్ణం

### వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి

**కరీంనగర్,ఫిబ్రవరి23(ప్రజామంటలు):** ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయ రంగంపై తీసుకున్న నిర్ణయాల వల్ల రాష్ట్ర వృద్ధిరేటు గణనీయంగా పెరిగిందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు వ్యవసాయంపై రూ. 3.50 లక్షల కోట్లు ఖర్చు చేశామని, ఈ రంగం అభివృద్ధి చెందిన కారణం గానే రాష్ట్రం అభివృద్ధిని సాధించగలిగిందన్నారు. కేసీఆర్ కంటే భిన్నంగా ఈ దేశంలో ఏ నాయకుడు ఆలోచించలేదని పేర్కొన్నారు. గురువారం కరీంనగర్ పర్యటనలో భాగంగా ఆయన మీడియాతో మాట్లాడారు. 2014 యాసంగిలో కేవలం 28.18 లక్షల ఎకరాల్లో మాత్రమే రాష్ట్రంలో పంటలు సాగు కాగా ఈ యాసంగిలో 68.08 లక్షల ఎకరాల్లో సాగైందని చెప్పారు. అప్పటికి



ఇప్పటికి 40 లక్షలకుపైగా ఎకరాల్లో సాగు విస్తీర్ణం పెరిగిందన్నారు. వ్యవసాయరంగం ఇప్పుడు దేశానికి నమూనాగా మారిందన్నారు. ఇక్కడి పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. వివిధ రాష్ట్రాలు మన పథకాల అమలుపై ఆసక్తి చూపుతున్నాని అన్నారు. కేసీఆర్ పాలసీలకు భిన్నంగా ఏం చేస్తారో చెప్పకుండా కొందరు పాదయాత్రల్లో వ్యక్తిగత దూషణలు చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకించిన వాళ్లకు ఇది అర్థం కాదని, చేతకాని నేతలు సభలు, పాదయాత్రలు చేస్తూ నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. మూడోసారిమళ్లీ ముఖ్యమంత్రిగా కేసీఆరే విజయం సాధిస్తారని ధీమాను వ్యక్తం చేశారు.

## రికార్డు సమయంలో హైలెవెల్ వంతనెల నిర్మాణాలు

### ఇరు గ్రామాల మధ్య రాకపోకలకు సదుపాయం: మంత్రి వేముల

**నిజామాబాద్,ఫిబ్రవరి23(ప్రజామంటలు):** రికార్డు సమయంలో హైలెవెల్ వంతనెల నిర్మాణాలను పూర్తి చేసుకొని, ప్రారంభోత్సవం చేయడం సంతోషంగా ఉందని రాష్ట్ర మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. ఉమ్మడి రాష్ట్ర చరిత్రలో మునుపెన్నడూ లేనివిధంగా బాల్కొండ నియోజకవర్గంలోని వేల్పూర్, మోతె గ్రామాల్లో రికార్డు సమయంలో వంతెన నిర్మించామన్నారు. వేల్పూర్ పెద్దవాగుపై రూ.15 కోట్లతో నూతనంగా నిర్మించిన హై లెవల్ బ్రిడ్జ్‌తో పాటు పాటు, మోతె



కప్పల వాగుపై రూ.12కోట్లతో నూతనంగా నిర్మించిన హై లెవల్ వంతెనలకు మంత్రి ప్రారంభోత్సవం చేశారు. వంతన నిర్మాణాలు అందుబాటులోకి రావ డంతో వేల్పూర్- భీంగల్ మార్గంలో రవాణా సదుపాయం మరింత మెరుగుపడినట్లయ్యింది. ఈ సందర్భంగా మంత్రి వేముల మాట్లాడుతూ కేవలం నాలుగు నెలల వ్యవధిలోనే వంతెన నిర్మాణాలను పూర్తి చేశామన్నారు. ఇంత స్వల్ప వ్యవధిలో బ్రిడ్జిల నిర్మాణాలు పూర్తి చేయవచ్చని ఆచారణాత్మకంగా నిరూపించిన ఆర్అండ్‌బీ అధికారులు, స్థానిక కాంట్రాక్టర్లను మంత్రి అభినందించారు. రికార్డు టైంలో పూర్తయిన వేల్పూర్, మోతే బ్రిడ్జిలు రాష్ట్రానికి మార్గదర్శకంగా నిలువబోతున్నాయని పేర్కొన్నారు. బ్రిడ్జిల నిర్మాణాలకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సందర్భంగా నియోజకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

కార్యక్రమంలో ఆర్అండ్‌బీ ఎస్ఈ రాజేశ్వర్‌రెడ్డి, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉద్యోగాలను ఉద్యమంగా భావించిన న్యాయపతి దంపతులు

### ఫిబ్రవరి 24... రేడియో అన్నయ్య వర్ధంతి

న్యాయపతి రాఘవరావు... ఈ పేరు నేటి తరానికి తెలియక పోవచ్చు. అయితే రేడియో ప్రధాన మనో రంజన సాధనంగా ఉన్న పాతకాలపు రోజుల్లో రేడియో అన్నయ్యగా ఆయన సుపరిచితులు. పిల్లలే సర్వస్వంగా ఎంచి, పిల్లల కోసం అయన ఒక్కరే కాక, సహధర్మచారిణి అయిన కామేశ్వరితో కలిసి ఎన్నో పిల్లల కార్యక్రమాలను నిర్వహించారు. బాలికల శ్రేయస్సు, సాంస్కృతిక వికాసానికి తన జీవితాన్ని అంకితం చేసిన విద్యావేత్త, కళా కోవిదుడు, రచయిత. నాటి రేడియో శ్రోతల హృదయాలలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారు.

పిల్లలారా రారండోయ్...బాల బాలికలు రారండోయ్... బాలల ప్రోగ్రాం విన రారండోయ్... అంటూ ప్రారంభమై, పాటతో మొదలై... 'పోదామా ఇక పోదామా ఇళ్లకు... మన ఇళ్లకు...అనే ముగింపుతో వినిపించే రేడియోలో ప్రసారమయ్యే బాలానందం కార్యక్రమం కోసం పిల్లలే కాదు...పెద్దలు సైతం ఉత్సాహం తో ఎదిరి చూసే వారు. ప్రోగ్రాం ప్రారంభం అయిందంటే శ్రద్ధగా రెడియోలకే అతుక్కు పోయే వారు.

న్యాయపతి రాఘవరావు (ఏప్రిల్ 13, 1905 – ఫిబ్రవరి 24, 1984) రేడియో అన్నయ్యగా ప్రసిద్ధుడు, ఆంధ్ర బాలానంద సంఘం సంస్థాపకుడు, బాలసాహిత్యవేత్త, బాలబాలికల శ్రేయస్సు, సాంస్కృతిక వికాసానికి తన జీవితాన్ని అంకితం చేసిన విద్యావేత్త, కళాకోవిదుడు, రచయిత. పిల్లల కోసం ఎవరూ, ఏ సంస్థా , ఏ ప్రభుత్వమూ చేయనంత కృషి సలిపారు రాఘవ రావు.

1905వ సంవత్సరం ఏప్రిల్ 13 న ఒరిస్సాలోని బరంపురం లో అయన జన్మించారు. తండ్రి న్యాయపతి రామానుజస్వామి ప్రముఖ న్యాయవాది. పాఠశాల చదువు అనంతరం విజయనగరం లోని మహారాజ కళాశాల లో డిగ్రీ పూర్తి చేసారు. 1934 లో కామేశ్వరితో పెళ్ళయింది. "రేడియో అక్కయ్య"గా పేరుగాంచిన న్యాయపతి కామేశ్వరి ఆమే. రాఘవరావుకు బాల్యం నుంచి పిల్లలంటే ప్రాణం. వారికి కథలు చెప్పటమన్నా, నటించి చూపటమన్నా మహా ఇష్టం. పాఠశాలలో వక్తృత్వ పోటీల్లో కథలు చెప్పే పోటీల్లో ప్రథమ బహుమతులన్నీ ఆయనకే సొంతం, సొత్తు అయ్యేవి.

డిగ్రీ అయ్యాక, మద్రాసు లో "ది హిందూ" పత్రికలో విలేఖరిగా జీవితం ప్రారంభించి, పది సంవత్సరాల తరువాత, దానికి రాజీనామా చేసి , ఆకాశవాణి లో కాంట్రాక్టు పద్ధతిపై చేరాడు. ఆ రోజుల్లో బీ.బీ.సీ లోని పిల్ల కార్యక్రామాల తరహాలో మన దేశంలో కూడ రేడియో చిన్న పిల్లల కొరకు రేడియో ప్రసారలను చేపట్టాలని అప్పటి ప్రభుత్వం జాతీయ స్థాయిలో ఒక నిర్ణయం తీసుకుంది. మద్రాసు రేడియోలో పిల్లల కార్య క్రమాలను దుర్గాబాయి దేశముఖ్ నిర్వహించే వారు. 1933 లో రాఘవ రావు, కామేశ్వరి జంటకు ఆ అవకాశం వరించింది. అక్కడ చేరిన తరువాత చిన్నపిల్లల కార్యక్రమాలను ప్రతి వారం నిర్వహించే పద్ధతిని ప్రవేశ పెట్టారు.

ఈ కార్యక్రమం నిర్వహిస్తూ క్రమంగా రాఘవరావు "రేడియో అన్నయ్య" గా పేరొందారు. ప్రతి ఆదివారం "ఆటవిడుపు" అనే కార్యక్రమం ప్రారంభించి, తెలుగు బాల బాలికలను... రారండోయ్ రారండోయ్........ పిల్లల్లారా రారండోయ్ అంటూ పిలుపు నిచ్చారు. ఆయనకు చేదోడు వాదోడుగా ఆయన శ్రీమతి న్యాయపతి కామేశ్వరి అండగా నిలిచి ఆ కార్యక్రమాలను విజయవంతం చేసి



"రేడియో అక్కయ్య"గా పేరొందారు. రేడియోలో పనిని వారు ఉద్యోగంగా కాకుండా ఒక ఉద్యమంగా భావించారు.

ఆటవిడుపు కార్యక్రమానికి శ్రోతల సంఖ్య విపరీతంగా పెరిగి పోయింది. దాంతోపాటే ఆ కార్యక్రమంలో పాల్గొనే పిల్లల సంఖ్యకూడా ఎక్కువ కావటంతో పది సంవత్సరాల లోపు పిల్లలకు శనివారం బాలానందం అనీ, పది సంవత్సరాలు పైబడిన వారికి ఇతర కార్యక్రమం పెట్టి బాలబాలికల సృజనాత్మక శక్తిని పెంపొందించే ప్రయత్నంలో రేడియో అన్నయ్య ఎంతో కృషి చేశారు. వారిని ఒడిలో కూర్చో పెట్టుకుని లాలించి, ముద్దాడి, ముద్దు ముద్దు పాటలు పాడిస్తూ, వారి పాట కనుగుణంగా నోటితో రకరకాల ధ్వనులను చేస్తూ మధ్య మధ్యలో అగ్గిపెట్టితో చిత్రవిచిత్ర ధ్వనులు చేస్తూ ఆ కార్యక్రమం వింటున్న వారికి గిలిగింతలు పెట్టే వారు. వాస్తవానికి ఆ కార్యక్రమం కోసం పిల్లలకన్నా పెద్దలే ఆతృతగా వేచి చూసేవారన్నది వాస్తవం.

రేడియో అన్నయ్య సృష్టించిన పాత్రల్లో "మొద్దబ్బాయి, పొట్టిబావ, చిట్టిమరదలు, దొడ్డమ్మ" శ్రోతలను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆయన "బూరెల మూకుడు, కొంటె కిష్టయ్య, పిల్లలకే స్వరాజ్యం వస్తే, చీమ కథ, ఏనుగొచ్చిందేనుగు, బడి గంట, మడతకుర్చీ, రాము సోమూ, పిల్లల దొంగ" ఇంకా అనేక హాస్య నాటికలు, గమ్మత్తు నాటికలు, చిట్టి నాటికలు దాదాపు పన్నెండు వందలకు పైగా రచించి వాటిని పిల్లలతో వేయించారు. దాదాపు పది చలన చిత్రాలలో కూడా పిల్లలచే వేషం వేయించారు. అనేక గ్రామఫోను రికార్డులు ఇచ్చి పిల్లల బంగారు భవిష్యత్తుకు ఎవరూ, ఏ సంస్థా , ఏ ప్రభుత్వమూ చేయనంత కృషి సలిపారు. 1940లో మద్రాసులో ఆంధ్ర బాలానంద సంఘం స్థాపించారు.

రేడియో కార్యక్రమాల అనంతరం అన్నయ్య చేపట్టిన మరో బృహత్కార్యం బాలల కోసం "బాల" పత్రిక ను ప్రచురించడం. అంతవరకూ పిల్లల కంటూ ఒక పత్రిక లేదు. "బాలకేసరి" అనే పత్రిక కొంతకాలం వచ్చినా అది వెంటనే ఆగిపోయింది. రేడియో అన్నయ్య పిల్లల పత్రిక అవసరం గుర్తించి 1945లో బాల పత్రిక స్థాపించి బాల సాహిత్యంలో అనేక ప్రయోగాలు చేశారు. అది అపారమైన ప్రభావాన్ని చూపింది.

రేడియో అన్నయ్య స్థాపించిన "ఆంధ్ర బాలానంద సంఘం" విజయభేరి మ్రోగించింది. 1956లో హైదరాబాదు లో బ్రాంచి కూడా వెలిసింది. అనంతరం ఈ విజయం గ్రహించి బాలబాలికల పత్రికల సంఘాల అవశ్యకతను గుర్తించి అనేక బాలానంద సంఘాలు ఏర్పడ్డాయి. బాలపత్రికలు ఎన్నో వెలిశాయి. జవహర్ బాలభవన్ (1966), ఆంధ్రప్రదేశ్ బాలల అకాడమీ (1976) స్థాపనకు ఆయన విశేషమైన కృషి చేశారు. ఆ సంఘంలో అనేక చక్కని కార్యక్రమాలు ఇప్పటికీ జరుగుతున్నాయి. సంగీతం , నాట్యం, నాటకం, మేజిక్. హిప్నాటిజం రంగాల్లో కూడా శిక్షణనిస్తూ అదొక బాలల దైవ మందిరంగా అలరారుతోంది.

బాలబాలికల ప్రగతికై పాటుబడిన న్యాయపతి రాఘవరావుకు సంతానంలేదు. రేడియో అన్నయ్య , అక్కయ్యల కున్న లక్షల ఆస్తిని ఆంధ్ర బాలబాలికలకే ధారాదత్తం చేసిన త్యాగ ధనులు. బాలబాలికల ఆటపాటలకు, వారిలో నిక్షిప్తమై ఉన్న సహజమైన కళాకౌశలానికి ప్రోత్సాహం అందించే వేదిక కోసం ప్రభుత్వంచే బాలల అకాడమీ స్థాపింప చేసి, ఆయన ఆశయాన్ని సాకారం రేడియో అన్నయ్య ధన్యులు. బాలానందం రేడియో అన్నయ్య 1984 ఫిబ్రవరి 24న పరమపదించారు. రేడియో అన్నయ్య శత జయంతి సందర్భంగా తపాలా శాఖా ఒక ప్రత్యేక కవరు విడుదల చేసింది.



-ఆర్కె సంగనభట్ల
9440595494

## జగిత్యాల భారాసలో ఇది ముగింపా..!? లేక.. మొదలైన తిరుగుబాటా?

(మొదటి పేజీ తరువాయి)

చేయడం ఆమె రాజకీయ జీవితానికి మరో మలుపా, లేక ఇంతటితో ఆమె రాజకీయ జీవితానికి చరమాంకంగా చెప్పు కోవాలా అని రాజకీయ విశ్లేషకులు సంశయంలో పడ్డారు. స్థానిక రాజకీయాలను అవగాహన చేసుకొన్న వారంతా ఆమె రాజకీయ భవిష్యత్ ఇప్పుడు త్రిశంకు స్వర్గం లా మారిందని, బలమైన పద్మాశాలి వర్గానికి చెందిన శ్రావణి కుటుంబం లో రాజకీయ నేపథ్యం ఉన్న వారు ఉన్నా, ఆమె కొంత ముందుగానే వసంతం వచ్చిందని భావించి ముందడుగు వేసిందనే ప్రచారం కూడా జరుగుతుంది. రాబోయే ఎన్నికల్లో బిజేపి అభ్యర్థిగా ఎమ్మెల్యే పదవికై పోటీచేయాలనే ఆరోపణలను భారాస నాయకులు గత సంవసరకాలంగా చేస్తున్నా, ఆమె ఇంతవరకు ఎలాంటి సూచనలు అందించడం లేదు. ఆమె రాజీనామా చేసిన కొద్ది రోజుల్లో బిజేపి నాయకులు, స్థానిక ఎంపీ ధర్మపురి అరవింద్, బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ లు ఆమె ఇంటికి వెళ్ళి తమ సానుభూతి తెలుపుతూ, మహిళా నాయకురాలిపట్ల స్థానిక భారాస నాయకులు వ్యవహరించినట్లు ఆరోపించారు. అలాగే జాతీయ పద్మశాలి ఐక్యవేదిక తరఫున జగిత్యాలలో ర్యాలీ, బహిరంగ సభ కూడా నిర్వహించారు. సాధారణ ఎన్నికలు మరో 8 నెలలో జరగనున్న నేపథ్యంలో బోగ శ్రావణి ఏ పార్టీలో చేరుతారన్న ప్రశ్న అందరి మదిలో మెదులుతుంది. జాతీయ పార్టీల స్థానిక రాజకీయ పరిస్థితులు అవగాహన చేసుకొన్న వారికి మాత్రం బోగ శ్రావణి ఏ పార్టీలో చేరినా పోయిఓర్తి న్యాయం జరగకపోవచ్చునని అనుకొంటున్నారు. కాంగ్రెస్ లో తలపండిన నాయకుడు జీవన్ రెడ్డి మళ్ళీ సాధారణ ఎన్నికల్లోసి పోటీ చేస్తానని ప్రకటించారు. అంటే, ఆ పార్టీలో ఖాళీ లేనట్లే. ఒక వేళ కాంగ్రెస్ అభ్యర్థిగా జీవన్ రెడ్డి పోటీ చేయకున్నా, ఆయన ఎంపీ పదవికి పోటీ చేయాలనుకొన్నా, కనగ్రెస్ లో పదుల సంఖ్యలో రెండవ తరం నాయకులు టిక్కట్టుకై ఎదిరిచూస్తున్నారు. అందులో ఇద్దరు మాజీ చైర్మన్లు, ఒక జెడ్పీటీసీ ఉన్నారు. వీరు కాకుండా ఒక ఎస్సీ నాయకుడు కూడా టిక్కట్టు ఆశిస్తున్నారు. ఇందులో ఇద్దరు మహిళలు కావడం విశేషం.

ఇక బిజేపి లో ఇప్పటికే పదుల సంఖ్యలో నాయకులు టిక్కట్టు ఆశిస్తూ, ఎదిరి చూస్తున్నారు. ఇటీవల చేరిన నాయకులు కూడా తమ భవిష్యత్ ఏమిటనే సందేహంలో ఉన్నారు. ఎందుకంటే, బిజేపిలో టిక్కట్ల విషయంలో ఎవరు కూడా, ఎవరికి హామీ ఇచ్చే పరిస్థితిలో లేరు. అది ఆపార్టీ స్వభావం కాదని చెపుతున్నారు. ఎలాంటి హామీ లేకుండా, సామాన్య కార్యకర్తగా చేరి, ఆ పార్టీలో ఏమి సాధిస్తారనే ప్రశ్న కూడా ఆమె వర్గంలో ఉంది. ఒకవేళ తప్పనిసరి పరిస్థితిలో బిజేపిలో చేరినా, మహిళా అనే ప్రత్యేక పరిస్థితులలో, ఆమెకు పార్టీ టిక్కట్టు ఇచ్చినా, ఇప్పటికే పోటీలో ఉన్న నాలుగైదు బిజేపి వర్గాలు ఎంతవరకు ఆమెకు సహకరిస్తాయనే విషయంలో స్పష్టత లేదు.


బిఎస్‌పి రాష్ట్ర నాయకులు ఆమెను సంప్రదించినా ఆమె అంతగా ఆవైపు చూడడం లేదని, ఇక్కడి రాజకీయ పరిస్థితులు బిఎస్‌పి రాజకీయాలకు అంతగా అనుకూలం కావనే విషయాన్ని ఆమె గ్రహించారని చెప్పుకొంటున్నారు. నాలుగు పార్టీల కూడలిలో వొంటరిగా మిగిలిపోయిన బోగ శ్రావణి, రాబోయే రోజులలో ఫీనిక్స్ పక్షిలా మళ్ళీ శూన్యం నుండి తన రాజకీయ భవిష్యత్ ను నిర్మించుకోగలుగుతారా లేక గతాన్ని తలచుకొంటూ, చరిత్రలో మిగిలిపోతారనే అంశం ఆమె వివేకవంతమైన నిర్ణయమే నిర్ణయిస్తుంది.

## బాధాతప్త హృదయంతో పార్టీని వీడుతున్న..

### ఎమ్మెల్యే స్వార్థ పూరిత కుట్రకు బలయ్యాను

### బిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, కౌన్సిలర్ పదవికి బోగ శ్రావణి రాజీనామా.

**జగిత్యాల ఫిబ్రవరి 23 (ప్రజా మంటలు):** బాధాతప్త హృదయం తోనే తాను బిఆర్ఎస్ పార్టీని వీడవలసి వస్తుందని మాజీ మున్సిపల్ చైర్పర్సన్ బోగ శ్రావని తెలిపారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పై తీవ్ర ఆరోపణలు చేసి గత నెల 25న మున్సిపల్ చైర్ పర్సన్ పదవికి రాజీనామా చేసిన డాక్టర్ బోగ శ్రావని గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, 37 వ వార్డు కౌన్సిలర్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. మున్సిపల్ చైర్ పర్సన్ పదవికి రాజీనామా చేసిన తనకు ప్రజల నుండి, వివిధ సంఘాల నుండి ఎంతో మద్దతు, భరోసా లభించిందన్నారు.



పక్క రాష్ట్రాల నుండే కాకుండా, విదేశాల నుండి కూడా ఎంతో మంది ఎన్నారైలు తనకు నైతికంగా మద్దతు ఇచ్చారని, వారందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్సీ కవిత ఆహ్వానం మేరకు తాము బిఆర్ఎస్ పార్టీలో చేరామని, కెసిఆర్, కేటీఆర్ ల ఆశీర్వాదంతో జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ గా బాధ్యతలు నిర్వహిస్తూ, కష్టపడి పని చేసి ప్రజల అభిమానాన్ని, సంపాదించానన్నారు. మూడు సంవత్సరాల పాటు జగిత్యాల పట్టణ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేశానని శ్రావణి తెలిపారు. పార్టీని నమ్ముకుని క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశామన్నారు. పార్టీ ఆదేశాల మేరకు పలు ఉప ఎన్నికల్లో ప్రచారం నిర్వహించామని తెలిపారు.

స్థానిక ఎమ్మెల్యే స్వార్థపూరిత కుట్రకు ఒక బీసీ బిడ్డ, బహుజన మహిళ బలైపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పదవుల కన్నా ఆత్మాభిమానమే ముఖ్యమని భావించి తాను మున్సిపల్ చైర్ పర్సన్ పదవికి రాజీనామా చేశానే తప్పా పార్టీకి రాజీనామా చేయలేదన్నారు. అయితే తాను నమ్మిన పార్టీ నుండి తనకు ఎలాంటి ఓదార్పు గాని, భరోసాగాని లభించలేదనే ఆవేదనతో తాను బాధాతప్త హృదయంతో పార్టీకి రాజీనామా చేస్తున్నానని తెలిపారు.

**బి ఫామ్‌తోనే గెలవలేదు?**

తాను బీఫామ్ ఇవ్వడం వల్లే మున్సిపల్ చైర్ పర్సన్ అయ్యిందంటూ ఎమ్మెల్యే మాట్లాడడాన్ని భోగ శ్రావణి తప్పు పట్టారు. బి ఫామ్ ఇచ్చిన అందరూ గెలవలేదనే విషయం ఆయన గ్రహించాలని చురకాలంటించారు. తాను ప్రజల ఆశీర్వాదంతో మాత్రమే మున్సిపల్ చైర్పర్సన్ అయ్యానని తెలిపారు. పార్టీ ద్వారా సంక్రమించిన 37 వ వార్డు కౌన్సిలర్ పదవి తోపాటు బిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి తాను రాజీనామా చేస్తున్నానని తెలిపారు.

పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసే వారిని, పార్టీలో ఉన్న కవితక్క మనుషులను కుట్రపూరితంగా పార్టీకి దూరం చేయాలని అనుకుంటున్న ఎమ్మెల్యే విజయం సాధించారని, అనుకున్నది సాధించిన ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు అని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవితక్కలపై తనకు అభిమానం ఎప్పటికీ ఉంటుందని తెలిపారు. ఇంతకాలం తనకు సహకరించిన మంత్రి కొప్పుల ఈశ్వర్, జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావు, ఎమ్మెల్సీ %ూ%.రమణ గారికి, కౌన్సెలర్ల కి, పార్టీ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. కౌన్సిలర్ పదవికి అర్ధాంతరంగా రాజీనామా చేయడం పట్ల 37 వ వార్డు ప్రజలు తనను క్షమించాలని... మీ బిడ్డ అణిచివేతకు గురై ఆత్మాభిమానంతో రాజీనామా చేసిందే తప్పా.... ఎప్పటికి ప్రజల వెంటే తాను ఉంటానని ప్రజా సమస్యల కోసం ముందుండి పోరాడతానని భోగ శ్రావణి తెలిపారు.

చైర్పర్సన్ పదవికి రాజీనామా చేసిన అనంతరం ఎమ్మెల్యే అనుచరుల నుండి తనకు బెదిరింపు కాల్స్ మెసేజ్ లు వస్తున్నాయని, తన మద్దతుదారులను కూడా బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తనను తన కుటుంబాన్ని అవమానపరిచే విధంగా ఫోటోలు మార్ఫింగ్ చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్నారని, ఇలాంటి చర్యలు మంచివి కావని తెలిపారు. ఎమ్మెల్యే వల్ల వేధింపులకు గురైంది తాను మాత్రమే కాదని తనతో పాటు ఇంకా ఎంతో మంది ప్రజాప్రతినిధులు వేధింపులకు గురవుతూ పార్టీలోనే ఉన్నారని, కనీసం వారికైనా తగిన భరోసా కల్పించాలని పార్టీ అధినాయకత్వానికి భోగ శ్రావణి విజ్ఞప్తి చేశారు.

## ర్యాగింగ్ జరగలేదని ఎలా చెబుతారు?

### వైద్య విద్యార్థిని ప్రీతి తండ్రి ఆవేదన

**హైదరాబాద్,ఫిబ్రవరి23(ప్రజామంటలు):** తనకూతరు ర్యాగింగ్ భూతం వల్లనే ఈ స్థితికి వచ్చిందని వైద్య విద్యార్థిని ప్రీతి తండ్రి అన్నారు. వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజీ వైద్య విద్యార్థిని ప్రీతి ఆరోగ్య పరిస్థితి ఇంకా విషమంగానే ఉంది. ప్రస్తుతం నిమ్స్‌లో చికిత్స పొందుతున్న ప్రీతి



ఆరోగ్య పరిస్థితి గురించి.. డీఎంఈ రమేష్ రెడ్డి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటనపై ఎంక్వైరీ చేసి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని రమేష్ రెడ్డి చెప్పారు. ర్యాగింగ్ కాదు.. వేధింపు ఆరోపణలపై విచారణ జరుగు తోందన్నారు. మామూలుగా జూనియర్‌తో సీరియర్ ఎలా చెబుతారో ఇక్కడ కూడా అదే జరిగిందని ఆయన చెప్పారు. అయితే.. సీనియర్ కొంచెం హార్ష్‌గా ప్రవర్తించినట్లు తెలుస్తోందని రమేష్ రెడ్డి అన్నారు. డీఎంఈ వ్యాఖ్యలపై ప్రీతి తండ్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ర్యాగింగ్ జరగలేదని డీఎంఈ చెప్పడం తప్పని ఆయన అన్నారు. తనను ర్యాగింగ్ చేస్తున్నారని ప్రీతి ఏడుస్తూ తమకు చెప్పడంతోనే పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. ప్రీతి మొబైల్ చెక్ చేస్తే అన్ని విషయాలు బయటికి వస్తాయని చెప్పారు. కేసును పక్కదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన చెందారు. ఇప్పటికే ప్రీతి మొబైల్?లో డేటా అంతే డిలీట్ చేసి ఉంటారని ఆమె తండ్రి నరేందర్ అన్నారు. మరోవైపు ప్రీతి సెల్ ఫోన్ ను సీజ్ చేశామని పోలీసులు చెబుతున్నారని నరేందర్ ఆరోపించారు.

## సామాన్యుడి సంక్షేమానికి కెసిఆర్ పెద్దపీట

### వ్యవసాయరంగంలో తిరుగులేని ఆధిక్యం

### మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి వెల్లడి

**నిజామాబాద్,ఫిబ్రవరి23:** సీఎం కేసీఆర్ పాలనలో వ్యవసాయం బాగుపడిందని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. మల్లన్న సాగర్ సాకారంతో కాళేశ్వరం కల పూర్తిగా సాకారం అయ్యిందన్నారు. తెలంగాణను కోటిఎకరాల మాగాణిగా తీర్చిదిద్దాలని సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని, సీఎం అద్భుత పాలనతో దేశానికే రోల్ మోడల్‌గా నిలిచారన్నారు. విపక్షాలు విమర్శలు మాని,మల్లన్న సాగర్‌ను, కొండపోచమ్మ సాగర్‌ను చూస్తే నీటి రాక ఎలా ఉందో తెలుస్తుందన్నారు. ప్రాజెక్టులకు నిధులతో సమస్యలు పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. కాగితం పులులు, సోషల్‌మీడియాలో దుష్ప్రచారంతో పబ్బం గడుపుతున్న ప్రతిపక్షాలకు మల్లన్న సాగర్ చెంపపెట్టుగా మారిందన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల కోసమే ఆలోచించే ప్రభుత్వమని రుజువైందని తెలిపారు. అనేక సంక్షేమకార్యక్రమాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని అన్నారు. టీఎస్ఐపాస్ ద్వారా ఐటీ రంగంలో మెరుగైన ప్రగతిని సాధించుకున్నామని తెలిపారు. హైదరాబాద్‌ను దేశంలోనే సురక్షితమైన నగరంగా తీర్చిదిద్దామన్నారు. విమర్శలు చేస్తున్న బిజెపి నేతలు కేంద్రం ఏం చేసిందో చెప్పాలన్నారు. పెట్రో దరలు పెంచడం తప్పు చేసిందేమీ లేదన్నారు. పేదల సంక్షేమం కోసం ప్రతి ఏటా రూ. 40వేల కోట్లు కేటాయింపులు చేసినట్లు తెలిపారు. వృద్ధాప్య పెన్షన్ అర్హత 65 ఏళ్ల నుంచి 57 ఏళ్లకు తగ్గింపు చేయడం జరిగిందని, ఒంటరి మహిళలు, దివ్యాంగుల, వితంతువుల పెన్షన్లు రెట్టింపు చేశామన్నారు. రైతులకు ఏడాదికి రూ. పదివేల పంట పెట్టుబడి ఇస్తున్నామని, అభివృద్ధి సంక్షేమంలో రాష్ట్రం అగ్రస్థానంలో ఉందన్నారు. కుల, మతాలతో సంబంధం లేకుండా డబుల్‌బెడ్ రూం ఇండ్లు ఇస్తున్న ప్రభుత్వం తెరాసేనని మంత్రి అన్నారు. రైతుల అభివృద్ధి కోసం రూ. 50 వేల కోట్లకు పైగా కేటాయించడం గొప్ప విషయమని, తద్వారా రైతుల ఆత్మహత్యలు, ఆకలి చావులు నిర్మూలించగలిగామని అన్నారు. వ్యవసా యాన్ని పండగలా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని, తెలంగాణ ఏర్పడితే కరెంట్ ఉండదని సమైక్య పాలకులు భయపెట్టారని, సీఎం కేసీఆర్ కృషితో 24 గంటల నిరంతర నాణ్యమైన కరెంట్ అందివ్వగలుగుతున్నా మని అన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామిని నెరవేర్చినట్లు ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు జిల్లాల విభజన, మండలాల ఏర్పాటు చేయలేక అభివృద్ధి కుంటపడిందని అన్నారు. చిన్న మండలాలు, జిల్లాల ఏర్పాటుతో అభివృద్ధి ఫలాలు ప్రతిఒక్కరికి అందుతాయనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ జిల్లాలను, మండలాలను ఏర్పాటు చేశారన్నారు. ఇలా అన్ని రంగాల్లో కేసీఆర్ తన అద్భుతమైన ఆలోచనతో, అన్ని వర్గాల ప్రజలు బాగు పడాలనే దృకత్వంతో ముందుకెళ్తున్నారని మంత్రి వేముల అన్నారు.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కంటి వెలుగు కార్యక్రమాన్ని మల్లాపూర్ మండలం ఓబులాపూర్ గ్రామంలో ప్రారంభించిన గ్రామ సర్పంచ్ అలిశెట్టి రవి మరియు వార్డ్ సభ్యులు, డాక్టర్స్.

## ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరం

**జగిత్యాల ఫిబ్రవరి 23 (ప్రజామంటలు):** పోచమ్మ వాడ మున్నూరు కాపు యువజన సంఘం మరియు లయన్స్ క్లబ్ జగిత్యాల జిల్లా సహకారంతో నిర్వహించిన ఉచిత




నేత్ర వైద్య చికిత్స శిబిరం స్థానిక పోచమ్మ దేవాలయం వద్ద నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 150 మంది కంటి పరీక్షలు చేయించుకోగా 40 మంది శస్త్ర చికిత్స నిమిత్తం రేకుర్తి లయన్స్ క్లబ్ హాస్పిటల్ కు పంపించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా అధ్యక్షులు తాటిపాముల సురేష్, కోశాధికారి గుండేటి గంగాధర్, లయన్స్ క్లబ్ సభ్యులు మున్నూరు కాపు సంఘ నాయకులు వొద్నాల రాజశేఖర్, లయన్స్ క్లబ్ సభ్యులు తాటిపాముల వినోద్ మ్యనపురి శ్రీనివాస్, శ్రీరాముల సుదర్శన్ చిలుక రాజన్న వి శంకర్, కన్నవేణి మల్లారెడ్డి, దోపాటి దేవదాస్, పోచమ్మ వాడ మున్నూరు కాపు సంఘ నాయకులు జంగిలి రవికుమార్, కొక్కు రవి, మాసం చిన్న రమేష్, పిట్ట రాజన్న, కొక్కు రాములు, రమేష్, పుప్పాల రెడ్డి, ఉద్నాల మహేష్, కొక్కు లక్ష్మణ్, కొక్కు గంగాధర్, జంగిలి రాజమౌళి, జంగిలి ధర్మేందర్, జంగిలి ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగలను మోసం చేస్తున్న బీజేపీ

**వేలేరు ఫిబ్రవరి 23 (ప్రజామంటలు):** ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించకుండా మాదిగలను బీజేపీ మోసం చేస్తుందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జన్ను దినేష్ మాదిగ, హన్మకొండ జిల్లా కన్వీనర్ గద్దల సుకుమార్ మాదిగ విమర్శించారు.



గురువారం వేలేరు అంబేద్కర్ సెంటర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించకుండా మోసం చేస్తున్న బీజేపీ ప్రభుత్వ వైఖరికి నిరసనగా వచ్చే మార్చి 15న రాష్ట్ర రాజధాని దిగ్బంధం చేయడానికి మాదిగల సంగ్రామ పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి విస్మరించిందని అన్నారు. కార్యక్రమంలో ఎంఎస్పీ హనుమకొండ జిల్లా ఇంఛార్జి మంద రాజు మాదిగ, జిల్లా కోకన్వీనర్ గంగారావు శ్రీనివాస్ మాదిగ, రామంచ యేసు, కనకం రాజయ్య, పెరుమయ్య తదితరులు పాల్గొన్నారు.

## రెయిన్ బో యూత్ అసోసియేషన్ సహాయం

**తరిగొప్పుల ఫిబ్రవరి 23 (ప్రజామంటలు):** మండలంలోని అక్కరాజుపల్లి గ్రామానికి చెందిన భోంత వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు. వారి



కుటుంబాన్ని పరామర్శించి రెయిన్బో యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 25 కేజీల బియ్యం, వంట సామాగ్రి నిత్యావసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు అంకం రాజు యూత్ ఉపాధ్యక్షుడు భోగం అనూప్, వర్కింగ్ ప్రెసిడెంట్ జొన్నగోని రవీందర్, యూత్ సభ్యులు అక్తర్ పాల్గొన్నారు.

## భోలక్ పూర్ లో కోహెన్స్ లైఫ్ సైన్సెస్ ఉచిత వైద్య శిభిరం

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 23 (ప్రజామంటలు):** కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి (సీ.ఎస్.ఆర్ ) కింద కోహెన్స్ లైఫ్ సైన్సెస్ సహకారంతో నిర్మాణ్ ఆర్గనైజేషన్ ఈనెల 26 ఆదివారం భోలక్ పూర్ రంగనగర్ లోని గంగపుత్ర సంఘంలో ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహిస్తున్నారు. ఉదయం 9.30 నుంచి సాయంత్రం 3.30 వరకు కొనసాగే ఉచిత వైద్య శిభిరంలో జనరల్ పిజిషియన్, స్త్రీ, ప్రసూతి వైద్య నిపుణులు, పిల్లలు, ఎముకల, మానసిక రోగ, దంతవైద్యం, జనరల్ సర్జరీ, కంటి పరీక్షల వైద్య నిపుణులు వైద్య పరీక్షలు చేసి మందులను అందచేయనున్నారు. భోలక్ పూర్, ముషీరాబాద్, రంగనగర్ ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

# రుద్రమదేవి విస్నూరు శాసనము

◆ చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్ రెడ్డి



**జనగామ ఫిబ్రవరి 23 (ప్రజామంటలు):** జనగామ జిల్లాలోని పాలకుర్తి మండలం విస్నూరు గ్రామము కలదు. గ్రామమునకు వెలపల సత్యనారాయణస్వామి ఆలయంలో ఒక శిలా శాసనం ఉందని చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్ రెడ్డి తెలిపారు. గురువారం జనగామలో పలు విషయాలను ఆయన వెల్లడించారు. ఈ శాసనము డా. వేలటూరి వేంకట రమణయ్య వరంగల్లు జిల్లా శాసన సంపుటి ప్రకటించునాటికి లభ్యము కానందున శాసన వివరాలు అందుబాటులో లేవు. చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్ రెడ్డి శాసనము అచ్చు తీసి కేంద్ర పురావస్తు శాఖ కు పంపగా వివరాలు తెలిసాయి. ఎం. కొమురయ్య, పి.వి. పరబ్రహ్మ శాస్త్రి సహాయంతో విస్నూరు శాసనంను గతంలోనే ప్రకటించినట్లు తెలిసింది.

### విస్నూరు శాసనం:

సామాన్య సంవత్సరం 1280 అక్టోబర్ 11 శుక్రవారం శాసనం వేశారు. ఈ శాసనము సుమారు 5 అడుగుల ఎత్తు, 11 అడుగుల వెడెల్పు గల శిలాస్తంభముపై నలువైపుల తొలచబడి యున్నది. ఈ శాసనము మొత్తము 78 పంక్తులతో కలదు. మొదట శ్రీ జయాభ్యుదయశ్చ" అను మంగళ వాక్యముతో ప్రంభమైంది. చివర భాగమున వ్యాస గీత శ్లోకముతో ముగిసింది. ప్రారంభం, చివర సంస్కృత భాషలో ఉండగా, మిగిలిన దంతయు తెలుగు వచనములో రచింపబడెను.

### శాసన విషయము:

శ్రీమన్ మహా మండలేశ్వర కాకతీయ రుద్రదేవ మహారాజు అనగా రుద్రమదేవి రాజ్యము చేయుచుండగా రాయల అంగరక్ష పాలకుడైన రుద్రి నాయని కుమారుడైన విచినాయంకపు వారు విశ్వనాథ ధర్మేశ్వర దేవరకు కొన్ని వృత్తులు ఇచ్చినట్లు చెప్పబడెను. ఆ వృత్తులు చెరువుల క్రిందనీ, నేలరూపమునను, కొంత వెలి పొలముగను, కొంత ద్రవ్యరూపమునను చెప్పబడెను.

### విశేషాంశములు :

ఇందు చరిత్రాంశము విశేషించి చెప్పబడలేదు. కాని అప్పటి రాజకీయ వ్యవస్థలో వెలమ నాయకులు ప్రముఖపాత్ర వహించినట్లు దీనివలన తెలియుచున్నది. ఇందు పేర్కొనబడిన "కాకతీయ రుద్ర దేవ మహారాజులు" మహారాణి రుద్రమదేవియని విశేషించి చెప్ప శకట నక్కరలేదు. గణపతిదేవుడు తనకు పురుష సంతానము లేనికారణమున తన కూతురైన రుద్రమదేవిని పుతునిగా భావించి ఆమెకే రాజ విద్యలు నిర్మించి పట్టము కట్టెను. ఆమె 'రుద్రమదేవ మహారాజు' అని పురుష, నామము స్వీకరించి పురుష వేషముతో కొలువును తీర్చుతూ. రాచకార్యములను నిర్వహించుచుండెనని ప్రణావరు చేయము మొదలగు గ్రంథముల నుండి తెలియవచ్చుచున్నది. అప్పటి 77 గురు నాయకులలో అతడొకడని తెలియవచ్చుచున్నది. ఇతడు రాయ అంగిరథపాలకుడని చెప్పబడెను. అనగా రుద్రమదేవికి ఎట్టి ఆపద జరుగకుండ ఎల్లప్పుడు రక్షించెడి వాడని అర్థము. అట్టి వారికి కూడా ఆ రోజులలో నాయక పదవిని ఇచ్చి కొంత సైన్యమునకు అదికారిగా చేయుచుండెడివారు. ఈ బిచి నాయకుడు అట్టి వాయండపు అధికారియని శాసనమందు చెప్పబడెను. శాసనమును బట్టి ఈ ఆలయము గతంలో విశ్వనాథ ధర్మేశ్వర ఆలయం. ఈ విశ్వనాథుని వలన విసునూరు గా తర్వాత విస్నూరు గా మారిందని చెప్పవచ్చు. రుద్రమదేవి అంగరక్షకుడు బిచి నాయకుడు ఈ ప్రాంతాన్ని పాలించాడు. గ్రామంలో కప్పేశ్వర దేవాలయం, మల్లినాథ దేవాలయంతో పాటు చింత చెరువు, కొత్త చెరువు, బండి చెరువు ఉన్నట్లు తెలుస్తున్నది. ఆలయ నిర్వహకులు, గ్రామ అధికారులు, పురావస్తు శాఖ ఈ శాసనముకు వేదిక నిర్మించేలా పూనుకోవాలి. ఎండకు వానకు లిపి చెదిరి పోకుండా ఉండేందుకు, భవిష్యత్ తరాల వారికి శాసన అధ్యయనానికి తోడ్పడేలా చర్యలు తీసుకోవాలి. శాసన వివరాలను అందుబాటులోకి తేవాలని రత్నాకర్ రెడ్డి తెలిపారు.

## దుబాయ్ శత వసంత కళా వైభవం కార్యక్రమానికి వ్యాఖ్యాతగా డా. సయ్యద్ మగ్దూం

**హన్మకొండ ఫిబ్రవరి 23 (ప్రజామంటలు) :** కేంద్ర, సాంస్కృతిక శాఖ , తెలంగాణా రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ దుబాయ్ తెలంగాణా సొసైటి , కలయిక ఫౌండేషన్ , విజయ కళా ఫౌండేషన్ సంయుక్త అధ్వర్యంలో ఈనెల 25 వతేదీన యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దుబాయ్ లో నిర్వహించబోయే శతావసంత కళా వైభవం అనే ప్రతిష్టాత్మక కార్యక్రమంలో వ్యాఖ్యానం చేసేందుకు వరంగల్ నగరానికి చెందిన సుప్రసిద్ధ వ్యాఖ్యాత డా. సయ్యద్ మగ్దూం (వరంగల్ రేడియో వ్యాఖ్యాత) ఆవకాశం దక్కింది. ఈ మేరకు నిర్వాహకులు కళా ఫెస్టివల్ కమిటీ ఛైర్మన్ డా. మహమ్మద్ రఫీ ఒక ప్రకటనలో తెలిపారు. మహానాయకుడు ఎన్.టి.ఆర్, మన ఘంటసాల పుస్తకాలను ఈ సభలో ఆవిష్కరించనున్నారు. గత 30 సంవత్సరాలుగా ప్రపంచంలోని అనేక దేశాలలో తన వాక్చాతిమతో ఆహుతులను మంత్రముగ్ధులను చేయడమే కాకుండా , తనకున్న పరిజ్ఞానంతో తెలుగు భాషాకు సేవచేస్తున్న మగ్దూంకు ప్రపంచ తెలుగు మహాసభలు , అంతర్జాతీయ తెలుగు మహాసభలు, ప్రపంచ ప్రసిద్ధి పొందిన అనేక మంది గొప్పవాళ్ళ సభలకు వ్యాఖ్యానం చేసిన అనుభవం వుంది .



మాతృభాష తెలుగు కాకున్నా అనర్గళంగా ఒక విషయం మీద మాట్లాడడంలో మగ్దూం కు ఎవరు సాటికారని ఆయనను గురించి తెలిసిన వారు అంటారు . నిగర్వి నిరాడంబరుడైన మగ్దూం ఒక వేదిక మీద ఉన్నారంటే , ఇక ఆ కార్యక్రమానికి వన్నె వచ్చి తీరుతుంది అంటారు . ప్రపంచంలో ఉన్న అనేక గొప్ప గొప్ప కళాసంస్థలు మగ్దుంను ఉచితరీతిన సత్కరించాయి . శతావసంత కళా వైభవం అనే ప్రతిష్టాత్మక కార్యక్రమంలో వ్యాఖ్యానం చేసేందుకు ఈనెల 24 నాడు మగ్దూం దుబాయి దేశానికి వెళుతున్నారు . ఈ సందర్భంగా వరంగల్ ముద్దుబిడ్డ డా. మగ్దూం ను తెలంగాణా కళాకారులు స్థానిక కళాకారులు మగ్దుంను అభినందించారు .

## వైద్య విద్యార్థి ర్యాగింగ్ కేసులో నిందితుని అరెస్టుకు బిజేవైఏం ధర్నా

**వరంగల్ ఫిబ్రవరి 23 (ప్రజామంటలు) :** వరంగల్ మెడికల్ కాలేజీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేస్తున్న ప్రీతీ అనే విద్యార్థినీ తన సీనియర్ ఆసిఫ్ సైఫ్ ర్యాగింగ్, వేధింపులకు గురి చేస్తున్నాడని యజమాన్యానికి ఎన్ని ఫిర్యాదులు చేసిన పట్టించుకోలేదని. చివరికి ఆత్మహత్యకు పాల్పడిందని నిరసన తెలుపుతూ దార్నా చేస్తున్న బిజేవైఎమ్ కార్యకర్తలను అరెస్ట్ చేయడాన్ని బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు తీవ్రంగా ఖండించారు. ఈ విషయంలో నిందితుడిని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ, బాధిత విద్యార్థిని కి న్యాయం చేయాలని శాంతియుతంగా ధర్నా చేస్తున్న BJYM Warangal నాయకులను అరెస్టు చేసిన పోలీసులుచర్య హేయమైనదని, తప్పు చేసిన వాడిని వదిలేసి, న్యాయం కోసం రోడ్డెక్కిన బీజేవైఎం నాయకులను అరెస్ట్ చేయడం సిగ్గుచేటని ఆయన అన్నారు. అక్రమ అరెస్టులకు గురైన బీజేవైఎం నాయకులను వెంటనే విడిచి పెట్టాలని, సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడినా తరువాత పోలీసులు బిజే వైఎమ్ కార్యకర్తలను, నాయకులను



విడిచిపెట్టారు. . ఈ కార్యక్రమంలో బిజేపి కార్పొరేటర్ రావుల కిషన్, గురుమూర్తి రవి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ దిగ్బంధాన్ని విజయవంతం చేయండి

◆ మాదిగల ప్రధాన శత్రువు బీజేపీ పార్టీ

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 23 (ప్రజామంటలు):** అధికారంలోకి వచ్చాక వర్గీకరణ బిల్లును పార్లమెంట్ లో ప్రవేశ పెట్టకుండా, చట్టబద్ధత కల్పించకుండా బీజేపీ పార్టీ మాదిగలను మోసం చేస్తోందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్ను దినేష్ మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు మార్చి 15 న, రాష్ట్ర రాజధాని హైదరాబాద్ దిగ్బంధం విజయవంతం చేయాలని కోరారు. ఇందులో భాగంగా మాదిగల సంగ్రామ పాద యాత్ర జిల్లా కన్వీనర్ గద్దల సుకుమార్ మాదిగ ఆధ్వర్యంలో 2వ రోజు పాదయాత్ర భీమదేవరపల్లి మండలం కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి దేవస్థానానికి చేరుకుంది. మండల ఇన్చార్జి మాట్ల వెంకట్ స్వామి ఆధ్వర్యంలో పాదయాత్ర బృందానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జన్ను దినేష్ మాదిగ మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చి 9 ఏండ్లు గడుస్తున్న కూడా వర్గీకరణ బిల్లును పార్లమెంట్లో చట్టబద్ధత కల్పించకుండా మాదిగలను మోసం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం వైఖరికి నిరసనగా లక్షలాదిగా మాదిగలు తరలివచ్చి కార్యక్రమాన్ని



విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంద రాజు మాదిగ, గంగరాపు శ్రీనివాస్, రేణుకుంట్ల బిక్షపతి, బొడ్డు శాంతి సాగర్, శనిగరపు రవీందర్, నాయకులు తాళ్లపల్లి మధుకర్, కాదాసు ప్రవీణ్, తాళ్లపల్లి జార్జి, చుంచు రమేష్, మాడుగుల మురళి, మాదిగ, కొట్టే కళ్యాణ్, చిలుక రాజు తదితరులు పాల్గొన్నారు.

## పశు వైద్య పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత నట్టల ముందు పంపిణి

**జగిత్యాల ఫిబ్రవరి 23 (ప్రజామంటలు):** పశు వైద్య పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో ఈ నెల 22 నుండి 28 వరకు నడుస్తున్నటువంటి ఉచిత గొర్రెల మేకల నట్టల నివారణ కార్యక్రమం లో భాగంగా జగిత్యాల



మండలంలోని కల్లెడ గ్రామంలో గురువారం 1155 గొర్రెలకు, 160 మేకలకు ఉచితంగా నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. తెలంగాణ ప్రభుత్వం సరఫరా చేస్తున్నటువంటి ఉచిత నట్టల మందును ప్రతి గొల్ల కురుమ యాదవ రైతులు సద్వినియోగం చేసుకొని గొర్రెల అభివృద్ధి కొరకు పాటుపడాలని వాటి సంరక్షణ కొరకు నట్టల మందును విధిగా వాడాలని పశు వైద్య శాఖ తరఫున సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ జే. మహేశ్వర రావు, ఎంపీటీసీ పరుశురాం గౌడ్, ప్రాథమిక సహకార సంఘం సింగిల్ విండో అధ్యక్షులు సందీప్ రావు, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ హిమజ, వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్స్ కందుకూరి పూర్ణచందర్ రాజేష్, దైవ వీణ,ఆఫీస్ సబార్డినేట్స్ రాజు, అనిత, వెంకటమ్మ సహాయకులు సంజయ్, గొల్ల కురుమ యాదవ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన సంత్ గాడ్గే బాబా జయంతి వేడుకలు

**జగిత్యాల ఫిబ్రవరి 23 (ప్రజామంటలు):** సంత్ గాడ్గే బాబా జయంతి సందర్భంగా జిల్లాలో ఘనంగా జరిగిన వేడుకలు ఈ సందర్భంగా రజక సోదరులతో కలిసి ఈ వేడుకలలో పాల్గొన్న బి.సి నాయకులు వారికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో బి.సి. సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, బి.సి సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి అలిశెట్టి



ఈశ్వరయ్య, బి.సి. సంక్షేమ సంఘం జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షులు తిరుపురం రాంచందర్, బి.సి. సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సీపతి రమేష్, బి.సి యువజన సంఘం జిల్లా కార్యదర్శి సిరిపురం శ్రవణ్ కుమార్, బి.సి. సంక్షేమ సంఘం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి దీటి వెంకటేష్, బి.సి. సంక్షేమ సంఘం, రాయికల్ మండల అధ్యక్షుడు బండారి సాయిరాజ్ గౌడ్, రాయికల్ పట్టణ అధ్యక్షుడు సామల్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## తాటి చెట్టుపై నుండి కిందపడి గీత కార్మికుడు మృతి

**జనగాం ఫిబ్రవరి 23 (ప్రజామంటలు):** జనగామ జిల్లా జనగాం మండలం షామీర్పేట్ గ్రామానికి చెందిన మోడేపు రాజు గౌడ్ కల్లుగీత కార్మికుడు తాటి చెట్టుపై నుండి కింద పడి అక్కడికక్కడే మరణించగా వారికి నివాళులర్పిస్తూ



అర్పించిన కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య. పాల్గొన్న కమిటీ సభ్యులు మార్క ఉపేందర్, కుర్రేముల పరుశురాములు బుర్ర ఆంజనేయులు, మండల నాయకులు, దూడల సిద్ధయ్య, సంఘం నాయకులు శివ గారి శివ రాజు మార్క సిద్ధులు గొల్లపల్లి బాలయ్య, మార్క సత్యనారాయణ, మార్క శివకుమార్, బైరగోని వెంకటేష్, బాలయ్య.

# ధారావత్ ప్రీతిని ర్యాగింగ్ చేసిన 'సైఫ్' ను కఠినంగా శిక్షించాలి



**జనగామ ఫిబ్రవరి 23 (ప్రజామంటలు):** ధారావత్ ప్రీతిని ర్యాగింగ్ చేసిన సైఫ్ ను కఠినంగా శిక్షించాలని సేవాలాల్ సేన జనగామ జిల్లా అధ్యక్షులు ధరావత్ శంకర్ నాయక్ డిమాండ్ చేశారు. ర్యాగింగ్ పేద వర్గాలకు కబలిస్తున్నసమస్య, ప్రధాన కారణం కాలేజీ యాజమాన్య లోపమన్నారు. కాకతీయ మెడికల్ కాలేజీలో చదువుతున్న ధారావత్ ప్రీతి ఎంతటి బాధను అనుభవిస్తే తప్ప ప్రాణాలను తీసుకోరని, 20న ప్రిన్సిపాల్ కి కంప్లైంట్ చేసిన ఎలాంటి చర్య తీసుకోకపోవడం వల్ల ఈ సంఘటన జరిగిందన్నారు. మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ ను వెంటనే డిస్మిస్ చేయాలని, బాధితున్ని వెంటనే శిక్షించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

# ఈటెల ఆధ్వర్యంలో కమలదళములోకి పలు పార్టీల నాయకుల చేరికలు

**రాష్ట్రములో కాషాయ జెండా ఎగురుతుంది - జేఎస్ఆర్**

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 23 (ప్రజామంటలు) :** హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ ఆధ్వర్యంలో పలు పార్టీల నాయకులు కమలం కండువా



కప్పుకోబోతున్నట్లు రాష్ట్ర నాయకులు సురేందర్ రెడ్డి తెలిపారు. మండలంలో బిజెపి పటిష్ఠానికి మాచర్ల కుమారస్వామి, ఊస కోయిల ప్రకాష్ ల ఆధ్వర్యంలో కార్నర్ ఈన్ మీటింగ్ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర బిజెపి నాయకులు జన్నపరెడ్డి సురేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మండలంలోని ప్రజలందరికీ చూపు బిజెపి వైపే ఉందని అన్నారు. కెసిఆర్ పాలనపై విరక్తి చెంది విముక్తి కోసం ప్రజలు కోరుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని వివిధ పార్టీల నుండి బిజెపి పార్టీలోకి చేరడానికి ఆసక్తి చూపిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు.

# జగన్ ఓ ఆర్థిక ఉగ్రవాది

- ప్రజావేదిక కూల్చివేతతో మొదలు
- అన్ని రంగాలను భ్రష్టు పట్టించారు
- మండిపడ్డ టిడిపి అధినేత చంద్రబాబు

**అమరావతి,ఫిబ్రవరి23 (ప్రజామంటలు):** ఏపీలో రివర్స్ పాలన కొనసాగుతోందని సీఎం జగన్‌పై టీడీపీ అధినేత చందబాబు విరుచుకుపడ్డారు.ప్రజావేదిక తన ఆస్తి కాదని, ప్రజల ఆస్తి...ప్రజల డబ్బుతోనే ప్రజా వేదిక నిర్మించామని తెలిపారు.అటువంటి ప్రజావేదికను జగన్ కూల్చివేశారని మండిపడ్డారు. వైసీపీ పాలనలో వ్యవస్థలన్నీ ధ్వంసమయ్యాయని



ధ్వజమెత్తారు.ఎన్టీఆర్ హయాంలోనే పలు సంక్షేమ పథకాలు తెచ్చామని గుర్తుచేశారు.రాష్ట్రంలో వచ్చిన పలువురు సీఎంలు రాష్ట్ర అభివృద్ధికి కృషి చేశారని, జగన్ వచ్చిన తర్వాత అన్ని పథకాలను నాశనం చేశారని చంద్రబాబు దుయ్యబట్టారు.విద్యావ్యవస్థను భ్రష్టు పట్టిం చారని, ఇంగ్లీష్ చదువు కొత్తగా తెచ్చినట్లు చెబుతున్నారని తప్పుబట్టారు.డీఎస్సీ పెట్టలేదు..ఒక్క ఉపాధ్యాయ పోస్టు భర్తీ చేయలేదని చంద్రబాబు విమర్శించారు.జగన్ ఓ ఆర్థిక ఉగ్రవాదని,.రాష్ట్రంలోని ప్రజలందరూ పేదలయ్యారు. జగన్ మాత్రమే మరింత ధనవంతుడు అవుతున్నారు.పేదల ఆరోగ్యాన్ని కూడా ఫణంగా పెట్టి..నాసిరకం మద్యం విక్రయాలతో జగన్ దోచుకుంటున్నారు.దేశం మొత్తం జీఎస్టీ అమలవతున్నా..ఇక్కడ మాత్రం అమలవదన్నారు. బాబాయ్ హత్యలో జగన్ రెడ్డి అడ్డంగా దొరికిపోతాడు. ఏపీ నుంచి పరిశ్రమలు ఎందుకు తరలిపోతున్నాయి.అభివృద్ధి జరిగితే సంపద పెరుగుతుందని ప్రశ్నించారు.అమరావతి వచ్చింది..రాష్ట్రం అంతటా భూమి విలువ పెరిగింది.ఇవాళ రాష్ట్రంలో మొత్తం అభివృద్ధి ఆగిపోయింది.కొన్ని లక్షల కోట్ల విలువ చేసే ఆస్తుల విలువ తగ్గిపోయింది.ప్రశ్నించిన వారిపై ఏదో ఒక కేసు పెడుతున్నారు.మీడియాపైనే దాడులకు పాల్పడుతున్నారు. తమకు అనుకూలంగా లేని వారి ఆస్తులపై దాడులు చేస్తున్నారు.దళితులపైన రాష్ట్ర ప్రభుత్వం దాడులకు పాల్పడుతోంది.ఏపీలో శాంతిభద్రతల సమస్యలు నెలకొన్నాయి. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం చేపట్టాం అని చంద్రబాబు విమర్శించారు.




# టిడిపిలో చేరిన మాజీమంత్రి కన్నా

- పసుపు కండువా కప్పి స్వాగతించిన చంద్రబాబు
- అంచలంచెలుగా ఎదిగిన నేత కన్నా అని బాబు కితాబు
- భారీ ర్యాలీలతో టిడిపి ఆఫీస్‌కు వచ్చిన కన్నా




అమరావతి,ఫిబ్రవరి23 (ప్రజామంటలు): బిజెపిని వీడిన మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ తెలుగుదేశం పార్టీలో చేరారు.గుంటూరులోని తన నివాసం నుంచి అనుచరులు,అభిమానులతో కలిసి భారీ ర్యాలీగా మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. ముందుగా నిర్ణయించుకున్న ముహూర్తం ప్రకారం..మధ్యాహ్నం 2.48 గంటలకు చంద్రబాబు సమక్షంలో కన్నా తెలుగుదేశం పార్టీలో చేరారు.చంద్రబాబు పసుపు కండువా కప్పి..కన్నా లక్ష్మీనారాయణను పార్టీలోకి ఆహ్వానించారు. కన్నాతో పాటు ఆయన అనుచరులు టీడీపీ కండువా కప్పుకున్నారు. కన్నా చేరిక సందర్భంగా చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు.కన్నా లక్ష్మీనారాయణ పార్టీలోకి రావడం శుభపరిణామమని అన్నారు.కన్నాను మనస్ఫూర్తిగా ఆహ్వాని స్తున్నానని చెప్పారు.రాష్ట్రంలో తనకంటూ ఒక ప్రత్యేకత ఉన్న వ్యక్తి కన్నా లక్ష్మీనారాయణ అని అన్నారు.విద్యార్థి దశ నుంచి అంచెలంచెలుగా ఎదిగారు.వరుసగా ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. 2004 నుంచి 2014 వరకు మంత్రిగా సేవలందించారు.రాజకీయాల్లో నిబద్ధత ప్రకారం కన్నా పనిచేశారు.పదవులు ఎప్పుడూ శాశ్వతం కాదు..రాష్ట్ర ప్రయోజ నాలే ముఖ్యం అని చంద్రబాబు కొనియాడారు.తెలుగుదేశం రాష్ట్ర కార్యాలయంలో పార్టీ శ్రేణులు కన్నాకు అపూర్వ స్వా గతం పలికారు.అలాగే గుంటూరు మాజీ మేయర్,కన్నా కుమారుడు నాగరాజు,తాళ్ల వెంకటేశ్ యాదవ్,మాజీ ఎంపీ లాల్‌జాన్‌బాషా సోదరుడు,బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్ఎమ్ నిజాముద్దీన్ తదితరులు టీడీపీలో చేరారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కన్నా అనుచరులు,పలువురు సీనియర్ నాయకులు వేలాది మంది ద్వితీయ శ్రేణి నేతలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.అంతకుముందు కన్నా లక్ష్మీనారాయణ గుంటూరులోని తన నివాసం నుంచి 3 వేల మంది కార్యకర్తలు,అభిమానులతో భారీ ర్యాలీగా మంగళగిరి టీడీపీ కార్యాలయానికి తరలి వచ్చారు.కాగా తెలుగుదేశం పార్టీలో చేరేందుకు నిర్ణయించుకున్న కన్నా...ఇప్పటికే తన అనుయాయులతో సమావేశమై వారిని తనతో పాటు పార్టీ లో చేర్చేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు.నిత్యం జనం మధ్య ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసే కన్నాకు ఏ పార్టీలో ఉన్నా జనాదరణ మెండుగా ఉంటుందని..ముఖ్యంగా గుంటూరు జిల్లాలో కాపు సామాజిక వర్గంలో ఎంతో పట్టుందని టీడీపీ నేతలు భావిస్తున్నారు.అందుకే ఆయన చేరికను వారంతా స్వాగతించారు.మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్,పలు నియోజకవర్గాల టీడీపీ ఇన్‌చార్జులు కన్నా ఇంటికి వెళ్లి అభినందనలు తెలిపారు.

# నేడు ఏపీ గవర్నర్‌గా అబ్దుల్ నజీర్ ప్రమాణం

- ప్రమాణస్వీకారోత్సవానికి ముస్తాబైన రాజ్‌భవన్
- విజయవాడ చేరుకున్న నజీర్‌కు సీఎం జగన్ ఘనస్వాగతం

**అమరావతి,ఫిబ్రవరి23 (ప్రజామంటలు):** ఏపీ కొత్త గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఈ నెల 24న శుక్రవారం ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు. కొత్త గవర్నర్ ప్రమాణ స్వీకార ఘట్టానికి రాజ్ భవం ముస్తాబు అయింది. హైకోర్టు చీఫ్ జస్టిస్ ఆయన చేత ప్రమాణం చేయిస్తారు. ఈ కార్యక్రమానికి సిఎం జగన్ సహా మంత్రులు, పలుఉవరు విఐపిలు హాజరు కానున్నారు. దీంతో భారీగగా ఏర్పాట్లు చేశారు.ఇదిలా ఉంటే గత రాత్రి గన్నవరం ఎయిర్ పోర్టుకు ప్రత్యేక విమానం ద్వారా వచ్చిన గవర్నర్ నజీర్‌కి ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఘన స్వాగతం పలికారు.విజయవాడలో గవర్నర్ బస చేసిన రాజ్‌భవన్‌కి వెళ్లి ఆయన తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు.దాదాపుగా గంట పాటు ఈ ఏకాంత భేటీ సాగిందని తెలుస్తోంది.ఏపీకి కొత్త గవర్నర్‌గా వచ్చిన నజీర్‌తో సిఎం జగన్ మర్యాదపూర్వకంగా కలిసినట్లు చర్చ సాగుతోంది.గవర్నర్ ప్రమాణ స్వీకారం తరవాత త్వరలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలపై సిఎం జగన్ దృష్టి సారించనున్నారు.ఏపీలో ప్రభుత్వం నాలుగేళ్ళుగా అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వం పెట్టుకున్న ప్రాధాన్యతలు వంటి వాటి మీద జగన్ గవర్నర్‌కి వివరించి ఉంటారని అంటున్నారు.ఏపీకి కొత్త గవర్నర్‌గా నియమితులైన అబ్దుల్ నజీర్ న్యాయమూర్తిగా అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో సుదీర్ఘ కాలం పనిచేసి ఉన్నారు.ఆయనకు రాజ్యాంగ పరమైన అంశాలలో ఎంతో నిపుణ త ఉంది.ఒక విధంగా అచ్చమైన రాజ్యాంగ నిపుణుడిగా పేర్కొనాలి.అదే సమయంలో ఆయన గవర్నర్‌గా రాజ్యాంగ బద్ధమైన విధులను నిర్వహించబోతున్నారు.రాజ్యాంగపరంగా ఏది సహేతుకమో ఏది అవసరమో గవర్నర్‌గా ఆయన కు క్షుణ్ణంగా అవగాహన ఉంటుంది. ఇక రాజకీయపరంగా చూస్తే ఆయన పొరుగునే ఉన్న కర్నాటకకు చెందిన వారు.ఏపీ రాజకీయాల మీద కచ్చితంగా చాలా వరకూ అవగాహన ఉంటుందని



అంటున్నారు.ఆయన క్రియాశీలంగా ఉండే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయని అంటున్నారు. ఎన్నికలు ఏడాదిలో ఉన్న ఏపీలో ఏరికోరి కేంద్రం ఆయనను ఏపీకి గవర్నర్ గా పంపడం వెనక చాలా వ్యూహం ఉండివుంటుందని అంటున్నారు.ఇకపోతే మూడున్నరేళుగా పాత గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ తో వైసీపీ ప్రభుత్వానికి అంతా సాఫీగా సాగిపోయింది.కొత్త గవర్నర్ నజీర్‌తో కూడా అదే సయోధ్యను వైసీపీ ప్రభుత్వం కోరుకుంటోంది.అయితే ఇక్కడ అబ్దుల్ నజీర్ కి కూడా గవర్నర్ పదవి కొత్త అ నుభవమే.అయినా కానీ ఆయన రాజ్యాంగ పరిరక్షకుడిగా మాత్రం సీనియర్ కాబట్టి గవర్నర్‌గా తన పదవీ నిర్వహణ ఉంటుందని అంటున్నారు.

# నేడు మరోమారు సిబిఐ ముందుకు అవినాశ్

**- విచారణకు హాజరు కాలేనన్న అవినాశ్ తండ్రి**

**హైదరాబాద్,ఫిబ్రవరి23 (ప్రజామంటలు):** మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో.. సీబీఐ సంచలన విషయాలు వెల్లడించింది. కీలక వ్యక్తుల పేర్లను, వారికి హత్యతో ఉన్న సంబంధాన్ని కోర్టుకు నివేదించింది.ఇది జరిగిన రెండు రోజుల తర్వాత.. కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని సీబీఐ మరోసారి ప్రశ్నించనుంది. శుక్రవారం హైదరాబాద్‌లో సీబీఐ ఎదుట అవినాష్ రెడ్డి హాజరుకానున్నారు. కేసు కీలక దశకు చేరుకున్న సమయంలో.. అవినాష్ రెడ్డిని రెండోసారి విచారణకు పిలవడం చర్చనీయాంశంగా మారింది. నిందితుల్లో ఒకరైన సునీల్ యాదవ్ బెయిల్ పిటిషన్‌ను సీబీఐ వ్యతిరేకించింది. ఈ సందర్భంగా తెలంగాణ హైకోర్టుకు కీలక విషయాలు నివేదించింది. అవినాష్ రెడ్డి, అతని తండ్రి వైఎస్ భాస్కర్ రెడ్డి, వారి అనుచరుడు డి.శివశంకర్ రెడ్డి హత్యకు కుట్ర పన్నారని తెలంగాణ హైకోర్టులో సీబీఐ బుధవారం దాఖలు చేసిన కౌంటర్లో వివరించింది. వివేకానందరెడ్డి వద్ద పనిచేసిన గంగిరెడ్డి, సునీల్ యాదవ్, దస్తగిరి హత్య ప్లాన్‌ను అమలు చేశారని స్పష్టం చేసింది. వివేకాను హత్య చేసేందుకు.. నిందితులకు రూ.40 కోట్లు ఆఫర్ చేసినట్లు సీబీఐ కోర్టుకు వివరించింది. కడప లోక్‌సభ నియోజకవర్గం నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అవినాష్‌ను బరిలోకి దింపడాన్ని వివేకానందరెడ్డి వ్యతిరేకించారని..దీంతో అవినాష్‌రెడ్డి,భాస్కర్‌రెడ్డిలు వివేకానందరెడ్డిపై కక్ష పెంచుకున్నా రని సీబీఐ స్పష్టం చేసింది. షర్మిలను గానీ.. విజయమ్మను గానీ.. కడప ఎంపీగా పోటీ చేయించాలని వివేకానంద రెడ్డి జగన్‌ను కోరినట్టు వెల్లడించింది. కానీ.. జగన్ అవినాష్ వైపే మొగ్గ చూపారు. కడప ఎంపీ సీటు విషయంలోనే వివాదం పెద్దదిగా మారిందని సీబీఐ స్పష్టం చేసింది. 2019 సార్వత్రిక ఎన్నికలకు ముందు.. మార్చి 15, 2019న కడప జిల్లా పులివెందులలోని తన నివాసంలో అనుమానాస్పదంగా వివేకానంద రెడ్డి హత్యకు గురయ్యారు. తన ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో.. కొందరు వ్యక్తులు లోపలికి చొరబడి హత్య చేశారు. కడపలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించేందుకు కొన్ని గంటల ముందు.. ఆయన హత్యకు గురవడం సంచలనంగా మారింది.అప్పుడు అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీపై ఆరోపణలు వచ్చాయి.కానీ..కేసు ఊహించని మలుపు తిరిగింది.ఇదిలా ఉండగా వైఎస్ వివేకా హత్య కేసులో





కీలక పరిణామం చోటు చేసుకుంది.సీబీఐ విచారణకు హాజరుకాలేనని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డి అన్నారు. వ్యక్తిగత పనులు, ముందస్తు కార్యక్రమాలు ఉన్నాయని, అందువల్ల విచారణకు హాజరు కాలేనంటూ సీబీఐకి సమాచారం ఇచ్చారు. దాంతో భాస్కర్ రెడ్డి తదుపరి విచారణకు మరోసారి నోటీస్ ఇచ్చేందుకు సీబీఐ సిద్ధమైంది.ఈ నోటీసులు అందుకున్నాక విచారణకు రావాల్సిందేనని అధికారులు చెబుతున్నారు. శుక్రవారం నాడు సీబీఐ విచారణకు అవినాష్ రెడ్డి హాజరుకానున్నారు.మరోవైపు ఈ కేసు లో స్పీడ్ పెంచిన సీబీఐ..బుధవారం నాడు హైదారాబాద్ సీబీఐ కోర్టులో 68 పేజీలతో చార్జ్‌షీట్ దాఖలు చేసింది.

# ఏపీ ఆర్థిక పరిస్థితి అధ్వాన్నం

**- రాష్ట్రాన్ని చక్కబెట్టడంలో జగన్ విఫలం**

**- మండిపడ్డ బిజెపి నేతలు**


**విజయవాడ,ఫిబ్రవరి23 (ప్రజామంటలు):** కేంద్రం బడ్జెట్‌పై విపక్షాలు విమర్శలు చేస్తున్నాయని,అందుకే మేధావులతో సమావేశాలు నిర్వహిస్తున్నామని ఏపీ బీజేపీ అధ్యక్షుడు సోము వీర్రాజు అన్నారు.ఏపీ విభజన జరిగాక రాష్ట్రానికి దిశ, దశ లేకుండా పోయిందన్నారు.13 ఉమ్మడి జిల్లాల్లో ఉన్న వనరులు,సముద్ర తీర ప్రాంతాలను వినియోగించు కోవాలన్నారు.ఏపీని పాలించిన గత, ప్రస్తుత పాలకులు అంచనాలు



చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు. రాష్ట్ర ఆర్థిక ప్రగతిని సరైన మార్గంలో తీసుకెళ్లలేదని, అనవసర అంశాలను ప్రస్తావిస్తూ రాష్ట్ర అభివృద్ధి లేకుండా చేశారని తీవ్రస్థాయిలో విమర్శించారు. ఏపీని ఆదుకునేందుకు మోదీ నిధులు ఇచ్చారని బీజేపీ ఎంపీ జీవీఎల్ అన్నారు. ఆరేళ్లలో ఏ రాష్ట్రానికి ఇవ్వనన్ని నిధులు ఏపీకి ఇచ్చారని తెలిపారు. లోటు బ్జడెట్ కారణంగా ఏపీ నుంచి కేంద్రానికి వెళ్తుంది తక్కువే అన్నారు. ప్రత్యేక ప్యాకేజీ ద్వారా 15 వేల కోట్ల రుణాన్ని కేంద్రం చెల్లించేలా అంగీకారం ఉందని తెలిపారు. ఏపీకి కేంద్ర నిధులపై ప్రాంతీయ పార్టీలు చర్చకు రావాలని పిలుపునిచ్చారు. ఏపీకి ఇస్తున్న ప్రతి రూపాయిని గణాంకాలతో సహా వివరిస్తామని జీవీఎల్ ఫేర్కొన్నారు.ఏపీలో ఆర్థిక సంక్షోభం నెలకొందని తెలిపారు. బడ్జెట్ ఎలా రూపొందించాలో కేంద్ర బడ్జెట్‌ను చూడాలని..ఎలా రూపొందించ కూడదో తెలుసుకోవాలంటే..ఏపీ బడ్జెట్‌ను చూడాలన్నారు. ఆదాయా లు చూసుకోకుండా డబ్బు ఖర్చుపెడితే బాగుపడినవారు లేరన్నారు.అప్పుల భారం మొత్తం రేపు ఏపీ ప్రజలు మోయా ల్సిందేనని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చే హామీలు ఎలా అమలు చేస్తారో..చెప్పే నిబంధన రావాలన్నారు.

# ముగిసిన ఎమ్మెల్సీల 'నామినేషన్ల ప్రక్రియ'

**చిత్తూరు,జఫిబ్రవరి23 (ప్రజామంటలు):** ఎమ్మెల్సీల నామినేషన్ల పక్రియ ముగిసింది. తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి 16 మంది అభ్యర్థు లు నామినేషన్లు వేశారు. టీచర్స్ స్థానానికి సంబంధించి ఆరుగురు అభ్యర్థులు, స్థానిక సంస్థల స్థానానికి సంబంధించి ఇద్దరు అభ్యర్థులు



నామినేషన్లు దాఖలు చేశారు.పట్టభద్రుల స్థానానికి వైసీపీ,టీడీపీ, బీజేపీ, జనసేన,ఆమ్‌ఆద్మీ,బీఎస్పీ నుంచి నామినేషన్లు వేశారు. టీచర్స్ స్థానానికి వైసీపీ, పీడీఎఫ్,ఏపీటీఎఫ్ నుంచి నామినేషన్లు వేశారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పదవికి వైసీపీ నుంచి సిపాయి సుబ్రమణ్యం,పంచాయతీరాజ్ ఛాంబర్ నుంచి ధనుంజయ నాయుడు నామి నేషన్లు దాఖలు చేశారు.ఈ నెల 16 నుంచి ప్రారంభమైన నామినేషన్ల స్వీకరణ పర్వం గురువారం మధ్యాహ్నం 3 గం టలతో ముగిసింది.బుధవారం ఒక్కరోజే పట్టభద్రుల స్థానానికి 15 మంది,ఉపాధ్యాయ స్థానానికి ఆరుగురు నామినేషన్ల ను రిటర్నింగ్ అధికారి,చిత్తూరు కలెక్టర్ ఎం.హరినారాయణన్‌కు అందజేశారు.ఎమ్మెల్సీ ఎన్నికలు-2023కు సంబం ధించి కలెక్టరేట్‌లో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసింది.కాల్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేశారు.హెల్ప్ డెస్క్‌కు 08572- 242777,కాల్ సెంటర్‌కు 1950ను అందుబాటులో ఉంచారు.

# తెలుగు ఇండస్ట్రీపై కన్నేసిన దళపతి

## మరోమారు వంశీపైడిపల్లితో విజయ్ సినిమా

ఒకప్పుడు తమిళ హీరో విజయ్ అన్నా.. ఆయన సినిమాలన్నా తెలుగులో ఇంత కూడా క్రేజ్ ఉండేది కాదు. అప్పుడే వచ్చిన ప్రేమిస్తే భరత్ లాంటి హీరోల సినిమాలు కూడా చూశారు మన ఆడియన్స్ కానీ ఎందుకో మరి విజయ్‌ను మాత్రం దూరం పెట్టారు. అయితే కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు కదా. అప్పుడు వద్దన్న హీరోనే ఇప్పుడు కావాలంటున్నారు మన దర్శక నిర్మాతలు. ఒకప్పుడు పోస్టర్ ఖర్చులు కూడా రావు ఈయన సినిమాకు అని వెక్కిరించిన వాళ్ళే.. ఈయన సినిమా కొంటే చాలు సేఫ్ అయిపోతాం అనే నమ్మకాన్ని కలిగించాడు విజయ్. మరీ ముఖ్యంగా కొన్నేళ్లుగా టాలీవుడ్‌పై బలంగా ఫోకస్ చేశాడు విజయ్. ఇక్కడి దర్శకులపై కూడా కన్నేశాడు. గతేడాది వరకు డబ్బింగ్ సినిమాలతో దండయాత్ర చేసిన విజయ్.. మొన్నటి సంక్రాంతికి ఏకంగా వంశీ పైడిపల్లి, దిల్ రాజు లాంటి పెద్ద వాళ్లను వెంట పెట్టుకుని వచ్చాడు. ఓ వైపు చిరంజీవి వాల్తేరు వీరయ్య.. ఇంకోవైపు బాలయ్య వీరసింహారెడ్డి లాంటి సినిమాలు పోటీలో ఉన్నా కూడా వారసుడుగా వచ్చి విజయం అందుకున్నాడు విజయ్. ఈ సినిమా తమిళంలోనూ విజయం సాధించింది. అక్కడ 300 కోట్లు వసూలు చేసింది వారిసు. దాంతో తెలుగు దర్శకులపై బాగా ఫోకస్ చేశాడు విజయ్. ఈ క్రమంలోనే వంశీ పైడిపల్లితోనే మరో సినిమాకు ప్లాన్ చేస్తున్నాడు దళపతి. ప్రస్తుతం లోకేశ్ కనకరాజ్‌తో లియో సినిమా చేస్తున్న విజయ్.. ఆ తర్వాత అట్లీతో ఓ సినిమాకు కమిట్ అయ్యాడు. ఇది పూర్తయ్యాక మరోసారి వంశీ పైడిపల్లితోనే సినిమా ఉండబోతుందని ప్రచారం జరుగుతుంది. మరోవైపు ఈ సినిమా తర్వాత సందీప్ రెడ్డి వంగాతోనూ విజయ్ ఓ సినిమాకు సై అన్నాడనే వార్తలు వినిపిస్తున్నాయి. సందీప్ ఇప్పటికే ఓ లైన్ కూడా విజయ్‌కు చెప్పి ఉంచాడని.. ప్రభాస్ స్పిరిట్ అయిపోగానే విజయ్ సినిమా వైపు వస్తాడని తమిళనాట ప్రచారం జరుగుతుంది. ఎలా చూసుకున్నా కూడా టాలీవుడ్ డైరెక్టర్స్ సాయంతో



తెలుగు మార్కెట్‌పై బలంగా కన్నేశాడు విజయ్ అనే విషయం మాత్రం స్పష్టంగా అర్థమవుతుంది. మరి ఆయన వేసిన ఎ÷-లాన్ ఎంతవరకు వర్కవుట్ అవుతుందో చూడాలి.

## మగధీర రీ రిలీజ్‌కు సన్నాహాలు



చిరుత సినిమాతో సినీ రంగంలో అడుగు పెట్టిన మెగా పవర్ స్టార్ రాం చరణ్ గురించి తెలుగు సినీ ప్రేక్షకులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అయితే మెగాస్టార్ కొడుకుగానే చిత్రసీమకు పరిచయం అయినా రెండో సినిమాతోనే సూపర్ డూపర్ హిట్టు కొడతాడని ఏఎరూ అనుకోలేదు. కానీ చెర్రీ తన రెండో సినిమాతోనే సినీ ఇండస్ట్రీ రికార్డులు తిరగరాశాడు. అందులోనే డైలాగ్ లు పాటలు అంటే అభిమానులకు ఇప్పటికీ ఇష్టమే. రాజమౌళి రామ్ చరణ్ కాంబోలో వచ్చిన మగధీర సినిమా 2009 జులై 31వ తేదీన విడుదలైంది. పదమూడేళ్ల క్రితం సినిమా గురించి ఇప్పుడు ఎందుకు చెబుతున్నామా అనే డౌట్ వస్తోందా. ఇందకూ ఓ కారణం ఉందండి. అదేంటంటే.. ఈ సూపర్ డూపర్ హిట్టు సినిమాను రీ రిలీజ్ చేయబోతున్నారు. మెగా పవర్ స్టార్ రాం చరణ్ పుట్టిన రోజు సందర్భంగా మార్చి 17వ తేదీన ఈ చిత్రాన్ని థియేటర్లలోకి తీసుకురాబోతున్నారు. మరోసారి కాలభైరవ మిత్రవిందల ప్రేమ కథను థియేటర్లలో చూసేందుకు ప్రేక్షకులు కూడా తెగ ఆసక్తి చూపిస్తున్నారు. సినిమా రీరిలీజ్ గురించి తెలిసినప్పటి నుంచి ఫుల్ ఖుషీ చేస్తున్నారు. అయితే అల్లు అరవింద్ నిర్మాణంలో దర్శకధీరుడు రాజమౌళి డైరెక్షన్ లో వచ్చిన ఈ సినిమాలో రామ్ చరణ్ పక్కన కాజల్ అగర్వాల్ హీరోయిన్ గా నటించింది. నటుడు శ్రీహరి కీలక పాత్రలో నటించి మెప్పించారు. ఈ సినిమాకు కథను డైరెక్టర్ రాజమౌళి తండ్రి విజయేంద్ర ప్రసాద్ అందించారు. అలాగే ఎం రత్నం మాటలు రాశారు. ఆల్ టైం హిట్టుగా నిలిచిన పాటలను భువన చంద్ర చంద్రబోస్ కీరవాణిలు సమకూర్చారు. మగధీర సినిమా 13 ఏళ్ల కిందనే 40.42 కోట్ల థియేట్రికల్ బిజినెస్ చేసింది. మొత్తంగా రూ.77.96 కోట్ల షేర్ వసూళ్లను రాబట్టి అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. ఈ సినిమా బయ్యర్లకు 37.54 కోట్ల భారీ లాభాలను అందించింది. మరోసారి ఈ చిత్రాన్ని థియేటర్లలో విడుదల చేసేందుకు అంతా ఆసక్తి చూపిస్తున్నారు. అయితే రెండో సారి రిలీజ్ కాబోతున్న ఈ చిత్రం ఏ మేర వసూలు చేస్తుంది ఎన్ని థియేటర్లలో విడుదల అవుతుంది వంటి విషయాలు తెలియాలంటే ఇంకా కొంత కాలం ఆగాల్సిందే.



## మరోమారు దేవుడి పాత్రలో పవన్ కళ్యాణ్

### మేనల్లుడి కోసం వినోదయసిత్రమ్‌లో రోల్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్..సాయి ధరమ్ హీరోలాగా తమిళ్ సినిమా 'వినోదయ సిద్ధమ్' తెలుగులో రీమేక్ అవుతోన్న సంగతి తెలిసిందే. బుధవారం సినిమా లాంచింగ్ కార్యక్రమం జరిగింది. ఈ వేడుకలో పవన్ సహా కీలక నటులుంతా పాల్గొన్నారు. ఇందులో కళ్యాణ్ దేవుడి పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. దీంతో పవన్ పాత్ర నిడివి తక్కువగా ఉండే అవకాశం ఉంది. కొన్ని కీలకమైన సన్నివేశాల్లో అలా వచ్చి వెళ్లిపోయే అవకాశం ఉంది. ఈ సినిమా చేయడం కూడా మేనల్లుడి కోసమే చేస్తున్నట్లు ఓవైపు ప్రచారం సాగుతోంది. అవన్ని పక్కనబెడితే పవన్ దేవుడి పాత్ర పోషించడం మాత్రం ఇది రెండవ సారి ఇంతకు ముందు 'గోపాల గోపాల' సినిమాలో శ్రీకృష్ణుడి పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. హీరోగా విక్టరీ వెంకటేష్ నటించిన చిత్రమిది. బాలీవుడ్ సినిమా 'ఓ మైగాడ్' కి రీమేక్ రూపం. అయితే ఆసినిమాలో దేవుడి పాత్ర మరీ అంత గొప్పగా పండింది కాదు. పవన్ ఇమేజ్ ని ఎన్ క్యాష్చేసుకునే ప్రయత్నం తప్ప పాత్రలో పస లేదు. ఆ సినిమా కూడా యావరేజ్ గా ఆడింది. ఆ రకంగా కృష్ణుడి పాత్రతో పవన్ మార్క్ అయితే పెద్దగా కనిపించలేదు. తాజాగా మరోసారి వినోదయ సిద్ధమ్ లో అలాంటి ప్రయత్నమే చేస్తున్నాడా? లేక దేవుడి పాత్రనే ఓ వండర్ గా మలుస్తున్నారా? అన్నది చూడాలి. ఇప్పటివరకూ ఈ సినిమాలో సాయితేజ్ని హైలైట్ చేసే ప్రయత్నం కనిపించింది తప్ప! పవన్ మాస్ ఇమేజ్ ని సినిమా పరంగా జనాల్లోకి ఇంకా అంతగా బలంగా తీసుకెళ్లలేదు. అయితే ఈ సినిమాకి కర్త..కర్మ..క్రియలా దర్శకుడు త్రివిక్రమ్ వ్యవహరిస్తున్నాడు. కాబట్టి పవన్ పాత్రని బలంగా మార్చడానికి అవకాశం ఉంది. 'గోపాల గోపాల'కి వేర్వేరు రచయితలు పనిచేయడం తో మాతృకని పెద్దగా మార్చలేదు. అలాగే పవన్ పాత్రని వారంతా సీరియస్ గా తీసుకున్నట్లు కనిపించలేదు. మరి ఈసారి పీకే పాత్ర ఎలా ఉంటుందన్నది చూడాలి. పవన్ ని అభిమానులు దేవుడిగా ఆరాదిస్తుంటారు. మా దేవుడు మా దేవుడు అంటూ ఎప్పటికప్పుడు రచ్చ చేస్తుంటారు. మరి వాళ్ల అభిమానాన్ని దృష్టిలో పెట్టుకుని గురూజీ నిజంగానే దేవుడి అంతటి వాడ్ని చేసేస్తాడా? అన్నది చూడాలి.

## సీరియస్ నటనలో రాటుదేలిన అల్లరి నరేశ్



ఈవీవీ వారసుడిగా డైరెక్టర్ గా కాకపోయినా తన సినిమాలతో ఆడియన్స్‌ని అలరిస్తూ వస్తున్నాడు అల్లరి నరేష్. తన మొదటి సినిమా అల్లరి నుంచి అతను చేసిన ప్రతి సినిమా ప్రేక్షకులను నవ్విస్తూ వచ్చింది. పేరడీ కామెడీ సినిమా స్పూఫ్ లు ఇలా అల్లరోడు సినిమా అంటే ఎంచక్కా వెళ్లి హాయిగా నవ్వుకుని రావొచ్చు అన్న టాక్ వచ్చింది. అయితే రొటీన్ గా అవే సినిమాలు చేస్తుండటం వల్ల అతను సినిమాలు ఆడియన్స్ కి బోర్ కొట్టేశాయి. ఇక పంథా మార్చాల్సిన టైం వచ్చేసిందని ఫిక్స్ అయిన అల్లరి నరేష్ సీరియస్ కథలతో సినిమాలు చేయాలని ఫిక్స్ అయ్యాడు. ఈ క్రమంలో నాంది సినిమాతో సక్సెస్ అందుకున్న నరేష్ ఇక మీదట కామెడీ సినిమాలు కాదు సీరియస్ కథలతోనే మూవీస్ చేయాలని అనుకున్నాడు. అందుకే వరుస అలాంటి సినిమాలతోనే వస్తున్నాడు. ఈమధ్య వచ్చిన ఇట్లు మారేడుమిల్లి సినిమా కూడా నరేష్ సీరియస్ కథతోనే వచ్చాడు. కానీ ఆ సినిమా ఆడియన్స్ కి రుచించలేదు. అందుకే తనకు నాంది లాంటి హిట్ అందించిన డైరెక్టర్ విజయ్ కనకమేడల డైరెక్షన్ లోనే ఉగ్రం అంటూ సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా టీజర్ తోనే సినిమా ఎలా ఉంటుందో చూపించారు. ఉగ్రం సినిమాలో నరేష్ తన ఉగ్ర రూపం చూపించాడని తెలుస్తుంది. టీజర్ రిలీజ్ టైం లో మాట్లాడుతూ ఇక మీదట అల్లరి నరేష్ లో అల్లరి ఉండదని వరుస సీరియస్ కథలనే చేస్తానని మరోసారి గుర్తుచేశాడు నరేష్. అతన్ని ఆడియన్స్ కు దగ్గర చేసింది అతని అల్లరి. కానీ ఇక మీదట అలాంటి సినిమాలు చేయనని చెప్పి షాక్ ఇచ్చాడు నరేష్. అయితే కథ డిమాండ్ చేసి ష్యూర్ షాట్ హిట్ పక్కా అనిపించే కామెడీ కథలను నరేష్ ఓకే చేసే అవకాశం ఉంది. కానీ మెంటల్ గా మాత్రం ఇక మీదట అల్లరి నరేష్ కనిపించడు నాంది నరేష్ మాత్రమే కనిపిస్తాడని గట్టిగా చెబుతున్నాడు. నరేష్ లో ఈ మార్పు మంచిదే అని కొందరు ఆడియన్స్ అంటున్నా. ఎప్పుడూ సీరియస్ కథలే కాకుండా తనని ఆడియన్స్ కు దగ్గర చేసిన కామెడీ ఎంట్టంల్గ÷నింగ్ స్టోరీస్ కూడా చేస్తే బాగుంటుందని కొందరి అభిప్రాయం. ఏది ఏమైనా నరేష్ నిర్ణయం అతని కెరీర్ ని ఎలా తీసుకెళ్తుందో చూడాలి. ఉగ్రం సినిమా టీజర్ వరకు బాగానే అనిపించినా అసలు మ్యాటర్ ఏంటన్నది సినిమా వస్తేనే కానీ చెప్పలేం.

## క్రైమ్ డ్రామాగా రానా నాయుడు

దగ్గుబాటి హీరోలు విక్టరీ వెంకటేష్ రానా తొలిసారి కలిసి నటించిన వెబ్ సిరీస్ 'రానా నాయుడు'. యాక్షన్ క్రైమ్ డ్రామాగా రూపొందించిన ఈ సిరీస్‌ని కరణ్ అన్షుమన్ రీ క్రియేట్ చేశాడు. అమెరికన్ టీవీ సిరీస్ 'రే డొనోవన్' ఆధారంగా ఈ సిరీస్ ని రీమేక్ చేశారు. హిందీలో ప్రధానంగా నిర్మించిన ఈ సిరీస్‌ని తెలుగు లోనూ రిలీజ్ చేస్తున్నారు. ప్రముఖ ఓటీటీ దిగ్గజం నెట్ ఫ్లిక్స్ లో ఈ సిరీస్ స్ట్రీటింగ్ కానుంది. రానా వెంకటేష్ తొలిసారి తండ్రీ కొడుకులుగా నటించారు. రానా వెంకటేష్ లకు ఇదే తొలి వెబ్ సిరీస్. దీంతో వీరిద్దరు ఫస్ట్ టైమ్ డిజిటల్ వరల్డ్ లోకి ఎంట్రీ ఇస్తున్నారు. బాబాయ్ అబ్బాయ్ పోటా పోటీగా నటించిన ఈ వెబ్ డ్రామాలో ఇద్దరి మధ్య సాగే వైరం ప్రధాన హైలైట్ గా నిలవబోతోంది. అంతే కాకుండా చాలా రూడ్ క్యారెక్టర్ లో రానా పాత్రని డిజైన్ చేసిన తీరు కూడా ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకోనుంది. ఇటీవల ముంబైలో జరిగిన ప్రత్యేక ఈవెంట్ లో ఈ సిరీస్ ట్రైలర్ ని విడుదల చేశారు. ఇప్పటికే ప్రచార చిత్రాలతో హల్ చల్ మొదలు పెట్టిన బాబాయ్ అబ్బాయ్ ఈ సిరీస్ తో ఓటీటీ వరల్డ్ లో గట్టి ఇంపాక్ట్ ని కలిగించడం ఖాయం అనే కామెంట్ లు వినిపిస్తున్నాయి. తండ్రి కోడుకులుగా వెంకటేష్ రానా నటించారు. అయితే ఇద్దరి మధ్య వైరం ఎందుకు మొందలైంది.. నారా నాయుడుకు నాగా నాయుడు కున్న పగ వెనకున్న అలసు కథేంటి? అన్నదే ఇందులో ఆసక్తికరం. అయితే విక్టరీ వెంకటేష్ కున్న ఫ్యామిలీ హీరో ఇమేజ్ ని మాత్రం ఈ సిరీస్ డ్యామేజ్ చేసేలా వుందని అభిమానులు వాపోతున్నారు. రానాని వుద్దేశించి వెంకటేష్ పలికిన సంభాషణలు ఇద్దరి నేపథ్యంలో వచ్చే క్రూషియల్ సీన్స్ వెంకీ కాలర్ ని రానా పట్టుకుని పాయింట్ బ్లాంక్ లో గన్ పెట్టి బెదిరిస్తున్న సన్నివేశాలు ఫ్యామిలీ ప్రేక్షకుల్ని వెంకీకి దూరం చేసేలా వున్నాయనే కామెంట్ లు వినిపిస్తున్నాయి. మార్చి 10 నుంచి హిందీ తెలుగు భాషల్లో నెట్ ఫ్లిక్స్ లో ఈ సిరీస్ స్ట్రీమింగ్ స్టార్ట్ కాబోతోంది. ఈ సందర్భంగా ట్రైలర్ ని షేర్ చేస్తూ రానా వెంకటేష్ ఆసక్తికరమైన పోస్ట్ ని షేర్ చేశారు. తండ్రీ కొడుకులు బద్ద శత్రువులుగా మారితే ఏం జరుగుతుంది? .. మార్చి 10న నెట్ ఫ్లిక్స్ లో చూడిండి' అంటూ పోస్ట్ పెట్టారు. 'రానా బాప్ నుంచి ఆప్ ని తీసేస్తాడు... మార్చి 10న నేనూ నాగా ముఖాముఖిని మార్చి 10న నెట్ ఫ్లిక్స్ లో చూడండి' అంటూ రానా షేర్ చేశాడు. ఇదే సందర్భంగా వెంకటేష్ జైలు నుంచి విడుదలైన వీడియోని షేర్ చేశాడు. ప్రస్తుతం ఇది నెట్టింట ట్రెండవుతోంది.



## తమన్ చేతిలో ఏకంగా అన్ని సినిమాలా?

సౌత్ ఇండియాలో స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ గా తనకంటూ ప్రత్యేకమైన బ్రాండ్ క్రియేట్ చేసుకున్న సంగీత దర్శకుడు ఎస్ ఎస్ తమన్. ప్రస్తుతం సౌత్ లో అనిరుద్ దేవి శ్రీ ప్రసాద్ తమన్ మధ్య సినిమాల విషయంలో ప్రధాన పోటీ నడుస్తుంది. మ్యూజిక్ ఆల్బమ్స్ విషయంలో ఒకరికి మించి ఒకరు రికార్డులు సృష్టిస్తున్నారు. అలవైకుంఠపురంలో సినిమాతో ఇండియా వైడ్ గా తన పాటలతో సెన్సేషన్ క్రియేట్ చేసిన తమన్ కి పుష్ప సినిమాతో దేవి శ్రీ ప్రసాద్ టఫ్ ఫైట్ ఇచ్చాడు. ఇక ఈ ఏడాది ఆరంభంలో వాల్తేర్ వీరయ్యతో దేవిశ్రీప్రసాద్ వీరసింహారెడ్డితో తమన్ గ్రాండ్ గా వెల్కమ్ చెప్పారు. ఇదిలా ఉంటే ప్రస్తుతం దేవి శ్రీ ప్రసాద్ కంటే తమన్ చేతిలో ఎక్కువ సినిమాలు ఉండటం విశేషం. వీటిలో చాలావరకు పాన్ ఇండియా సినిమాలే కావడం ఇంకా ప్రత్యేకతను చెప్పాలి. రామ్ చరణ్ హీరోగా శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమాకి తమన్ మ్యూజిక్ అందిస్తున్నారు. అలాగే సూపర్ స్టార్ మహేష్ బాబు త్రివిక్రమ్ కాంబినేషన్ లో వస్తున్న సినిమాకి కూడా తమన్ స్వరాలు సమకూరుస్తున్న సంగతి తెలిసిందే. ఇక పవన్ కళ్యాణ్ సుజిత్ కాంబినేషన్ లో తెరకెక్కబోయే ఒరిజినల్ గ్యాంగ్ స్టార్ మూవీకి సముద్రఖని పవన్ కాంబోలో వస్తున్న సినిమాకి తమన్ మ్యూజిక్ అందిస్తున్నారు. ఇక బాలయ్య అనిల్ రావిపూడి కాంబినేషన్ లో తెరకెక్కబోయే సినిమాకి కూడా తమన్ పనిచేస్తూ ఉండడం విశేషం. దాంతోపాటు బోయపాటి రామ్ పోతినేని కాంబినేషన్ లో వస్తున్న పాన్ ఇండియా మూవీకి తమన్ స్వరాలు అందిస్తున్నారు. అలాగే ఆది పినిశెట్టి హీరోగా తెరకెక్కబోయే శబ్దం సినిమాతో పాటు ప్రభాస్ మారుతి కాంబినేషన్ లో షూటింగ్ జరుపుకుంటున్న పాన్ ఇండియా మూవీకి కూడా తమన్ సమకూరుస్తూ ఉండడం విశేషం. మొత్తానికి ఈ ఏడాది తమన్ చేతిలో భారీ బడ్జెట్ చిత్రాలే అరడజనుకు పైగా ఉండడం ప్రత్యేకతను చెప్పాలి. మరి ఈ సినిమాలలో దేనికి బెస్ట్ ఆల్బమ్ ఇస్తాడు అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.



PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com